


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

దినపత్రిక
www.suryaa.com




మంగళవారం | 12 మార్చి 2024 | నల్గొండ

సంపుటి 17 | సంచిక 137

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Nalgonda,Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ విదియ ఉ.10.51, రేవతి రా.12.35 వర్జ్యం మ.1.19 నుంచి 2.49 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.33 నుంచి 9.21 వరకు తిరిగి రా.10.56 నుంచి 11.44 వరకు

## ప్రయాణం ఇక
# సులభతరం

● మన ప్రగతి బాటలు జాతీయ రహదారులు ● రాష్ట్రంలో 35 జాతీయ రహదారుల ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ● రాష్ట్రంలో రూ.29,395 కోట్లతో 1,134 కి.మీ. పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం ● దేశ, రాష్ట్ర ఆర్థిక పెరుగుదలకి, సమగ్రాభివృద్ధికి జాతీయ రహదారులు దోహదపడతాయన్న ప్రధాని

*రాష్ట్రంలో రూ.29,395 కోట్ల వ్యయంతో చేపట్టిన 35 ప్రాజెక్టులకు సంబంధించిన 1,134 కి.మీ పొడవైన జాతీయ రహదారులను హరియాణాలోని గుర్ గ్రామ్ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. సోమవారం విజయవాడలోని నోవాటెల్ హోటల్ లో జాతీయ రోడ్డు, రవాణా, జాతీయ రహదారి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.*

వివరాలు-6లో



## మాట తప్పం
# అభివృద్ధే లక్ష్యం


● ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు ● తెలంగాణవ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం

*తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.*



3లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

● ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే నష్టాల్లోకి జారుకున్న మార్కెట్లు ● 616 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● 160 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

## అమల్లోకి సీఏఏ



6లో

● గతంలో వివాదాస్పదమైన పౌరసత్వ సవరణ చట్టం-2019 ● 2019లో ప్రతిపక్షాల నిరసనల మధ్యే సీఏఏకి ఆమోదం





# తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుంది : హరీశ్ రావు

● కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ పార్టీని లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నాయని ఆరోపణ ● కాంగ్రెస్ పార్టీ చెప్పింది కొండంత... చేస్తుంది మాత్రం గోరంతే అని ఆగ్రహం ● ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తానని చెప్పిందని... కానీ ఆ హామీ ఏమైంది? అని ప్రశ్న

హైదరాబాద్:తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందన్న బీజేపీ, కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. సోమవారం మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వెంకటాయపల్లిలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ పార్టీని లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కానీ తెలంగాణ అంటేనే బీఆర్ఎస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది కొండంత... చేస్తుంది మాత్రం గోరంతే అని విమర్శించారు. ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తానని చెప్పిందని... కానీ ఆ హామీ ఏమైంది? అని ప్రశ్నించారు.

# కూటమి సీట్ల ఖరారు

● చంద్రబాబు నివాసంలో కూటమి నేతల కీలక భేటీ ● రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ పొత్తులున్న జనసేన - టిడిపి ● దుష్టశక్తిని సాగనంపేందుకే నన్న పురందేశ్వరి ● జనసేన - బిజేపిలకు 31 అసెంబ్లీ 8 లోక్‌సభ స్థానాలిచ్చిన తెలుగుదేశం

అమరావతి: ఎన్నికల బరిలోకి దిగేందుకు ఏర్పాటైన కూటమి నేతలు సీట్ల సర్దుబాటు, కేటాయింపులపై భేటీ అయ్యారు. టీడీపీ, బీజేపీ, జనసేన ముఖ్య నేతలు సీట్ల సర్దుబాటుపై ఉండవల్లిలోని టీడీపీ అధినేత చంద్రబాబు ల నివాసంలో కీలకంగా భేటీ అయి చర్చిస్తున్నారు. ఈ భేటీకి టీడీపీ నుంచి చంద్రబాబు, జనసేన నుంచి పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ నుంచి కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్, పార్టీ జాతీయ నేత బైజయంత్ పండా హాజరయ్యారు. వీరితో పాటు టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరీ ఈ భేటీకి హాజరు కాలేదని సమాచారం.

పొత్తులో భాగంగా టీడీపీ 144 అసెంబ్లీ స్థానాలు, 17 లోక్ సభ స్థానాల్లో బరిలోకి దిగనుంది. కూటమిలో ఉన్న జనసేన, బీజేపీకి కలిపి 31 అసెంబ్లీ, 8 లోక్‌సభ స్థానాలు కేటాయించారు. వీటిలో జనసేన 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. బీజేపీ 10 అసెంబ్లీ, 6 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. అయితే ఏ సీట్లు కేటాయిస్తారు, అక్కడ పోటీ చేసే అభ్యర్థులపై తేల్చేందుకు కూటమి నేతలు చంద్రబాబు నివాసంలో భేటీ అయి చర్చిస్తున్నారు.రెండున్నర గంటలుగా చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల సమావేశం కొనసాగుతోంది. పలు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలపై సందిగ్ధత వీడలేదు. ముఖ్యంగా మదనపల్లె, శ్రీకాళహస్తి, కదిరి, పి.గన్నవరం స్థానాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. సమావేశం జరుగుతున్న సమయంలోనే చంద్రబాబు నివాసానికి సీఎం రమేష్ వచ్చారు. ఆయన విశాఖ ఎంపీ సీటు ఆశిస్తున్నారని పార్టీలో వినిపిస్తోంది.

***ఢిల్లీ పర్యటనతో కూటమిపై క్లారిటీ***

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గతవారం ఢిల్లీలో పర్యటించారు. బీజేపీ పెద్దలతో, కేంద్ర మంత్రి అమిత్ షాతో ఇరువురు నేతలు భేటీ అయిన తరువాత పొత్తులపై స్పష్టత ఇచ్చారు. టీడీపీ, జనసేన పార్టీలో ఎన్డీఏలోకి వచ్చాయని.. ఏపీలో ఈ పార్టీలతో కలిసి బీజేపీ పనిచేయనుందని పార్టీ అధిష్టానం ఓ ప్రకటనలో పేర్కొనడం తెలిసిందే.

టీడీపీ, జనసేనతో పొత్తు ఖరారు కావడంపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దుష్టపాలనకు చరమగీతం



పాడాలంటే వైసీపీని ఓడించడం ఒక్కటమే మార్గమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు కట్టుబడి ఉంటామని పురంధేశ్వరి స్పష్టం చేశారు. విజయవాడలో బీజేపీ మేనిఫెస్టో రథాలను ఆదివారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మేనిఫెస్టో తయారీలో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. రాష్ట్రం కోసం ఒకటి, కేంద్రం నుంచి ఏం ఆశిస్తున్నారని రెండు బాక్సులతో బీజేపీ ప్రచార రథాలు పంపిస్తామని చెప్పారు. మేనిఫెస్టోలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు బీజేపీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

# ప్రయాణం ఇక సులభతరం

● మన ప్రగతి బాటలు జాతీయ రహదారులు ● రాష్ట్రంలో 35 జాతీయ రహదారుల ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ● రాష్ట్రంలో రూ.29,395 కోట్లతో 1,134 కి.మీ. పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం ● రూ.లక్ష కోట్లకుపైగా వ్యయంతో దేశవ్యాప్తంగా 114 జాతీయ రహదారి ప్రాజెక్టులు ● దేశ, రాష్ట్ర ఆర్థిక పెరుగుదలకి, సమగ్రాభివృద్ధికి జాతీయ రహదారులు దోహదపడతాయన్న ప్రధాని



అమరావతి నుంచి ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో రూ.29,395 కోట్ల వ్యయంతో చేపట్టిన 35 ప్రాజెక్టులకు సంబంధించిన 1,134 కి.మీ పొడవైన జాతీయ రహదారులను హరియాణాలోని గుర్ గ్రామ్ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. సోమవారం విజయవాడలోని నోవాటెల్ హోటల్ లో జాతీయ రోడ్డు, రవాణా, జాతీయ రహదారి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్వారకా ఎక్స్ ప్రెస్ హైవేలోని హరియాణా సెక్షన్ (ఢిల్లీ –గుర్ గ్రామ్) సహా దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలకు సంబంధించి లక్ష కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన పలు ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేయడమే గాకుండా, పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు కూడా వర్చువల్ గా చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రాజెక్టులతో పాటు విజయవాడ ఈస్ట్ బైపాస్, వైజాగ్ సమీపంలోని భోగాపురం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ సెక్రటరీ ప్రద్యుమ్న సభాముఖంగా వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేసిన ప్రాజెక్టుల్లో రూ. 2,957 కోట్లతో 51 కి.మీల పొడవైన 6 లైన్ల ఆనందపురం పెందుర్తి అనకాపల్లి సెక్షన్, రూ. 1,185 కోట్లతో 127 కి.మీల పొడవైన 2 లైన్ల గురజానపల్లి అవనిగడ్డ రహదారి, రూ. 666 కోట్లతో 27 కి.మీల పొడవైన 6 లైన్ల గుండుగొలను–కలపర్రు సెక్షన్, రూ. 429 కోట్లతో 17 కి.మీల పొడవైన 4 లైన్ల విజయనగరం టౌన్ బైపాస్, రూ. 89 కోట్లతో 7 కి.మీల పొడవైన 4 లైన్ల ముర్కంబట్టు చెర్లోపల్లి సెక్షన్,రూ.85 కోట్లతో చేపట్టిన 23 కి.మీల పొడవైన 2 లైన్ల దేవరపల్లి– జీలుగుమిల్లి సెక్షన్ ఉన్నాయి. అదే విధంగా ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాజెక్టుల్లో ప్రధానంగా రూ. 14,060 కోట్లతో 344 కి.మీల పొడవైన 6 లైన్ల(– 544) బెంగుళూరు –కడప విజయవాడ ఎకనమిక్ కారిడార్ తో పాటు పలు ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం వర్చువల్ గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇవాళ ప్రారంభించిన ప్రాజెక్టుల్లో 30 శాతం ప్రాజెక్టులను ఏపీకి కేటాయించామని తెలిపారు. కొన్ని జాతీయ రహదారులు ఇప్పటికే పూర్తయిన విషయాన్ని గుర్తుచేశారు. దేశ, రాష్ట్ర ఆర్థిక పెరుగుదలకి, సమగ్రాభివృద్ధికి జాతీయ రహదారులు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ రహదారుల నిర్మాణం వల్ల భారీ పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ప్రయాణీకుల భద్రతతో పాటు సురక్షిత, వేగవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తున్నామన్నారు. తద్వారా ట్రాఫిక్ తగ్గడమే గాక సమయం, డబ్బు ఆదా అయి ప్రయాణం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా 3వ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రి డి. పురందేశ్వరి, రాజ్యసభ సభ్యులు సి.ఎం. రమేష్ పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది, కార్మికులు అహర్నిశలు శ్రమించడం వల్లే సకాలంలో జాతీయ రహదారుల నిర్మాణం సాధ్యమైందని తెలిపారు. పక్కా ప్రణాళికతో రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి అవ్వాలని ఆకాంక్షించారు. 100–120 కి.మీ వేగంతో ప్రయాణించేలా నిర్మిస్తున్న విజయవాడ– బెంగుళూరు జాతీయ రహదారితో ప్రయాణీకులకు సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. గడిచిన 10 ఏళ్లలో దాదావు రూ. 70 వేల కోట్లతో రాష్ట్రంలో జాతీయరహదారుల నిర్మాణం జరిగిందన్నారు. 2014లో దేశం అభివృద్ధిలో 11వ స్థానంలో ఉంటే ప్రస్తుతం 5వ స్థానానికి రావడం గర్వించదగ్గ విషయమన్నారు. రవాణా మార్గాలు పెరిగితే దేశం అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసిందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ సెక్రటరీ ప్రద్యుమ్న అన్నారు. ఉత్తరప్రదేశ్ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధిక ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేశామన్నారు. రూ. 14,060 కోట్లతో చేపట్టనున్న విజయవాడ బెంగుళూరు ఎకనామిక్ కారిడార్ అతిపెద్ద ప్రాజెక్టు అని వెల్లడించారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ అతి తక్కువ సమయంలోనే చేయడంలో అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించగా, రాష్ట్ర ప్రభుత్వ పనితీరును మెచ్చుకోవడం సంతోషించదగ్గ అంశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోడ్ల భద్రత గురించి ప్రదర్శించిన వీడియో, పాట ఆహుతులను ఆకట్టుకుంది.రాజ్ మార్గ్ యాత్ర యాప్ ఆవశ్యకతను తెలుపుతూ వక్తలు ఇచ్చిన సందేశం ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసింది. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ సెక్రటరీ ప్రద్యుమ్న, నేషనల్ హైవేస్ ఆంధ్రప్రదేశ్ రీజియన్ రీజినల్ ఆఫీసర్లు రాకేష్ కుమార్, సింగ్, రాకేష్ కుమార్, ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజినీర్ వి.రామచంద్ర, డిప్యూటీ జనరల్ మేనేజర్ నీరజ్ గుప్తా, బీజేపీ నాయకులు సత్యకుమార్, రాజ్యసభ సభ్యులు సి.ఎం. రమేష్, ఎంపీలు వల్లభనేని బాలశౌరి, రఘురామకృష్ణంరాజు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నిదర్శనం పులివెందుల

● రూ.861.84 కోట్లతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం ● సొంత నియోజకవర్గం పులివెందులలో పలు కార్యక్రమాలతో సీఎం జగన్ బిజీ ● పులివెందుల పర్యటనకు విచ్చేసిన సీఎం జగన్ ● వైఎస్సార్ ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కాలేజీలకు ప్రారంభోత్సవం ● వైఎస్సార్ మినీ సెక్రటేరియట్, స్మారక పార్కులను ప్రారంభించిన సీఎం జగన్

పులివెందుల నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణం రాష్ట్రానికే ఆదర్శనీయమని ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఒక్క రోజు పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోమవారం పులివెందుల పట్టణ, నియోజకవర్గ పరిధిలో రూ. 861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు. రూ. 500 కోట్ల నాబార్డ్, ఆర్.ఐ.డి.ఎఫ్–37 నిధులు వెచ్చించి అధునాతన వసతులతో నూతనంగా నిర్మనించిన డా. వైఎస్ఆర్ గవర్నమెంట్ మెడికల్ కళాశాల, గవర్నమెంట్ జెనరల్ హాస్పిటల్ (జిజిహెచ్) భవనాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రతి ఏడాది 150 మంది వైద్య విద్యార్థుల అడ్మిషన్ తో మొత్తం 750 మంది విద్యార్థులు, 627 పడకల కేపాసిటీతో టీచింగ్ హాస్పిటల్, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ప్రధానంగా ఓపిడి బ్లాక్, ఐపీడి బ్లాక్, 24/7 అక్యూట్ కేర్ బ్లాక్ భవనాలు ఉన్నాయి. పులివెందుల మైన్స్ సమీపంలో బనానా ప్రాసెసింగ్ యూనిట్ వద్ద రూ. 20.15 కోట్ల (రాష్ట్ర ప్రభుత్వం, పాడా నిధులతో) వ్యయంతో జిల్లాకే తలమానికంగా, అత్యాధునిక సాంకేతిక, సదుపాయాలతో 5 ఎకరాల్లో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ బనానా ప్యాక్ హౌస్ (పులివెందుల మార్కెట్ కమిటీ) భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో 600 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యమున్న నాలుగు (4స150) కోల్డ్ రూములు, 126 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఆరు (6స21) ప్రీ కూలింగ్ ఛాంబర్లు, లేబర్ క్వార్టర్స్, మిషనరీ రూమ్స్, 60 మెట్రిక్ టన్నుల వేయింగ్ బ్రిడ్జితో పాటు.. బనానా, స్వీట్ లైం కు సంబంధించి వేర్వేరుగా నాలుగు గ్రేడింగ్, క్లినింగ్, ప్యాకింగ్ లైన్స్ ఏర్పాటు చేశారు. పులివెందుల పట్టణంలో 2.79 ఎకరాల్లో రూ.38.15 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ (రూ.10కోట్లు), పాడా (రూ.28 కోట్లు) నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన డా.వైఎస్ఆర్ మినీ సెక్రిటేరియేట్ కాంప్లెక్స్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ లో ఆర్డీవో, స్పందన హాల్, అగ్రికల్చర్, పేఅకౌంట్స్, సబ్ ట్రెజరీ, 3.కాన్ఫరెన్స్ హాళ్లు, రెండు టాయిలెట్ బ్లాక్స్ ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఫ్లోర్ లో పాడా ఆఫీస్, పీఆర్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, సీడీపీవో కార్యాలయం, రెండు కాన్ఫరెన్స్ హాళ్లు, రెండు టాయిలెట్ బ్లాకులు ఉన్నాయి. పులివెందుల పట్టణ నడిబొడ్డున రూ.70 లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన వైఎస్ఆర్ జంక్షన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో ప్రధానంగా సర్వాంగ సుందరంగా ఆకర్షనీయంగా ఏర్పాటు చేసిన ల్యాండ్ స్కెప్ మధ్యలో చూపరులను ఆకట్టుకునేలా డా.వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్ట్ లో భాగంగా రూ. 11.04 కోట్లతో (రాష్ట్ర ప్రభుత్వం+ఏపీఎస్పీడిసిఎల్ నిధులు) అభివృద్ధి చేసిన సెంట్రల్ బౌలే వార్డును ముఖ్యమంత్రి ప్రారంభించారు. వైఎస్ఆర్ జంక్షన్ కు 500 మీటర్ల దూరంలో అభివృద్ధి చేసిన ఈ మార్గంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్, రోడ్డుకు ఇరువైపులా 3 మీటర్ల ఫుట్ పాత్, 2.25 మీటర్ల సీటింగ్ ఏరియా, బెంచిలు, 3 మీటర్ల పార్కింగ్ ఏరియా, స్టోన్ బొల్లార్డ్స్, రోడ్డుకు ఇరువైపులా నగిషీలతో తయారైన విద్యుత్ దీపాలు, పూల కుండీల ఏర్పాటుతో 6 మీటర్ల బిటి క్యారేజ్ వే వంటి ప్రత్యేకతలు పులివెందుల పట్టణ సరికొత్త జీవనశైలికి నాంది కానున్నాయి. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా రూ. 20.69 కోట్లతో అధునాతన వసతులతో 4595 చదరవు మీటర్లలో అధునాతన వసతులతో నిర్మించిన వైఎస్ జయమ్మ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ భావన సముదాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ లో 58 షావులు,




మొదటి ఫ్లోర్ లో 32 షాపులతో పాటు టాయిలెట్ బ్లాకులను ఏర్పాటు చేశారు. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా పట్టణ నడిబొడ్డున రూ.80 లక్షల నిధులతో నిర్మించిన గాంధీ జంక్షన్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సర్కిల్ లో అత్యంత సుందరంగా, జీవకళ ఉట్టి పడేలా ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహం, చుట్టూ పూలమొక్కలతో ల్యాండ్ స్కెప్, లైటింగ్స్ పులివెందుల పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పులివెందుల మోడల్ టౌన్ ప్రాజెక్టులో భాగంగా రూ.65.99 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 100 ఎకరాల్లో ఏర్పాటు చేసిన డా. వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ ను ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా ప్రయివేట్ పార్ట్నర్ ఆధ్వర్యంలో రూ.175 కోట్ల పెట్టుబడితో 16.63 ఎకరాల్లో నిర్మించిన రెడీమేడ్ సూట్స్, వస్త్ర ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన, పేరెన్నికగన్న ఆదిత్య బిర్లా యూనిట్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాలన్నింటిలోను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పాల్గొనగా జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు అన్ని కార్యక్రమాలను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలవు సురేష్, ఎంపీ అవినాష్ లతో పాటు వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఎం. టి.కృష్ణబాబు, పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసులో శివశంకర్‌రెడ్డికి బెయిల్



హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి బెయిల్ మంజూరైంది. షరతులతో కూడిన బెయిల్‌ను తెలంగాణ హైకోర్టు మంజూరు చేసింది. రూ.2 లక్షల పూచికత్తు సమర్పించాలని, ప్రతి సోమవారం సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని స్పష్టం చేసింది. సీబీఐ కోర్టులో ట్రయిల్ జరిగే సమయంలో ఏపీలో ఉండకూడదని షరతు విధించింది. అలాగే ఆయన పాస్‌పోర్టును కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. 2021 సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో శివశంకర్‌రెడ్డి అరెస్టు అయిన విషయం తెలిసిందే. బెయిల్ మంజూరు కావడంతో ఆయన మంగళవారం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలై పులివెందులకు వెళ్లనున్నారు.

## రాష్ట్ర డీజీపీకి టీడీపీ నేత వర్ల లేఖ



అమరావతి: టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య రాష్ట్ర డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డికి లేఖ రాశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన శంఖారావం సభలకు భద్రత కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని వర్ల రామయ్య తన లేఖలో ఆరోపించారు. భద్రత కల్పించాలని కోరినా పోలీసులు విస్మరించారని వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాయదుర్గం, కల్యాణదుర్గం నియోజకవర్గాల్లో లోకేశ్ చేపట్టిన శంఖారావం సభల్లో భద్రతా వైఫల్యాలు కొట్టొచ్చినట్టుగా కనిపించాయని తెలిపారు. ఈ సభలకు భారీగా జనాలు వచ్చారని, దాంతో తోవులాట చోటుచేసుకుని లోకేశ్ పర్సనల్ సిబ్బందిలో ఒకరికి గాయాలయ్యాయని వర్ల రామయ్య వెల్లడించారు. కల్యాణదుర్గం, రాయదుర్గం సభల వద్ద కనీసం ఒక్క పోలీసు అధికారి కూడా కనిపించపోవడం విస్మయం కలిగిస్తోందని పేర్కొన్నారు. విపక్షనేతలకు భద్రత కల్పించకపోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో, ఇకనైనా భద్రత కల్పించాలని స్పష్టం చేశారు. గతంలో భద్రతా వైఫల్యాలపై అనేక ఫిర్యాదులు చేసినా పోలీసులు నిర్లక్ష్య వైఖరిని వీడకపోవడం బాధాకరమని వివరించారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న సమయంలో నగరి వైసీపీలో వర్గ విభేదాలు ఎక్కువవుతున్నాయి. రోజా వ్యతిరేక వర్గీయులు ప్రెస్ మీట్లు పెట్టి మరీ ఆమెను విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో తన వ్యతిరేక వర్గ నేతలపై రోజా నిప్పులు చెరిగారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ప్రతిరోజు రూ. 500 కట్టి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారు వైసీపీలో ఉండటం వల్ల నగరిలో 500 మెజార్టీ వస్తుందని.... వీళ్లు బయటకు వెళ్తే తాను 30 వేల నుంచి 40 వేల వరకు మెజార్టీ సాధిస్తానని చెప్పారు. మీరు మాట్లాడినట్టు తన వాళ్లు కూడా మాట్లాడితే మీరు తట్టుకోగలరా? అని ప్రశ్నించారు.

## లోక్ సభ ఎన్నికల్లో విశాఖ నుంచి పోటీ చేయాలనుకుంటున్నా



అమరావతి: లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ నేతల్లో విశాఖ ఎంపీ స్థానానికి మాంచి గిరాకీ ఉన్నట్టే అనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహా రావు విశాఖ పార్లమెంటు నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలతో క్రియాశీలకంగా ఉండగా, ఇప్పుడదే స్థానంపై బీజేపీకే చెందిన మరో రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ కూడా ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. తాను విశాఖ నుంచి లోక్ సభ బరిలో దిగాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఇప్పటికే తన మనసులో మాటను పార్టీ హైకమాండ్ కు తెలియజేశానని, అగ్రనాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా శిరోధార్యంగా భావిస్తానని వెల్లడించారు. ఒకవేళ విశాఖ కాకున్నా, ఇతర ప్రాంతాల్లో పోటీ చేసేందుకైనా సిద్ధమని సీఎం రమేశ్ వివరించారు. మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని కొనియాడారు.

## జగన్‌ను ఓడించడానికి వ్యూహాలు అవసరం లేదు



అమరావతి:సీఎం జగన్ వ్యూహాలు ప్రజలందరికీ అర్థమయ్యాయని... ఆయన వ్యూహంలో ఆయనే చిక్కు కుంటాడని ఎంపీ రఘురామకృష్ణరాజు అన్నారు. ప్రజలంతా బయటకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. రాజధాని అమరావతిలోనే ఉంటుందని జగన్ చెప్పారని.. ఆ మాటలను తామంతా నమ్మామని, ఎన్నికల ప్రచారంలో కూడా అమరావతే రాజధాని అని చెప్పామని తెలిపారు. అమరావతి విషయంలో జగన్ సిగ్గులేకుండా మాట తప్పారని.. అదే విషయాన్ని జగన్ కు, ఆయన మనుషులకు కూడా తాను చెప్పానని అన్నారు. దీంతో, ఆయనకు కోపమొచ్చిందని చెప్పారు. గుంటూరు సీఐడీ కార్యాలయంలో తనను టార్చర్ చేసిన తర్వాత తనకు అయిన గాయాలను మీడియాలో చూపించారని, అదే తనను కాపాడిందని... లేకపోతే పైకి పోయేవాడినని రఘురాజు అన్నారు. 40 నిమిషాల పాటు తనను చితగ్గొట్టారని చెప్పారు. జగన్ ను ఓడించడానికి ప్రత్యేకంగా ఎలాంటి వ్యూహాలు అవసరం లేదని అన్నారు. నేరుగా జనాల్లోకి వెళ్లి, ఆయన చేసిన మోసాల గురించి వాళ్లకు వివరిస్తే చాలని చెప్పారు.

## రైతుల బాధలు చూడనట్టు సీఎం మొద్దు నిద్రపోతున్నాడు



రాష్ట్రంలో కరవు తాండవిస్తుంటే సీఎం జగన్ మొద్దు నిద్రపోతున్నాడంటూ టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా మండిపడ్డారు. జగన్ రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రం కరవు కోరల్లో చిక్కి విలవిల్లాడుతోందని తెలిపారు. రైతుల బాధలను ఈ ముఖ్యమంత్రి ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఓవైపు ప్రకృతి వైపరీత్యం, మరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల జీవితాలు కకావికలం అవుతున్నాయని దేవినేని ఉమా ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వందేళ్లలో ఎన్నడూ లేనంతగా పంట సాగు తగ్గిపోయిందని తెలిపారు. 45 లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయని, 43 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వివరించారు.

# నెలవంక దర్శనం

● పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం

● శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని, పెద్ద ఎత్తున పేదలకు జకాత్, ఫిత్రా పేరుతో దానధర్మాలు చేస్తారని గుర్తు చేశారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు.

రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయన్నారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని గుర్తుచేశారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా శాసనమండలి అభ్యర్థిగా స్థానిక సంస్థల తరవున భారత రాష్ట్ర సమితి అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. పలువురు మాజీ మంత్రు లు, పార్టీ నేతలు వెంట రాగా ఆయన ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనను అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# మాట తప్పం

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

● ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

● ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు

● తెలంగాణవ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పూజలు అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్లో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలంలో భద్రాద్రి రాముని సాక్షిగా, ఆయన ఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల చిరకాల కోరిక, ప్రతి దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మగౌరవంతో బతకాలి, పది మందిలో తలెత్తుకొని నిలబడాలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత భద్రాచలంలో ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని, ఇంటి పెత్తనం తమ చేతిలో ఉంటే దానిని చక్కదిద్దే బాధ్యత ఆడ బిడ్డ తీసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ఆడ బిడ్డల పేరుపై మంజూరు చేస్తామని, ఇంటి పట్టా ఆడ బిడ్డల పేరుపై ఉంటుందని, అలా ఉన్నప్పుడే ఆ ఇంట్లో పిల్లలు చదువుకుంటారని, ఆ కుటుంబం సమాజంలో గౌరవంగా బతకగలదని తమ ప్రభుత్వం నమ్మిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలోనే నేటికీ పేదలు ఉంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రెండేళ్ల పిల్లవాడు ఇప్పుడు పాతికేళ్ల వాడు అయ్యాడని, ఆయనకు పెళ్లి అయి పిల్లలు అయ్యే పరిస్థితి వచ్చిందని, వారికి సొంత ఇల్లు, వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం చెప్పారు.

**వారు ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్, మోదీ ఓటు అడగాలి**

2014 ఎన్నికలకు ముందు డబ్బా ఇల్లు వద్దు... డబుల్ బెడ్రూం ఇల్లు ముద్దు.. కొడుకు, కోడలు, పండగ రోజు బిడ్డ, అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు, గొర్రె, మేక పిల్లలు ఎక్కడ కట్టేస్తారంటూ ఇంటిపైన పేదలకు ఉండే కలలపైన కేసీఆర్ వ్యాపారం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సొంత ఇల్లు లేక, కిరాయి కట్టలేక గుడిసెల్లోనో, వేరే ఇళ్లల్లోనో ఉన్న పేదలు కేసీఆర్ ఏదో చేస్తారని ఆశించారని, ఒక్కసారి కాదు చెప్పిన కథే సర్పంచి, ఎమ్పీటీసీ, జడ్పీటీసీ, రెండు సార్లు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల ముందు పదేళ్లలో పాటు చెప్పిందే చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మోసాలకు, అబద్ధాలకు కాలం చెల్లిందని చెప్పి కేసీఆర్, బీఆర్ ఎస్ను బొందపెట్టి తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే తాము ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి భద్రాద్రి రామచందని ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.

పేదలు, అర్హులైన వారికే తాము ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, కోటీశ్వరులకు ఇవ్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ పథకం ప్రారంభించినా దానిని మొత్తం అమలుచేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని, హడావిడిగా ప్రారంభించి అటక మీద పెట్టే ప్రయత్నంచేయమని ఆయన స్పష్టం చేశారు. నాడు ఆకాశమే హద్దుగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు వేయించుకోవచ్చని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు వేయించుకుంటామని, ఇందుకు కేసీఆర్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలకు హద్దే లేదని, ఆయన ఆయన మంచి మంచి డ్రెస్సు వేస్తూ, తియ్యతియ్యని మాటాలు చెబుతారని ముఖ్యమంత్రి విమర్శించారు. 2022 వరకు దేశంలోని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నిలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో పెట్టారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వారు ఎక్కడి ఇళ్లు కట్టించారో బీజేపీ నాయకులు కిష్రనెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ చెప్పాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న చోట్ల బీజేపీనాయకులు ఓట్లు వేయించుకోవచ్చని, అక్కడ తాము ఓట్లు అడగమని, అసలు రాష్ట్రంలో బీజేపీ ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. 2014 ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ చెప్పారని, అలా చేసినట్లయితే ఈ పదేళ్లలో పదేళ్లలో తెలంగాణకు కనీసం 60 నుంచి 70 లక్షల ఉద్యోగాలు వచ్చేవని ముఖ్యమంత్రి అన్నారు.

**92 రోజుల్లోనే....**

తమ ప్రభుత్వం వచ్చి 92 రోజులు అయిందని, ఈ కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటికే సుమారు 24కోట్ల పైచిలుకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి అన్నారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం బారిన పడుతున్న మహిళలను రక్షించేందుకు యూపీఏ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవులు చేపట్టాక రూ.400 సిలిండర్ను రూ.1200 చేశారని, రూ.55గా ఉన్న లీటర్ పెట్రోల్ ధరను రూ.110, రూ.50 ఉన్న లీటర్ డీజిల్ ధరను రూ.వంద చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. పెరిగిన సిలిండర్ ధర భరించలేక గ్యాస్ పొయ్యి పైన పడేసి మహిళలు కట్టెలపొయ్యి వైవు వెళుతుంటే అలా వెళ్ల వద్దని భావించి రూ.500కే సిలెండర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించామన్నారు. అధికారంలోకి రాగానే రూ.500కు సిలెండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాను భద్రాచలంలో, ఇల్లెందులో పాదయాత్ర చేస్తున్నప్పుడు, భట్టి విక్రమార్క ఇతర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నారని, భూమి లేని తమ ఇళ్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని, తాము కరెంటు బిల్లులు కట్టలేకపోతున్నామని పేదలు తెలపడంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పుడు టీవీ పెట్టుకున్నా, ఫ్యాన్ వేసుకున్నా బిల్లు రాదని, ఆడ బిడ్డలు రూపాయి రూపాయి కూడబెట్టి కరెంటు బిల్లులు కట్టనవసరం లేకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**భద్రాచలం రిటైనింగ్ వాల్కు రూ.500 కోట్లు**

కాంగ్రెస్కు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బలమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్కు, కమ్యూనిస్టులకు ఎంత వైరుధ్యం ఉన్నా,ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినా ఈరోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యకర్తలు ఎన్ని కేసులైనా తట్టుకున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకొని నిలబడ్డారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2014, 2018తో పాటు మొన్నటి శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ ఎస్కు ఒక్కో సీటు చొప్పునే ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

## ప్రచారాన్ని ప్రారంభించిన బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మల్కాజి గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. నియోజకవర్గ బీజేపీ శ్రేణులు, ప్రజలనుండి విశేష స్పందన వస్తుంది. ఒకపక్క అపార్టుమెంట్స్ అసోసియేషన్స్, రెసిడెన్స్ తో సమావేశం అవుతూ మరోపక్క బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. కంటోన్మెంట్, ఉప్పల్, మల్కాజిగిరి, కుతుబుల్లాపూర్, కూకట్ పల్లి, మూసాపేటలో బైక్ ర్యాలీలకు జెండాఊపి ప్రారంభించారు. బైక్ నడిపి ర్యాలీలో పాల్గొన్నారు. మోదీకి, ఈటల రాజేందర్ కి మద్దతుగా యువత ఉత్సాహంగా పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భాగ్యనగర ప్రజలకు కేంద్ర పర్యాటక శాఖ మరో కానుక

● దేశంలోనే తొలిసారిగా హుస్సేన్సాగర్ అలలపై లేజర్ ఆధారిత సౌండ్, లైట్ షో

● 12 మార్చి సాయంత్రం ప్రజలకు అంకితం చేయనున్న కేంద్ర మంత్రి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో భాగ్యనగరంలో పర్యాటకానికి సంబంధించిన మరో కొత్త ప్రాజెక్టు ప్రజలకు అంకితం కానుంది. అత్యాధునిక సాంకేతికతతో వాటర్ స్క్రీన్, మ్యూజికల్ ఫౌంటేన్ పై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షోను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మంగళవారం (12 మార్చి) సాయంత్రం 5 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ లైట్ అండ్ సౌండ్ షోలో ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన కోహినూర్ వజ్రం గురించిన కథ కూడా ఉంటుంది. తెలంగాణ భూముల్లోనే కోహినూర్ వజ్రం లభించిన సంగతి తెలిసిందే. తెలంగాణ నుంచి మొదలైన కోహినూర్ కథ భిన్న సంస్కృతులు, వివిధ ఖండాలను దాటి చేసి ప్రయాణాన్ని వాటర్ స్క్రీన్ పై రంగుల రంగుల లేజర్ వెలుతురులో వివరించనున్నారు. ఈ కథను రాజ్యసభ ఎంపీ, సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో ప్రముఖ రచయిత ఎస్ ఎస్ కంచి రాశారు.

ప్రముఖ నేపథ్య గాయని (ప్లే బ్యాక్ సింగర్) సునీత గాత్రాన్ని అందించగా ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ సంగీతాన్ని అందించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అక్కడి చారిత్రక ప్రాధాన్యతను వివరిస్తూ సౌండ్ అండ్ లైట్ షోస్ ఉన్నాయి. కానీ ఓ చెరువు అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారి. కోహినూర్ కథతోపాటుగా తెలంగాణ కథ, ఇక్కడి సంస్కృతి, దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఈ షోను డిజైన్ చేశారు. ఈ షో పర్యాటకులను అమితంగా ఆకట్టుకోనుంది. దీంతోపాటుగా ఈ లేజర్ షోకు వచ్చే పర్యాటకులకు సరైన సైనేజెస్ (సూచికలు), 800 నుంచి 1000 మంది కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లున్నాయి. ఇందుకోసం అన్ని వసతులతో కూడిన గ్యాలరీని ఏర్పాటుచేశారు. దీన్ని కూడా కేంద్రమంత్రి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొననున్నారు.

ఈ ప్రాజెక్టు ప్రత్యేకతలు: **రొబోటిక్ నాజిల్స్ అండ్ లైటింగ్:** వెయ్యికి పైగా రొబోటిక్ నాజిల్స్, డిఎంఎక్స్ ప్రొటోకాల్ తో కూడిన అడ్వాన్స్డ అండర్ వాటర్ లైటింగ్ సిస్టమ్స్ ద్వారా అద్భుతమైన రంగు రంగుల లైట్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి. **లేజర్ టెక్నాలజీ:** ఆకర్షణీయమైన లేజర్ రంగుల కోసం మూడు 40 డబ్ల్యూ, ఆర్ జి బి లేజర్స్ ను ఏర్పాటుచేశారు. **గ్యాలరీ, రూఫ్ టాప్ రెస్టారెంట్:** 800 నుంచి 1000 మంది కూర్చునేలా సీటింగ్ గ్యాలరీ, సంజీవయ్య పార్క్, మల్టీ మీడియా షోను పనోరమిక్ వ్యూ కోసం రూఫ్ టాప్ రెస్టారెంట్ ఏర్పాటుచేశారు. **హెచ్ డి ప్రొజెక్షన్:** ఒక్కొక్కటి 34వేల ల్యూమెన్స్ సామర్థ్యం గల 3 హెచ్ డి ప్రొజెక్టర్స్ ద్వారా.. వాటర్ స్క్రీన్ పై స్పష్టమైన, ఆకర్షణీయమైన ప్రొజెక్షన్ ఉండేలా ఏర్పాట్లున్నాయి. బీమ్ మూవింగ్ హెడ్లైట్స్ ద్వారా విజువల్ ఎఫెక్ట్ అందంగా ఉండనుంది. **కథాపరమైన వర్ణణ:** కోహినూర్ వజ్రానికి సంబంధించన కథ, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు, దేశ స్వాతంత్ర్య సంగ్రామం వంటి ఘట్టాలను సాగర్ అలలపై అందమైన లైటింగ్ ప్రొజెక్షన్ ద్వారా పర్యాటకులను ఆకట్టుకునేలా వివరిస్తారు. దీనికితోడు 5.1 డాల్బీ స్టయిల్ సరౌండ్ సౌండ్ సిస్టమ్ ద్వారా ఆడియో ఎక్స్పీరియన్స్ కూడా చాలా స్పష్టంగా ఉండబోతోంది.

# ప్రతిష్ఠాత్మకంగా మహిళా సదస్సు

● విస్తృతంగా ఏర్పాట్లు ● అధికార యంత్రాంగంతో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సమీక్ష

● సిబ్బందికి దిశా నిర్దేశం ● హాజరుకానున్న ముఖ్యమంత్రి ● లక్ష మంది వస్తారని అంచనా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో మంగళవారం నిర్వహించనున్న రాష్ట్ర మహిళా సదస్సు ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత ఉన్నతాధికారులతో సోమవారం సమీక్షించారు. డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ ఈ మహిళా సదస్సుకు దాదావు ఒక లక్ష మంది స్వయం సహాయక మహిళా సభ్యులు పాల్గొంటున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సదస్సు ప్రాంగణంలో సరిపడ సీట్లు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ప్రాంగణ సమీపంలో ఆయా జిల్లాల నుండి వచ్చే బస్సులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, గేట్ ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రాంగణంలో వారికి సిద్ధంగా ఉంచిన సీట్ల వద్దకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సదస్సులో పాల్గొనే ప్రజా ప్రతినిధులకు, పాల్గొంటున్న మహిళలకు సరిపడ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆమె పేర్కొన్నారు. మైక్ సిస్టం ఏర్పాటు, బ్యారికేడింగ్, ప్రత్యేక క్యూ లైన్లు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.. ఈ సమావేశంలో డిజిపి రవి గుప్త, అడిషనల్ డీజీ అభిలాష బిస్త్, సిటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానీయా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హైదరాబాద్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్లు అనుదీప్ ,గౌతమ్ , సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ, సిటీ అదనవు పోలీసు కమిషనర్ విక్రమ్ జిత్ మాన్, రోడ్లు భవనాలు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా మాదిగ సమ్మేళనాలు

● పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా నిర్వహణ ● మెదక్ జిల్లాలో ప్రారంభం -నాగర్ కర్నూల్లో ముగింపు సభ ● తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యం

● వర్గీకరణపై బిజెపి మోసం చేసింది అంటూ మండిపాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: పార్లమెంటరీ నియోజకవర్గాల స్థాయి మాదిగ సమ్మేళనాలు ప్రారంభమయ్యాయి ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రారంభమైన ఈ సమ్మేళనాలు రాష్ట్రంలోని అన్ని ప్రధానమైన కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ నెల 12వ తేదీన ఉదయం 10 గంటలకు సూర్యాపేటలో, కొత్త కోటలో మాదిగ సమ్మేళనం జరగనున్నది .ఈ నెల 14వ తేదీన ఉదయం 10 గంటలకు సూర్యాపేట లో, సాయంత్రం నాలుగు గంటలకు కొత్తగూడెంలో, 16వ తేదీన ఉదయం 10 గంటలకు శంషాబాద్లో, సాయంత్రం నాలుగు గంటలకు మేడ్చల్ లో, 18వ తేదీన ఉదయం 10 గంటలకు సిరిసిల్ల సాయంత్రం నాలుగు గంటలకు మంచిర్యాలలో నిర్వహించనున్నారు. అలాగే 20వ తేదీన ఉదయం 10 గంటలకు నిజామాబాదులో, సాయంత్రం నాలుగు గంటలకు నిర్మల్ లో జరుగుతుంది. ఈనెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు మహబూబ్నగర్ జిల్లాలోని కొత్తకోట, సాయంత్రం నాలుగు గంటలకు నాగర్ కర్నూల్ లో జరుగుతుంది ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ సంఘాల సమాఖ్య, నేషనల్ దళిత సంక్షేమ సంఘం, దళిత సంక్షేమ సంఘం, మాదిగ రాజకీయ వేదిక , తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం, మహా ఎంఆర్పిఎస్, తెలంగాణ దళిత బహుజన సమితి, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి, తెలంగాణ దళిత దండు, మాదిగ శక్తి, బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ మార్గదర్శకత్వంలో జరుగుతున్న పార్లమెంట్ నియోజకవర్గం స్థాయి మాదిగ సమ్మేళనం ల నేపథ్యంలో మరింత ఒత్తిడి పెరిగింది.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మరియు బివిఎస్ఎఫ్ మాదిగ జేఏసీ అధ్యక్షుడు ,వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యం వహిస్తున్నారు.

**మాదిగల పంతం బిజెపి అంతం**

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ బిజెపిని అంతం చేసే దిశగానే తమ కార్యకలాపాలు ఉంటాయని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు మాదిగ సమాజం మొత్తం బిజెపి చేస్తున్న కుట్రపూరితమైన విషయాలను తెలంగాణలోని ప్రతి మాదిగ గడపకు చేరే విధంగా కృషి చేయాలని ఆయన పిలువునిచ్చారు. ఇప్పటికే మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు అయిన డాక్టర్ రవి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తున్నది.

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పిడమర్తి రవి డిమాండ్ చేశారు. లేనట్లయితే మరో ఉద్యమానికి మాదిగలు సిద్ధం రావాలని పిలువునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకు అడుగడుగునా అన్యాయం జరుగుతున్నదని ఆరోపించారు. ప్రతి మాదిగ గొంతెత్తి నిర్ణయించాలని పిలువునిచ్చారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మాదిగ సమాజం మొత్తం బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారానే బిజెపి ఆనవాలు లేకుండా చేయవచ్చునని అన్నారు.

తాము నిర్వహిస్తున్న మాదిగ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# దళితులంటే అంత చులకనా?

భారత రాష్ట్ర సమితి నేత బాల్క సుమన్ మండిపాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయాన్ని సందర్శించారు. కుటుంబ సమేతంగా ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన ఈ ఆలయానికి రావడం ఇదే తొలిసారి. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆలయానికి వచ్చిన రేవంత్ రెడ్డికి అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం రేవంత్ రెడ్డి, మంత్రులకు ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు పలికారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శేషవస్త్రాన్ని బహూకరించారు. ఆ సమయంలో రేవంత్ రెడ్డి, ఆయన భార్య గీత, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కుర్చీలపై కూర్చోగా.. వారికి ఇరువైవులా ఒక పక్కన చిన్నపాటి స్టూల్పై భట్టి విక్రమార్క, మరో పక్క దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆసీనులై ఉండటం కనిపించింది. ఇది- తీవ్ర దుమారానికి దారి తీసింది. భారత్ రాష్ట్ర సమితి నాయకులకు అస్త్రాన్ని అందించినట్టయింది. దళితుడు కావడం వల్లే అగ్రవర్ణాల నాయకులైన రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి.. భట్టి విక్రమార్కను తమతో సమానంగా కూర్చోనివ్వలేదని బీఆర్ఎస్ సీనియర్ నాయ కుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి స్థాయి నాయకుడు వారి కాళ్ల వద్ద కూర్చున్నారని విమర్శించారు. భట్టి విక్రమార్క.. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి కంటే సీనియర్ నాయకుడని బాల్క సుమన్ గుర్తు చేశారు.

బలహీన వర్గాల సామాజికవర్గానికి చెందిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కూడా అగ్రవర్ణాల ముఖ్యమంత్రితో సమానంగా కూర్చోలేకపోయారని మండిపడ్డారు. ఈ చర్య యావత్ దళిత, బీసీ సామాజిక వర్గాలను తీవ్రంగా అవమానపరిచినట్టేనని బాల్క సుమన్ ధ్వజమెత్తారు. సాక్షాత్తూ శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి చెంతనే దళిత, బీసీ సామాజిక వర్గాల ఆత్మగౌరవాన్ని కించపర్చారని, ఇక తాము ఎవరికి చెప్పుకోవాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
పబ్లిక్ హెల్త్ అండ్ మునిసిపల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్
ప్రకటన
నిట్ నెం. 30/SE/PH/Circle/Wgl/DPRs/Treated Water/NIT/2023-24/1327 తేదీ: 05-03-2024
01 సంఖ్యులు. పని: రెవెన్యూయేతర నీటి తగ్గింపు, శుద్ధి చేసిన వ్యర్థ జలాల పునర్వినియోగ సంభావ్యతను అంచనా వేయడం, నీటి నిల్వల నిర్వహణ ప్రణాళిక, సంతృప్తత (నీరు) కోసం ప్రతిపాదన(లు) కోసం DPRలు/నవీకరణ (అందుబాటులో ఉన్న DPRల కోసం) తయారీ కోసం కన్సల్టెన్సీ సర్వీస్ కోసం EOI ఆహ్వానించబడాయి. సప్లై/అండర్ గ్రౌండ్ డ్రైనేజీ/స్టార్మ్ వాటర్ డ్రైనేజీ), SE (PH) సర్కిల్, వరంగల్ పరిధిలోని ULBలలో ఎంపిక చేసిన ULBలు/గుర్తించబడిన DMAల కోసం 24X7 నీటి సరఫరాను అమలు చేయడానికి ప్రతిపాదనను సిద్ధం చేయడం. EOI సమర్పణ ముగింపు తేదీ: 19.03.2024 మ॥ 04:30 గం॥లు RFP వివరాల కోసం, https://tender.telangana.gov.inని సందర్శించండి. సంప్ర ఫోన్ నెం. 9704601864.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.హెచ్ సర్కిల్, వరంగల్
DIPR.RO.No.2955-DP/CL/Advt/1/2023-24, Dt : 11-03 -2024

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్మెంట్ ప్రకటన
నిట్ నెం. 050/E.E(R&B)/CBD/DB/HD/e-proc./23-24/1096 తేదీ: 07-03-2024
హైదరాబాద్ లోని బిల్డింగ్ మెయింటెనెన్స్ పనుల సంఖ్య (2).( మొత్తం అంచనా వ్యయం విలువ: రూ. 2,46,838/-) 1) ఇఎన్సి ఆఫీస్, ఎర్రమంజిల్, హైదరాబాద్, రూ. 1,64,239/-, 2 బిహెచ్ క్వార్టర్-6/4, బంజారాహిల్స్, రూ. 82,599) బిడ్ సమర్పించుటకు ప్రారంభ తేదీ: 07-03-2024 మ॥ 4.15 గం॥లకు. బిడ్ సమర్పించుటకు ముగింపు తేదీ: 12-03-2024 మ॥ 4.15 గం॥లకు. ఇతర వివరములను https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్&బి) సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR.RO.No.2961-DP/CL/Advt/1/2023-24, Dt : 11-03 -2024

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన
నిట్ నెం. AEE1/05/2023-24, తేదీ: 07-03-2024 (1వ పిలుపు)
మండలం పేరు: ధర్మపురి, పని పేరు: మల్లియాల్(ఎం) బల్వంత్పూర్ (గ్రా)లోని హైస్కూల్ నుండి గ్రామ పంచాయతీ వరకు పైప్లైన్ వేయడం. అంచనా వ్యయం: రూ. 8.20 లక్షలు. దరఖాస్తు స్వీకరణకు ఆఖరి తేదీ: 13-02-2024 మ॥ 5.00 గం॥ల వరకు. టెండర్ షెడ్యూల్ సప్లై తేదీ: 15-02-2024 మ॥ 5.00 గం॥ల వరకు. టెండర్లు స్వీకరణ తేదీ: 17-02-2024 మ॥ 5.00 గం॥ల వరకు. టెండర్లు తెరచు తేదీ: 19-02-2024 మ॥ 4.00 గం॥ల వరకు. పని పూర్తి కాలం: 3 నెలలు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, యంబి ఇంట్రా డివిజన్, జగిత్యాల
DIPR.RO.No.2952-DP/CL/Advt/1/2023-24, Dt : 11-03 -2024

సంక్షిప్త విక్రయ ప్రకటన
JVL ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్. (లిక్విడేషన్లో)
(CIN - L15140UP1989PLC011396)
హైదరాబాద్లోని బషీర్బాగ్లో ఫ్లాట్ల విక్రయం
హైదరాబాద్లో ఉన్న క్రింద పేర్కొన్న ఫ్లాట్లు ప్రతిపాదించబడ్డాయి మరియు 2024 ఏప్రిల్ 16 న "ఎక్కడ ఆధారం", "ఆధారం ఉన్నట్లే", "ఆధారం ఉన్నట్లే", "ఏదైనా "మరియు "ఆధారం లేదు" ప్రాతిపదిక ఉన్న వాటిపై వేలం వేయబడుతుంది.

| బ్లాక్ నెం. | బ్లాక్/(లు) టైటిల్ | రిజర్వ్ ధం (రూ. కోట్లలో) | (రూపాయలు కోట్లలో (రిజర్వు ధరలో 10%వద్ద) | ఇ-వేల సమయంలో పెరిగిన బిడ్డింగ్ విలువ (రూపాయలు కోట్లలో |
|---|---|---|---|---|
| A9 | ఫ్రీహోల్డ్ ఫ్లాట్ నం 513 హైదరాబాద్ లోని బషీర్ బాగ్, బాబు ఖాన్ ఎస్టేట్ వద్ద ఒక వాణిజ్య భవనంలో | 0.577 | 0.057 | 0.02 |
| A10 | ఫ్రీహోల్డ్ ఫ్లాట్ నంబర్ 515 హైదరాబాద్ లోని బషీర్ బాగ్, బాబు ఖాన్ ఎస్టేట్ వద్ద ఒక వాణిజ్య భవనంలో | 0.470 | 0.047 | 0.02 |

ఆసక్తిగల పార్టీలు పూర్తి వివరాలు మరియు వర్తించే నిబంధనలు మరియు షరతులను కలిగి ఉన్న వివరణాత్మక అమ్మకపు నోటీసు మరియు ప్రాసెస్ పత్రాన్ని డౌన్లోడ్ చేయడానికి/ చూడటానికి కార్పొరేట్ రుణగ్రహీత యొక్క వెబ్సైట్ను https: // www.jvlagro.com వెబ్సైట్ను యాక్సెస్ చేయడానికి తప్పనిసరి అవసరం. ఏదైనా స్పష్టీకరణల కోసం దయచేసి +919330773661 ని సంప్రదించండి. వివరణాత్మక అమ్మకపు నోటీసు మరియు ఈ-ఆక్షన్ ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్ ఈ నోటీసులో స్పష్టంగా విలీనం చేయబడినట్లు పరిగణించబడుతుంది మరియు దాని యొక్క సమగ్ర భాగంగా పరిగణించబడుతుంది.
సం/-
సుప్రియో కుమార్ చౌదురి
లిక్విడేటర్, జెవిఎల్ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్
IBBI/IPA-001/IP-P00644/2017-18/11098
liquidatorjvl@lqjvl.com
902A, డైమండ్ ప్రెస్టేజ్ బిల్డింగ్,
41A, A.J.C.బోస్ రోడ్, కోల్కతా - 700017
స్థలం : కోల్కతా
తేదీ: 12.03.2024

ఎట్టకేలకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణతో చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం ( యూఏపీఏ) కింద అరెస్టయిన ఢిల్లీ విశ్వ విద్యాలయ అధ్యాపకుడు ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా పదేళ్ల సుదీర్ఘ కారాగారవాసం నుంచి నిర్దోషిగా విడుదల అవ్వడం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఓ ఆరోగ్యకరమైన, హర్షణీయమైన పరిణామం. ఎందుకంటే చేయని నేరానికి అన్యాయంగా పదేళ్ల కాలం జైలు శిక్ష అనుభవించిన కవి, రచయిత, మానవ హక్కుల కార్యకర్త ప్రొఫెసర్ సాయిబాబా మీద ఆరోపించిన అనవసర అభియోగాలు ఏవి రుజువు కాకపోవడాన్ని బట్టి ఆయన ఏ తప్పు చేయకున్నా కూడా జైలు ఊచలు లెక్కబెట్టాల్సి రావడం ఎంతైనా అత్యంత బాధాకరమైన, గుండెల్ని పిండి చేసే ఘట్టం అనే మాట సత్యదూరం కాదు. అదేవిధంగా 2014 లో ఎలాంటి అనుమతులు రాకముందే ఆయనను అరెస్టు చేయడంతో పాటు, ఇదేరీతిన ఇతర నిందితులను సైతం వాస్తవానికి 2013 లోనే అరెస్ట్ చేశారనే విషయాన్ని సైతం ఏ మాత్రం పట్టని మహారాష్ట్రలోని గడ్ చిరోలి సెషన్స్ కోర్టు కేసును పరిగణలోకి తీసుకోని ఈ లోగా ఒక సాక్షిని సైతం హడావిడిగా విచారించి, చివరకు ఎలాంటి తప్పులు చేయని వీరిని కేవలం ఆరోపణల మీదనే విచారణ జరిపి 2017 లో వీరిని దోషులుగా పేర్కొంటూ యావజ్జీవ శిక్ష విధించడం అనేది ఆ న్యాయస్థానం వారికి ఏ మే-

## జైలు నుంచి జీఎన్ సాయిబాబాకు విముక్తి!

రకు సబబో, ఎంతవరకు న్యాయమో వారి మనస్సాక్షికే, వివేకానికే తెలియాలి. అందుకే 2022 లో బొంబాయి హై కోర్టు ఈ అవకతవకల కేసును గుర్తించి కేసు కొట్టి వేసింది. అంతలోనే ఏమైందో ఏమో వీరి కాలం, కర్మం బాగోలేకో ఏమో ఆ వెంటనే సుప్రీంకోర్టు ధర్మాసనం మహారాష్ట్ర అప్పీలును స్వీకరించి బొంబాయి హై కోర్టు తీర్పును నిలుపుదల చేయడం తిరిగి ఈ కేసును విచారించాలంటూ ఆదేశాలు జారీ చేయడం మూలాన ప్రొఫెసర్ సాయిబాబా తదితరులకు స్వేచ్ఛ లభించడానికి మరికొన్ని నెలలు పట్టడం అనేది న్యాయవ్యవస్థ లోని లోపాలను, లొసుగులను ఎత్తి చూపడంతో పాటు వారి యొక్క చిత్తశుద్ధి పై అనేక అనుమానాలకు తావు ఇవ్వడం న్యాయవ్యవస్థ కు సంబంధించి ఓ మాయని మచ్చ వంటిది, పైగా ఏ మాత్రం ఆనారోగ్య పరిణామం కాదు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఎన్నో గంపెడు ఆశలతో తమకు ఎలాంటి పరిస్థితుల్లో న్యాయం జరిగితీరుతుంది అనే దృఢ విశ్వాసంతో కోర్టు మెట్లు ఎక్కేవారికి, కోర్టు గడప తట్టేవారికి ఇలా కనీస సాక్ష్యాధారాలు ఏ మాత్రం లేని, ముందస్తు అనుమతులు తీసుకోని కేసులో నిందితులకు పదేళ్ల పాటు జైలు గోడల మధ్య బందించి ఉంచి ఎంతటి అవాంఛనీయమైన, దారుణ పరిస్థితికి ఒడిగట్టారు అనే విషయాన్ని వారు తలుచుకుంటే మరెవ్వరు కూడా కోర్టు గడప తొక్కాలంటేనే సంశయిస్తారు, కోర్టు మెట్లు ఎక్కే సాహసం కూడా చేయరు గాక చెయ్యరు అనే మాట సత్యదూరం కాదు. అంటే ఒక విధంగా ఇలాంటి దురదృష్ట సంఘటన మూలాన న్యాయవ్యవస్థను మనసా, వాచ, కర్మణ నమ్మే వారి హృదయాల్లో కూడా ఏదో మూలాన న్యాయవ్యవస్థ వారి వైఖరిపై, వ్యవహారశైలి పై పెను అనుమానం వారికి రాక మానదు. ఏదిఏమైనా ప్రొఫెసర్ సాయిబాబా తో సహా ఇతర నిందితులు కేవలం వెబ్ సైట్ నుంచి వీడియోలు, ఇతర సమాచారం డౌన్ లోడ్ చేసినంత మాత్రాన నేరం ఎలా అవుతుందని అని ధర్మాసనం వెల్లిబుచ్చడం తో పాటు పలాన ఉగ్రవాద చర్యకు, దానికి సంబంధం వున్నదని నిరూపిస్తే తప్పితే ఆ సాక్ష్యానికి ఎలాంటి విలువ ఉండదని న్యాయమూర్తులు తమ విలువైన అభిప్రాయాలు తెలియజేయడం వెరసి ప్రొఫెసర్ సాయిబాబా మరియు ఇతర నిందితులను అనవసరంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పట్ల విరోధభావాన్ని వ్యాప్తి చేసేందుకే వారిని ఈ కుట్ర లో భాగస్వామ్యం చేశారు అని మనం నిస్సందేహంగా ఒక అభిప్రాయానికి రావొచ్చు. ఏమైనా వృత్తి రీత్యా ఇంగ్లీష్ అధ్యాపకుడు, కవి, రచయిత, ఆదివాసీ ప్రాంతాల్లో సహజ వనరులను బహుళ జాతి కంపెనీ లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ కేవలం తెలుగు,ఇంగ్లీష్ భాషల్లో రచనలు చేయడంతో పాటు ఆయన అప్పటికే అరెస్టు అయ్యేనాటికి విప్లవ ప్రజాస్వామిక వేదిక ( ఆర్ డీ ఎస్ ) భాధితుడు, పైగా 90 శాతం అంగవైకల్యం వున్న ఆయన, మరొక సాయం లేనిదే తన పని కూడా చేసుకోవడం అసాధ్యం, అలాగే బయటకు వెళ్ళాలంటేనే చక్రాల కూర్చీ తప్పనిసరి. అలాంటి వ్యక్తిని ఉగ్రవాదిగా జమ కట్టడం, హింసాత్మక కార్యకలాపాల్లో పాల్గొన్నాడని బురద చల్లడం ఎంతటి అవమానీయమో, దయనీయమో, దారుణమో, ఎలాంటి అప్రజాస్వామిక చర్యో ధర్మాసనం వారి విచక్షణకే, వివేకానికే వదిలేద్దాం!న్యాయం పది కాలాల పాటు వర్ధిల్లాలి,అన్యాయాన్ని కుక్కటి వేళ్ళతో సహా పేకలించాలి, దానికి శాశ్వత చరమగీతం పాడే గురుతర బాధ్యత గౌరవనీయులైన న్యాయకోవిదులదే అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం.. త్యాగాలకు సై అంటున్న జనసేన

■ విజయమే లక్ష్యంగా అవకాశాలను అందిపుచ్చుకుంటున్నటిడిపి ■ కలిసొచ్చే పార్టీలను, వ్యక్తులను కలుపుకుంటూ ముందుకు ■ సీట్ల సర్దుబాటు పై జరిగిన చర్చల్లో పార్టీల ఏకాభిప్రాయం ■ 17న చిలకలూరిపేటలో ఉమ్మడి భారీ బహిరంగ సభ ■ ముఖ్యఅతిథిగా పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోడీ

టి.వి. రమణమూర్తి,
9441567516



ఆంధ్రప్రదేశ్లో అధికార, ప్రతిపక్షాలకు అత్యంత కీలకమైన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు తెలుగుదేశం పార్టీ అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటోంది. కలిసొచ్చే పార్టీలను, వ్యక్తులను కలుపుకుంటూ ముందుకు పోతోంది. అందులో భాగంగా బీజేపీ, జనసేనతో పొత్తు ఖరారు చేసుకుంది. విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నందున కొన్ని త్యాగాలకు సిద్ధం కావాలని కేడర్ కు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పిలుపు ఇవ్వడం కూడా జరిగింది. వేరొకవైపు పొత్తులో భాగంగా జనసేన కూడా త్యాగాలకు సంసిద్ధత వ్యక్తం చేస్తోంది. అదే సమయంలో అధికారపార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే అంతిమ లక్ష్యంగా సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో విజయం ఎవరికి వరిస్తుందనేది ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా పామరుల నుండి పండితుల వరకు చర్చనీయాంశంగా మారింది. ఫలితాలపై బెట్టింగులు ఇప్పటి నుండే జోరందుకుంటున్నాయి. ఎట్టకేలకు టీడీపీ-జనసేనతో బీజేపీ పొత్తు ఖరారు అయ్యింది. దీంతో చాలా కాలంగా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాన్ చేస్తున్న ప్రయత్నాలకు ఫలితం దక్కినట్టు అయ్యింది. ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు ఏకకాలంలో జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సీట్ల సర్దుబాటు జరిగింది. ఏపీలోని 175 అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ అధికంగా సీట్లు తీసుకోబోతోంది. జనసేన-బీజేపీకి 30 అసెంబ్లీ స్థానాలు కేటాయించారు. ఇందులో జనసేనకు 24 సీట్లు ఇది వరకే ఉండగా.. బీజేపీకి 6 సీట్లు వచ్చాయి. అలాగే బీజేపీకి 6 లోక్ సభ స్థానాలు, జనసేనకు 2 లోక్ సభ స్థానాలు కేటాయించారు. సీట్ల సర్దుబాటు విషయంలో అమిత్‌షాతో చంద్రబాబు చర్చల్లో ఏకాభిప్రాయం కుదిరిందని బీజేపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా దీనిపై అధికారిక ప్రకటన చేశారు.

### చిలకలూరిపేటలో మోడీ సభ

ఈ నెల 17న టీడీపీ-జనసేన చిలకలూరిపేటలో నిర్వహించే ఉమ్మడి భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోడీని ఆహ్వానించారు. మూడు పార్టీలు కలిసి ఉమ్మడి సభ నిర్వహిస్తామని టీడీపీ నేతలతో చంద్రబాబు తెలిపారు. మోడీ పాల్గొనే సభకు ఒక రోజు అటు ఇటు అయినా అనువైన ప్రదేశం ఎంపిక చేయాలని నేతలకు సూచించారు. ఈ నెల 17 లేదా 18 తేదీల్లో బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని నేతలకు చంద్రబాబు సూచించారు. దీని ద్వారా రాష్ట్ర ప్రజలకు మూకుమ్మడిగా గెలుపు పిలుపు ఇచ్చేందుకు సంసిద్ధమవుతున్నారు.

### త్యాగానికి జనసేన సిద్ధం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మూడు ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తున్నామని ఇప్పటికే ప్రకటించారు. కాకినాడ, మచిలీపట్నం, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేసేందుకు సిద్ధపడింది. తాజా పరిణామాల నేపథ్యంలో టీడీపీ-జనసేన కూటమిలో బీజేపీ సైతం చేరడంతో ఒక ఎంపీ స్థానాన్ని త్యాగం చేసేందుకు పవన్ సిద్ధపడినట్లు సమాచారం అందుతోంది.

### బీజేపీ కీలక నిర్ణయం

ఏపీలో పొత్తుల వేళ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. పొత్తులతో ఎన్నికల బరిలోకి దిగుతున్నా... సొంత ముద్ర ఉండేలా జాగ్రత్త పడుతోంది. బీజేపీతో పొత్తు ఉన్నా, టీడీపీ నుంచి వచ్చిన వారికే సీట్లు కేటాయిస్తారనే అనుమానాల పై స్పష్టత ఇచ్చింది. టీడీపీ ముద్ర ఉన్న వారికి సీట్లు ఇచ్చేది లేదని తేల్చేసింది. పూర్తిగా బీజేపీలో కొనసాగిన వారినే అభ్యర్థులుగా దించాలని నిర్ణయించింది. దీంతో బీజేపీ నుంచి పోటీకి ఆశిస్తున్న మాజీ టీడీపీ నేతలకు షాక్ తప్పేలా లేదు. పూర్తిగా పార్టీ శ్రేణులకే సీట్లు ఇవ్వాలని డిసైడ్ అయింది. 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిన తరువాత నాటి రాజ్యసభ సభ్యులుగా ఉన్న సుజనా చౌదరి, టీజీ వెంకటేష్, సీఎం రమేష్ తో పాటుగా, వరదాపురం సూరి, ఆదినారాయణ రెడ్డి లాంటి వారు బీజేపీలో చేరారు. ఇప్పుడు పొత్తులు ఖరారైన వేళ వీరిలో పలువురు వచ్చే ఎన్నికల్లో బీజేపీ నుంచి అభ్యర్థులుగా బరిలో నిలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. విశాఖ నుంచి సీఎం రమేష్, విజయవాడ నుంచి సుజనా చౌదరి, జమ్మలమడుగు నుంచి ఆదినారాయణ రెడ్డి, ధర్మవరం నుంచి వరదాపురం సూరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. బీజేపీ తాజా నిర్ణయంతో వీరిలో ఎవకిరి సీట్లు దక్కుతాయి.. ఎవరిని పక్కన పెడతారనే చర్చ మొదలైంది. విశాఖ నుంచి జీవీఎల్ నర్సింహారావు, రాజమండ్రి నుంచి పురందేశ్వరి పేర్లు ప్రచారంలో ఉన్నాయి.

### బీజేపీలో జనసేన విలీనం?

వేరొక వైపు ఎన్నికల తర్వాత ఏపీ రాజకీయాల్లో పెను సంచలనాలు నమోదు కాబోతున్నాయనే ప్రచారం సాగుతోంది. రాష్ట్రంలో బీజేపీ, జనసేన , టీడీపీ కూటమిగా ఎన్నికలకు వెళ్తున్నాయి. వైసీపీ ఒంటరిగా పోటీ చేయబోతోంది. అయితే బీజేపీ, టీడీపీ పొత్తు కుదర్చడంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక పాత్ర పోషించారు. అయితే ఈ పొత్తు వెనుక భారీ వ్యూహం ఉన్నట్టుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో కూటమి గెలుస్తే, పవన్ కల్యాణ్‌ను కేంద్ర రాజకీయాల్లోకి తీసుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. పవన్ కల్యాణ్‌ను ఎంపీగా పోటీ చేయాలని బీజేపీ అగ్ర నేతలు సూచించినట్లుగా సమాచారం. అందువల్లే పవన్ కల్యాణ్ కాకినాడ లేదా అనకాపల్లి నుంచి ఏదో ఒక చోట ఎంపీ బరిలో ఉండనున్నట్లు ప్రచారం జరుగుతోంది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వస్తుందని ఇప్పటికే సర్వే ద్వారా ధీమాగా ఉన్న ఆ పార్టీ నేతలు పవన్ కల్యాణ్ ఎంపీగా గెలిస్తే ఆయనకు కేంద్రమంత్రి పదవి ఇచ్చే యోచనలో ఉన్నారని తెలుస్తోంది. అంతేకాదు ఎన్నికల తర్వాత బీజేపీలో జనసేనను విలీనం చేసి పూర్తి స్థాయి ఏపీ బాధ్యతలు పవన్ కల్యాణ్‌కు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ఏ విధంగానైతే కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి రాష్ట్ర బాధ్యతలు అప్పగించారో, అదే వ్యూహాన్ని ఏపీలోనూ అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు ఖరారు చేశారని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల తర్వాత ఇదే నిజమవుతుందో.. మరోలా పరిస్థితులు ఉంటాయో చూడాలంటే మరికొన్ని నెలలు ఆగాల్సిందే..

# ఎన్నికల్లో ప్రజల తీర్పునే శిరోధార్యం

■ ప్రతిపక్షంలోకి నెట్టినా బీఆర్ఎస్ పార్టీ లో తగ్గని రాజరిక పోకడలు ■ అహం వీడి- ఆత్మపరిశీలన చేసుకోవటం లేదెందుకో ■ యూట్యూబ్ చానెళ్లు పెట్టుకుంటే గెలిచే వాళ్ళమంటూ కేటీఆర్ చౌకబారు మాటలు ■ అనవసర విమర్శలతో ప్రజల్లో పలుచనయ్యే ప్రమాదం ■ ఇప్పటికీ "అయినోనికి ఆకులల్లో కానోనికి కంచంలో వడ్డించినట్టు" యవ్వారం

ముఖేష్ సామల
9703973946



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో ప్రజల తీర్పునే శిరోధార్యంగా స్వీకరించాల్సిన పరిపక్వతను ప్రతి పార్టీ, ప్రతి అభ్యర్థి అలవర్చుకోవాలి, అంతేకాకుండా ఫలితాలను స్పోర్టివ్ గా తీసుకొని ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి రాజ్యాంగ స్ఫూర్తితో మెలగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం , గెలుపే శాశ్వతం కాదు,ఓటమి అంతం కాదనేది గుర్తెరిగి, భేషజాలకు పోకుం డా, నిత్యం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాస్వామిక పోరాటాలు చేస్తూ ప్రజల మన్ననలు చూరగొంటూ ముందుకు వెళ్లేలా ప్రణాళికలు రచించుకొవడమే తక్షణ కర్తవ్యమవ్వాలి. గెలుపుతో గర్వం తలకెక్కకూడదు, అలాగని ఓటమితో కుంగిపోకూడదు. కానీ, ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీ పెద్దల రాజరిక పోకడలు, ఇంకా అధికార మదం దిగిపోలేదని సామాన్య ప్రజలు దగ్గర గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికార పక్షానికి తగినంత పాలనా సమయం, కనీసం వారు విదిల్చిన గడువు తర్వాతే వారి యొక్క పనితనా న్ని, నిర్ణయాలను విమర్శిస్తే ప్రజల్లో హుందాతనం పెరుగుతుంది లేకపోతే అంతకు మించి ప్రజల్లో పలుచనయ్యే ప్రమాదం లేకపోలేదు.! " చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్టు" పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా నిర్వహించిన ప్రతి మీటింగ్ లో కేటీఆర్ పైన కార్యకర్తలు తమలో నిఘూడమై ఉన్న అసంతృప్తిని, ఆవేశాన్ని వెళ్లగక్కారు. ఇది ఒకరకంగా చూస్తే పేరుకు మాత్రమే కానీ, ఇక్కడ సమీక్ష జరగక పోగా, కనీసం వీటికి రావడానికి కూడా సుముఖత చూపని కార్యకర్తల్లో, ముఖ్యంగా ఉద్యమకారుల్లో, పార్టీ నిర్మాణం నుండి భాగస్వామ్యం అయి ఆదరణకు నోచుకోక పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన కట్టర్ తెలంగాణ వాదుల తిరుగుబాటుకు వేదిక అయ్యింది. ఇవి ఎంత మేరకు కార్యకర్తల ఇగోను సాటిస్ఫయ్ చేసాయో తెలియదు కాని, ఇంకా కేటీఆర్ అనే వ్యక్తిలో అహం తగ్గలేదనే సందేశం మాత్రం తెలంగాణ నలుమూలలు పాకింది. వాస్తవానికి పార్టీ కార్యకర్తలు ఎప్పుడు కలిసినా అడిగేది మహా అంతే ఒక సెల్ఫీ అంతే తప్పా గడిచిన పదేళ్లలో వారు పోగేసుకున్న వేల, లక్షల కోట్ల ఆస్తిల్లో వాటా అడగలేదు కదా! అంతకుమించి పదవులు అస్సలే ఆశించలేదు ఎందుకంటే, "అయినోనికి ఆకులల్లో కానోనికి కంచంలో వడ్డించినట్టు" బయటి నుండి సూటుకేసుల్లో నోట్ల కట్టలను కుప్పలుగా పోసిన వారికి మాత్రం ప్రగతి భవన్, ఫామౌజ్ దిడ్డి దరువాద గుండా స్వాగతం పలికింది చూసి చూసి తమలోని అసంతృప్తిని ఎక్కడ 'కక్కలేక మింగలేక' మిన్నుకుండుపోయిన అగ్రహజ్వాలాలను నిన్నటి వరకు జరిగిన మీటింగ్ లల్లో తమతో తమ మాజీ ఎమ్మెల్యేనో, ఎంపీనో, ఎదురుగా ఉన్నారన్న బిడియాలన్ని పక్కనపెట్టి యువ నేత అని పిలుచుకునే హైటెక్ లీడర్ ను దునుమాడారు, కొంత మేర హరీష్ రావు ఉన్న మీటింగ్ ల్లో కార్యకర్తలను సముదాయించడంలో సక్సెస్ అయ్యారు. కేటీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉండి ఎన్నడూ కార్యకర్తల బాధను పంచుకోలేదు కానీ ఇప్పుడు వారంలో మూడు రోజులు పార్టీ ఆఫీసులో అందుబాటులో ఉంటాను ఎవ్వరూ అధైర్యపడొద్దు వంటి వాక్యలు చేస్తూ, తాను ఇకపై ఎటువంటి తప్పులు చేయనని వొగల ఏడ్పులు ఏడిషినా కార్యకర్తలు కనీసం కనికరం కూడా చూపించడం లేదు. ఎమ్మెల్యేలు నియోజకవరర్గాన్ని తమ ఇష్టారాజ్యంగా మలుచు కొని ఏకాచత్రాధిపత్యంగా నడుచుకొని ప్రభుత్వ అధికారులను సైతం బెదిరించి తమకు బానిసలుగా పనిచేయాలని చెప్పు చేతుల్లో ఉండాలని వాళ్ళు కూడా సగటు ఓటర్లే అని వారికి ప్రజలతో సంబంధ భాంధవ్యాలు ఉంటాయనే కనీస సోయి లేకుండా అజమాయిషీ చేలాయించి చతికిల పడ్డారు. యూట్యూబ్ చానెళ్లు పెట్టుకుంటే గెలిచే వాళ్ళమనే కేటీఆర్ చౌకబారు మాటలు మానుకుంటే మంచిది, ఎందుకంటే తెలంగాణ అత్యంత రాజకీయ చైతన్య వంతమైన నేల, ఉద్యమాలను ఎప్పటికప్పుడు పురుడోసుకొని ఉద్యమించిన నేలను ఇలాంటిమాటలతో, వారిచ్చిన తీర్పును అవమానిస్తే తెలంగాణ ప్రజల ను ఇన్నేళ్లు అధికారంలో ఉండి ఏంఅర్థం చేసుకున్నట్టు..?

అయితే పార్టీ అనేది 'నేల విడిచి సాము' చేసినట్టుగా సంస్థాగతంగా పునాదులను వదిలిపెట్టి, కార్యకర్తలను పూర్తిగా విస్మరించి వారిని పురుగుల కంటే హీనంగా చూసిన దాఖలాలే ఎక్కువ. మరీ ముఖ్యంగా అనుబంధ సంఘాల కమిటీలు వేసిన సందర్భాలు కానీ అవి పార్టీకి పట్టు కొమ్మలు అన్న సంగతి మర్చిపోయి ఎన్నికల్లో పట్టు కోల్పోయి నవ్వినోని ముందు ఊషి పడ్డట్టు అయిపోయింది. ఇకపోతే ఉద్యమం మొదలైన నుండి కవులు, రచయితలు, మేధావులతో ఎన్నెన్నో మేధో మదనాలు చేసి వ్యూహాలు రచించిన కేసీఆర్ వాళ్లంటేనే గిట్టని వాళ్లుగా అంటరాని సంతగా, అవసరమున్నప్పుడు నయానో భయానో ఇచ్చో బయపెట్టో లోబర్చు కుందామనే సంకుచిత బుద్ధితో ఉన్నది జగమెరిగిన సత్యం.! మొన్న సమీక్షల్లో కార్యకర్తలకు అండగా ఉండేందుకు లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నామనే ప్రకటన చూసి, ఇంతవరకు తమకు కనీసం అపాయింట్మెంట్ కు నోచుకోని లీడర్లకు ఇప్పుడు ఇగురం వచ్చిందా అని హైకోర్టు, జిల్లా కోర్టుల్లోని తెలంగాణ ఉద్యమంలో, పార్టీ నిర్మాణంలో భాగస్వాములైన న్యాయవాదులు పడి పడి నవ్వుకుంటున్నారు. దండిగా పైసలుండి ఖద్దరు వేసిన నేతలే పెద్ద సారును కలువాలంటేనే ముఖ్యంగా ఎమ్మెల్యే, ఎంపీలు కలిసేందుకు దరువాద కాడ దడి కట్టుకు కూసున్న తలుపు తెరువరని తమ కొలువు వినరనే అపవాదును ఆపాదించు కున్న నియంతృత్వ పోకడకు దారులేసుకొని కేసీఆర్ తాను తోడుకున్న గుంతలో తానే పడ్డడని పబ్లిక్ మాట్లాడుకుంటున్నారు.!? కనీసం బహిరంగ సభలో సభ పైనే ఆశీనులైన నియోజకవర్గ స్థాయిలో మంచి పట్టున్న ప్రజాప్రతినిధులను సైతం దూరం దూరం ఉంచి దండం పెడితే అదే అహకరం నిన్నే తెలంగాణకు దూరం పెట్టింది. ముఖ్యంగా గత ఐదారు సంవత్సరాల నుండి పరిశీలిస్తే ప్రయివేటు కంపెనీ నడిపించినట్టు పార్టీని నడిపి నట్టేట ముంచారు. పార్టీలో కార్యకర్తలకు కనీసం ప్రయివేటు కంపెనీల్లో లాగా వేతన కూలీలకు ఉన్న గౌరవం గాని, ప్రాధాన్యత గాని ఇవ్వక పోగా జన సమీకరణలో టార్గెట్ ఇచ్చి ప్రచారంలో నమ్మక ఫోటోలను ప్రూఫ్ లుగా చూపిస్తేనే పనిచేసినట్టు లేకపోతే బహిరంగంగా అవమానపరిస్తే ఆత్మగౌరవం చంపుకొని పక్క పార్టీలోకి పోలేక ఇక్కడ ఇముడలేక కుడితిలో పడ్డ ఎలుకల్లాగా గిల గిల కొట్టుమిట్టాడారు. ఏ మీటింగ్ పెట్టినా ప్రజలకు డబ్బులు ఇచ్చి , బలవంతంగా ఒక దగ్గర పోగేసి అదంతా తమ ప్రజా బలమే అని నమ్మబలికి, సర్వేలన్ని తమకే అనుకూలమైనట్టు ప్రకటన లతో కృత్రిమంగా ప్రజా ఆదరణను చూరగొనే జిమ్మిక్కులే చేశారే గాని వారి ప్రేమను పొందడం లో విఫలమైన మాట వాస్తవం. ప్రజలను ఎప్పుడైనా ప్రేమగా పలకరించిన దాఖలాలు లేకపోగా చీదరించుకున్న సందర్భాలే ఎక్కువ, వారిని సముదాయించే ప్రయత్నం కార్యకర్తలు చేసి చేసి అలిసిపోయి చివరకు చేతులెత్తేసి చేష్టలుడిగిపోయారు.

ఆరు నెలలే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటదని తరవాత ఎలాగైనా కూలిపోతుందని, కుల్చేస్తామని మీడియా ముకంగా పార్టీ ముఖ్యులు చెబుతుంటే వింటున్న సామాన్య ప్రజలు రెట్టింపైన కోపంతో ఊగిపోతున్నారు, అలా కనుక చేస్తే ప్రజా క్షేత్రంలో ఆగ్రహ జ్వాలలు ఆకాశానికి ఎగిసి ఊళ్ళల్లో తిరగలేని పరిస్థితి పార్టీ నాయకులకు రాక తప్పదు. నిన్న మొన్నటి వరకు పోటీ పడి అధినాయకత్వం మన్ననలు పొందేందుకు కోట్ల కట్టల సంచులతో బారులు తీరిన కోటీశ్వరులైన లీడర్లు ఎంపీ ఎన్నికల్లో కనీసం పార్టీ ఆఫీసులోకి వస్తందుకే మొఖం చాటేస్తున్న మాట నిజం కాదా.? పొందుతున్న దాని నుండి కోల్పోతున్నదేమిటి? అనే కనీస స్పృహ లేకుండా, ఎప్పుడైనా సమీక్ష చేసిన సందర్భాలు లేకపోగా పార్టీ ముఖ్యులు ఎవరైనా చెప్తే పెడ చెవిన పెట్టింది నిజమే కదా.! గూడ అంజన్న అన్నట్టు "ఎందాక జూద్దామురో ఎల్లన్నోరి మల్లన్నా ఇగ ఎగపడుదామురో.." అని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఆతురుతగా ఎదురుచూసిన జనం ఆచితూచి తీర్పును ఇచ్చారు.

ఇకపోతే కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ఆధ్వర్యంలోని 'ప్రజా ప్రభుత్వం' ఏమెం చెయ్యాలో ఏమేం చెయ్యద్దో, ఎందువల్ల ప్రజాగ్రహానికి గురయ్యిందో గతంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రత్యక్ష ఉదాహరణ గా నిలిచింది. పదవుల్లో ఒకే వర్గాలకు పెద్ద పీట వేయకుండా, అడ్మినిస్ట్రేషన్ లో కూడా ఆధిపత్య వర్గాల గుత్తాధిపత్యం లేకుండా ప్రజా అవసరాలను, అభిరుచులను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ ఇలాగే ప్రజాస్వామిక పద్దతిలో తమ నిర్ణయాలు ఉంటే ప్రజలు ఏరి కోరి ఎన్నుకున్న ప్రభుత్వం కాబట్టి, వారి ఆశీస్సులు మెండుగా ఉంటూ పూర్తి కాలం తమ ప్రభుత్వానికి ప్రజలే రక్షణ కవచంగా ఏర్పడి తోడ్పాటును ఇస్తారు. బీఆర్ఎస్ అనేది ఇప్పుడు కోరలు పీకేసిన పాము అది ఎంత బుస కొట్టినా ఒరిగేదేమీ లేదు, కనుక ఎవరో చేసిన పిట్ట బెదిరింపులకు అస్సలు అధైర్య పడకుండా కేవలం సువిశాల పాలన వైపు దృష్టి సారిస్తూ, సమున్నత లక్ష్యాల సాధనకై అడుగులెయ్యాలి.

# అదరహో టీం ఇండియా

ధర్మశాల వేదికగా జరిగిన 5 వ టెస్టులో టీం ఇండియా ఇంగ్లాండ్ జట్టును ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో చిత్తు చేయడంతో 4 - 1 తేడాతో టెస్ట్ సిరీస్ టీం ఇండియా సొంతం అయ్యింది. ఇక ముఖ్యంగా టెస్ట్ సిరీస్ లో రోహిత్ శర్మ సారథ్యంలోని టీం ఇండియా జట్టు లోని యువ ఆటగాళ్లు లేక లేక తమకు వచ్చిన సువర్ణ అవకాశాలను తమకు అనుకూలంగా మలుచుకొని పరుగుల వరద పారించడంతో పాటు, వికెట్ల పండుగ చేసుకోవడంతో ఈ టెస్ట్ సిరీస్ విజయం టీం ఇండియా కు నల్లేరు మీద నడకే అయ్యింది. అదే మాదిరి ఒక్క మొదటి టెస్ట్ మినహా మిగతా 4 టెస్టుల్లో అటు టీం ఇండియా బ్యాట్స్ మ్యాన్లు, ఇటు బౌలర్లు తమ ప్రతాపం చూపడంతో పాటు, వీర గర్జన చేయడంతో కేవలం బజ్ బాల్ ఆటనే నమ్ముకున్న ఇంగ్లాండ్ జట్టు మన వాళ్ళ దాటికి,దూకుడుకు ఏ మాత్రం తాళలేక తోకముడిచింది అనే మాట సత్య దూరం కాదు. అంతేగాకుండా యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ఈ టెస్టు సిరీస్ లో ఏకంగా 2 డబుల్ సెంచరీలతో సహా మొత్తం 712 పరుగులు సాధించి 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ ' అవార్డు గెలుచుకోవడం, మరో వైపు మరొక ఆణిముత్యం లాంటి యువ ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ సైతం ఈ సిరీస్ ఆద్యంతం కొన్ని అమూల్యమైన ఇన్నింగ్స్ లకు ప్రాణ ప్రతిష్ట చేయడం, అడపదడప రోహిత్ శర్మ, శుభ్ మన్ గిల్, వికెట్ కీపర్ బ్యాట్స్ మ్యాన్ జురెల్, ఆల్ రౌండర్ జడేజా తమ బ్యాట్లకు పని చెప్పడంతో టీం ఇండియా జట్టుకు ఈ టెస్ట్ సిరీస్ లో తిరుగు, ఎదురు లేకుండా పోయింది. ఇంకా చెప్పుకుంటూ పోతే టీం ఇండియా స్పిన్ బౌలర్లు అశ్విన్, కుల్దీప్, జడేజాలు తమ స్పిన్ మాయజాలంతో, సుడులు తిరిగే బంతులతో ఇంగ్లాండ్ బ్యాట్స్ మ్యాన్ల భరతం పట్టడం, అటు బుమ్రా, సిరాజ్, ఆకాష్ దీప్ లు సైతం తమ పదునైన పేస్ బౌలింగ్ లో మంచి వాడి వేడి ప్రదర్శించడంతో ఇక వారి బౌలింగ్ దాటికి ఇంగ్లాండ్ బ్యాట్స్ మ్యాన్ ల వద్ద బొత్తిగా సమాధానం లేకపోవడం వెరసి ఈ టెస్ట్ సిరీస్ ను టీం ఇండియా ఆడుతూ పాడుతూ తమ వశం చేసుకోగలిగింది అనే మాట అక్షర సత్యం.అదేమాదిరి ఈ టెస్ట్ సిరీస్ ప్రత్యేకతను గురించి చెప్పాలంటే స్పిన్నర్ రవిచందర్ అశ్విన్ 500 వికెట్ల మైలురాయిని చేరుకోవడం, గతంలో టెస్టు ల్లో విజయాల కంటే అపజయాలనే ఎక్కువగా మూటగట్టుకున్న టీం ఇండియా ఎట్టకేలకు ఈ టెస్ట్ సిరీస్ విజయం సాధించడం ద్వారా మొత్తం 570 టెస్టుల్లో 178 విజయాలను సాధించి, అపజయాల సంఖ్య అయిన 178 ని సమం చేయడం, మిగతా 222 మ్యాచ్ లను డ్రా చేసుకోవడం ఎంతైనా ఒక గొప్ప,చెప్పుకోదగ్గ విశేషమే మరీ.ఏదిఏమైన రోహిత్ శర్మ సారథ్యంలోని టీం ఇండియా ఇంగ్లాండ్ వంటి మంచి ప్రొఫెషనల్, పటిష్టమైన, అగ్ర శేణి జట్టును 4 - 1 తేడా తో చిత్తు చిత్తు గా ఓడించడం ఎంతైనా భారత క్రికెట్ కు సంబంధించి ఒక హర్షణీయమైన శుభ పరిణామం. ఒక విధంగా చెప్పాలంటే గతంలో టెస్టు ఫార్మాట్ లలో అగ్ర శేణి జట్లను ఓడించాలంటే భారత క్రికెట్ జట్టు అపసోపానాలు పడేది, నీళ్లు నమిలేది.కానీ ఇప్పుడు భారత క్రికెట్ జట్టులోకి ప్రతిభా సామర్థ్యాలు మెండుగా గల పలు యువ బ్యాటర్లు, బౌలర్లు చొచ్చుకురావడంతో టీం ఇండియా ఇప్పుడు అత్యంత బలమైన జట్టుగా రూపుదిద్దుకొని ఎలాంటి పటిష్టమైన ప్రత్యర్థి జట్లను ఓడించేందుకు అయిన సంసిద్ధంగా ఉండటం ఒక గొప్ప కొసమెరుపు. ఏమైనా ముమ్ముందు భవిష్యత్ లో సైతం యువ ఆటగాళ్లతో కూడిన టీం ఇండియా ఇదేమాదిరి అనేక అసాధారణ విజయాలను తమ సొంతం చేసుకోవాలని అశేష, కోట్లాది మంది భారత క్రికెట్ అభిమానులం అయిన మనమందరం మనసా, వాచ, కర్మణ కోరుకుందాం. హ్యాట్సాఫ్ టూ రోహిత్ సేన, జయ జయ హో టీం ఇండియా!

- బుగ్గన మధుసూదనరెడ్డి, (9000369660)

## అర్బన్ హార్మోనిక్ సిరీస్ సౌండ్‌బార్ ఆవిష్కరణ

హైదరాబాద్, : సుప్రసిద్ధ స్వదేశీ సాంకేతికత బ్రాండ్ అయిన అర్బన్, తమ హార్మోనిక్ సిరీస్ సౌండ్బార్లను విడుదల చేయడం ద్వారా హోమ్ ఆడియో విభాగంలోకి ప్రవేశించింది. వివిధ విభాగాలను దృష్టిలో ఉంచుకుని, బ్రాండ్ హార్మోనిక్ 2240 విత్ డాల్బీ సరౌండ్ సౌండ్ హార్మోనిక్ 1120 డీప్ బాస్ హెచ్డి సౌండ్ను విడుదల చేసింది. హార్మోనిక్ సిరీస్ ఆకట్టుకునే సౌండ్ క్వాలిటీ, సొగసైన సౌందర్యం మరియు అధునాతన ఫీచర్లను అందిస్తుంది.రూ. 9999 ప్రారంభ ధర వద్ద అందుబాటులో వుండే అర్బన్ హార్మోనిక్ సిరీస్ ఇప్పుడు ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్ఫారమ్లు, అధికారిక వెబ్సైట్ మరియు ఆఫ్లైన్ రిటైల్ ఛానెల్ల ద్వారా అందుబాటులో ఉంది. ఈ ఆవిష్కరణ గురించి అర్బన్ సహ-వ్యవస్థాపకుడు ఆశిష్ కుంభట్ మాట్లాడుతూ, మేము హార్మోనిక్ సౌండ్బార్ శ్రేణిని పరిచయం చేస్తున్న వేళ, అద్భుతమైన సౌండ్ క్వాలిటీ, సొగసైన డిజైన్ మరియు అధునాతన ఫీచర్ల అసమానమైన సమ్మేళనాన్ని అందించడం ద్వారా ఆడియో ల్యాండ్స్కేప్ను పునర్నిర్వచించ డమే మా లక్ష్యం. అర్బన్ నూతన ఆవిష్కరణలు, కస్ట మర్ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వ డం మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పరచడం, సాటిలేని ఆడియో అనుభవాలను అందించడంలో మా నిబద్ధతను కొనసాగించనుంది అని అన్నారు. అర్బన్ హార్మోనిక్స్ 2240 ప్రారంభ ధర రూ. 12,999 వద్ద అందుబాటులో ఉండగా, హార్మోనిక్ 1120 తగ్గింపు ధర రూ. 9,999 వద్ద అందుబాటులో ఉంది. హార్మోనిక్ 2240 డాల్బీ ఆడియో టెక్నాలజీతో వస్తుంది, అయితే అర్బన్ 1120 అర్బన్ సిగ్నేచర్ ట్యూన్డ్ సౌండ్తో వస్తుంది. అర్బన్ హార్మోనిక్స్ను కంపెనీ వెబ్సైట్, ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్ఫారమ్లు మరియు భారతదేశంలోని ప్రముఖ రిటైల్ స్టోర్ల ద్వారా రూ. 9,999 ప్రారంభ ధరతో కొనుగోలు చేయవచ్చు.

## జహీరాబాద్ మహీంద్రా ట్రాక్టర్స్‌లో ఉమన్స్ డే వేడుకలు

జహీరాబాద్ : మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్లో భాగమైన మహీంద్రా ట్రాక్టర్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు జహీరాబాద్లోని తమ ట్రాక్టర్ల తయారీ కేంద్రంలో మహిళా ఉద్యోగులతో వేడుకలు నిర్వహించింది. రోజంతా సాగిన వేడుకల్లో మహీంద్రా జహీరాబాద్ ప్లాంట్ టీమ్ మహిళా సాధికారతకు సంబంధించిన వివిధ అవగాహన క్యాంపులతో పాటు క్రీడలు, లంచ్ సమావేశాలు మొదలైనవి నిర్వహించింది. ఉద్యోగుల వైవిధ్యమైన అవసరాలను తీరుస్తూ, మహిళలకు ప్రోత్సాహకరంగా ఉండేలా



పని ప్రదేశాన్ని తీర్చిదిద్దడంలో మహీంద్రా గ్రూప్నకు గల నిబద్ధతకు నిదర్శనంగా నిలిచే మహీంద్రా జహీరాబాద్ ట్రాక్టర్ ప్లాంటు మహిళా సాధికారతలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇందులో 100 మంది పైచిలుకు మహిళలు వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఉద్యోగం-వ్యక్తిగత జీవితం మధ్య సమతౌల్యం పాటించేలా రూపొందించిన విధానాలతో, మహీంద్రా అండ్ మహీంద్రా మహిళా ఉద్యోగులకు వారి మాతృత్వపు ప్రయాణంలో అయిదేళ్ల పాటు కెరియర్కు భరోసా కల్పించే మరియు సరళతరమైన నిబంధనలను అమలు చేస్తూ తయారీ రంగంలోనే అత్యుత్తమ ప్రమాణాలు నెలకొల్పింది. మహీంద్రా నగర్ టీ జంక్షన్, బీదర్ రోడ్లో ఉన్న మహీంద్రా ట్రాక్టర్స్ జహీరాబాద్ ప్లాంటు అధునాతన సాంకేతిక ప్రక్రియలను వినియోగించే ప్రపంచ స్థాయి ప్లాంటుగా నిలుస్తోంది. మహీంద్రా యొక్క అనుభవం, నాణ్యత, నూతన ఆవిష్కరణల విశిష్టమైన మేలు కలయికకు తార్కాణంగా నిలుస్తోంది. 2012లో ఏర్పాటైన మహీంద్రా జహీరాబాద్ ప్లాంటు, ఆసియాలో ఒకే చోట నెలకొల్పబడిన ట్రాక్టర్ తయారీ యూనిట్లలో అతి పెద్ద ప్లాంటుగా ఉంది. దీని స్థాపిత సామర్థ్యం వార్షికంగా 1,73,000 ట్రాక్టర్లుగా ఉంది. ఇటు దేశీయ అటు ఎగుమతి మార్కెట్ల కోసం కూడా ట్రాక్టర్లను తయారూ చేస్తూ మహీంద్రా ట్రాక్టర్స్కి సంబంధించి మహీంద్రా జహీరాబాద్ ప్లాంటు ఒక ఎక్స్పోర్ట్ హబ్గా రాణిస్తోంది. .., బ్రెజిల్, మరియు ఆఫ్రికా సహా అంతర్జాతీయంగా 60 మార్కెట్లకు ఇక్కడ తయారు చేసే ట్రాక్టర్లు ఎగుమతి అవుతున్నాయి. ఈ తయారీ ప్లాంటులో 1,800 మంది సిబ్బంది ఉండగా, 11 వేర్వేరు ప్లాట్ఫామ్లపై 21 నుంచి 100 హార్స్పవర్ వరకు సామర్థ్యాలు ఉండే 400 పైచిలుకు ట్రాక్టర్ వేరియేషన్లు ఉత్పత్తి అవుతున్నాయి. మహీంద్రా ఇతత్రతా తమ ముంబై, నాగ్పూర్, రుద్రపూర్, జహీరాబాద్, జైపూర్ మరియు పితంపూర్ ప్లాంట్లలో కూడా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది.

## భారతీయ స్మార్ట్ ఫోన్ మార్కెట్లో హానర్ ఎక్స్ సిరీస్

భారతీయ స్మార్ట్ ఫోన్ మార్కెట్లో హానర్ ఉనికి మరియు ప్రభావానికి సంబంధించిన వివిధ అంశాలపై సి పి ఖండేల్వాల్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ వివరించారు. దేశంలోని హానర్ ఎక్స్ సిరీస్ వినియోగదారులకు అసాధారణమైన విలువను అందించాలనే ది తమ తపన అన్నారు.. ఈ సిరీస్ అసమానమైన డిస్ప్లే నాణ్యత, మెరుగైన బ్యాటరీ లైఫ్ మరియు ఆప్టిమైజ్ చేయబడిన సాఫ్ట్వేర్ పనితీరు కోసం ప్రశంసించబడింది. విభిన్న వినియోగదారు అవసరాలను తీర్చడం. పోటీ ధరల వ్యూహాల మద్దతుతో భారతదేశంలో మరిన్ని సిరీస్ ఉత్పత్తుల కోసం ప్రణాళికలతో, హానర్ వినియోగదారుల అంచనా లను పునర్నిర్వచించడం మరియు మధ్య-శ్రేణి స్మార్ట్ఫోన్ మార్కెట్ వాటాలో గణనీయమైన ప్రభావాన్ని చూపడం లక్ష్యంగా పెట్టుకుంది.



మిస్టర్ ఖండేల్వాల్ దక్షిణ భారతదేశంలో హానర్ యొక్క పెరుగుతున్న ఉనికిని వివరిస్తున్నారు. తెలంగాణ దాని మొత్తం విక్రయాలకు గణనీయంగా తోడ్పడింది. హైదరాబాద్, బెంగుళూరు మరియు కాంచీవురం అగ్ర మార్కెట్లుగా అభివృద్ధి చెందుతున్నందున తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లలో పెద్ద రిటైల్ ఫార్మాట్ స్టోర్లతో సహకరించడం ద్వారా హానర్ తన రిటైల్ పాదముద్రను విస్తరించాలని యోచిస్తోంది. ఈ వ్యూహాత్మక చర్య వినియోగదారులకు హానర్ పరికరాల అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది, తద్వారా ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి చెందుతుంది.
ఆకట్టుకునే ఫీచర్లు, మన్నిక మరియు విశ్వసనీయతను యాక్సెస్ చేయగల ధర పాయింట్ని కొనసాగిస్తూనే తన పరికరాలలో సజావుగా ఏకీకృతం చేయడం ద్వారా హానర్ పోటీదారుల నుండి వేరు చేస్తుంది. విభిన్న వినియోగదారు అవసరాలకు అనుగుణంగా కెమెరా, డిస్ప్లే, బ్యాటరీ మరియు డిజైన్లో అత్యుత్తమ అనుభవాన్ని అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధత, పోటీ స్మార్ట్ ఫోన్ మార్కెట్లో దానిని వేరు చేస్తుంది. అధునాతన సాంకేతికతలు మరియు వ్రా ప్రయత్నాలను ప్రభావితం చేస్తూ, హానర్ భారతదేశంలోని వినియోగదారుల కోసం ఒక ప్రత్యేక విలువ ప్రతిపాదనను సృష్టిస్తుంది.

## మాతానంద్ ఫౌండేషన్ తో చేతులు కలిపిన ఎన్టోడ్

హైదరాబాద్ : ఎన్టోడ్ ఫార్మాస్యూటికల్స్ సహకారంతో మాతానంద్ ఫౌండేషన్ 'గ్లకోమా అవేర్ నెస్ వీక్ క్యాంపెయిన్ ను హైదరాబాద్ లో ప్రారంభించింది. మార్చి 10న ప్రారంభమైన ఈ ప్రచారం మార్చి 16 వరకు కొనసాగనుంది. ఈ చొరవ 'వరల్డ్ గ్లాకోమా వీక్'కు అనుగుణంగా ఉంటుంది మరియు దేశవ్యాప్తంగా మరియు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేసే క్షీణించిన కంటి వ్యాధి అయిన గ్లాకోమా గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. గ్లాకోమా, తరచుగా సైలెంట్ థీఫ్ అఫ్ సైట్ అని పిలుస్తారు, ఇది దృష్టి ఆరోగ్యానికి గణనీయమైన ముప్పును కలిగిస్తుంది. దాని క్రమంగా పురోగతి చికిత్స చేయకపోతే కోలుకోలేని అంధత్వానికి దారితీస్తుంది. ఒక్క భారతదేశంలోనే 12 మిలియన్ల మంది ప్రభావితమయ్యారని, 50% కేసులు గుర్తించబడకుండా పోతున్నందున, అవగాహన మరియు ముందస్తుగా గుర్తించాల్సిన అవసరం చాలా ముఖ్యం. గ్లకోమా అవేర్ నెస్ వీక్ లో భాగంగా హైదరాబాద్ లోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రి గ్లకోమాపై అవగాహన కల్పించే లక్ష్యంతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. సూపరింటెండెంట్ డాక్టర్ వి.రాజలింగం, గ్లకోమా విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పి.వెంకటరత్నం నేతృత్వంలో 2024 మార్చి 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా చైతన్య కార్యక్రమాలు, ర్యాలీలు, సెమినార్లు, వ్యాసరచన పోటీలు, పోస్టర్ల పోటీ, మీడియా పబ్లిసిటీ, పేషెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్,

## మహిళా స్వయం సహాయక బృందాలకు కోరమాండల్ ఇంటర్నేషనల్ 200 డ్రోన్లు



వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు చేస్తూ భారతదేశం అంతటా మహిళల నేతృత్వంలోని స్వయం సహాయక బృందాలను బలోపే తం చేసే దిశగాగౌరవనీయులైన ప్రధాన మంత్రి ప్రారంభించిన 'నమో డ్రోన్ దీదీ' పథకానికి ఈ కార్యక్రమం మద్దతు ఇస్తుంది. భారతదేశంలో సుప్రసిద్ధ అగ్రి సొల్యూషన్స్ ప్రదాత అయిన కోరమాండల్ ఇంటర్నేషనల్, నమో డ్రోన్ దీదీ పథకం ద్వారా దేశ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలనే భారత ప్రభుత్వ మిషన్లో భాగమైనట్లు వెల్లడించింది. వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి స్వయం సహాయక బృందాల (ఎస్హెచ్జి) కు చెందిన మహిళలకు 200 డ్రోన్లను పంపిణీ చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. రంగారెడ్డి జిల్లాలోని మాణిక్యమ్మగూడ మరియు ఆంధ్రప్రదే శ్లోని గుంటూరుతో సహా దేశంలోని 11 ప్రాంతాలలో రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో, గౌరవ నీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, కోరమాండల్ ఇంటర్నేషనల్ అందించిన 200 డ్రోన్లతో సహా 1,000 డ్రోన్లను వివిధ ఎస్హెచ్జిల సభ్యులకు వర్చువల్ గా అందజేశారు. కోరమాండల్ సరఫరా చేసిన డ్రోన్లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాల్లోని మహిళా ఎస్హెచ్జి సభ్యులు ఉపయోగిస్తారు. ఈ డ్రోన్లను ఆపరేట్ చేయడానికి కంపెనీ స్థానిక మహిళా పైలట్లకు శిక్షణ కూడా ఇచ్చింది.

## దూసుకుపోతున్న భారతీయ మహిళా పారిశ్రామికవేత్తలు


డిజిటలైజేషన్ అనేది ఇప్పుడు అన్ని రంగాల్లో ఉంది. దాన్ని అందివుచ్చుకున్న వారు సరైన అవకాశాలు పొందుతారు. ఈ సందర్భంగా డిజిటలైజేషన్ ఆవశ్యకతను నొక్కి చెప్పింది వ్రా 2024 గ్లోబల్ ఎంటర్ప్రెన్యూర్షిప్ సర్వే. భారతదేశంలోని మహిళా పారిశ్రామికవేత్తలకు డిజిటలైజేషన్ ప్రాముఖ్యతను అర్థం చేసుకుని, ఆ దిశగా తమ ప్రయాణాన్ని ప్రారంభిస్తే భవిష్యత్ అద్భుతంగా ఉంటుందని సర్వే అభిప్రాయపడింది. 90% మంది ప్రతివాదులు తమ వ్యాపార విజయానికి డిజిటలైజేషన్ కీలకమని భావించారని, అలాగే గై97% మంది డిజిటలైజేషన్ ఇప్పటికే తమ వ్యాపారంలో పని ప్రక్రియను గమనించదగ్గ విధంగా మెరుగుపరిచిందని అంగీకరించారు.



అన్నింటికి మించి మరీ ముఖ్యంగా, భారతదేశంలో సర్వే ద్వారా బయటిపడిన మరిన్ని విషయాలను ఒక్కసారి గమనిస్తే... 51% మహిళా వ్యవస్థాపకులు మిలీనియల్స్. వ్యాపార ప్రపంచంలో ఈ మిలీనియల్స్... డైనమిక్ మరియు ఫార్వర్డ్-థింకింగ్ స్వభావాన్ని కలిగి ఉంటారు. ఈ సర్వే మహిళా పారిశ్రామిక వేత్తలలో ఆశావాద దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది. దీంతో మహిళా పారిశ్రామిక వేత్తల్లో 82% మంది రాబోయే 3-5 సంవత్సరాలలో వ్యాపార వృద్ధిని ఆశిస్తున్నారు. అదనంగా, వ్యూహాత్మక వ్యాపార లక్ష్యాలలో 57% విస్తరిస్తున్న మార్కెట్ రీచ్కు ప్రాధాన్యత ఇవ్వడం, 47% కస్టమర్ ఎంగేజ్మెంట్ను మెరుగుపరచడంపై దృష్టి సారించడం మరియు 38% సైబర్ భద్రత మరియు డేటా రక్షణ చర్యలను పెంచడంపై ప్రధానంగా ఫోకస్ చేస్తున్నారు. ఇక కొత్త సాంకేతికత విషయానికి వస్తే, 88% మంది మహిళలు మార్కెటింగ్ (60%), వ్యాపార ప్రణాళిక మరియు వ్యూహం (60%), మరియు కస్టమర్ సేవ (49%)ని గుర్తించడం ద్వారా వ్యాపార వృద్ధికి కృత్రిమ మేధస్సు సాంకేతికతలను నావిగేట్ చేయడం మరియు పరపతి చేయడంపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఏఐద్వారా తమ వ్యాపారాన్ని మరింత మెరుగు పర్చుకోవచ్చుని, భారతదే శంలో ఏఐకు ఎంతో భవిష్యత్ ను ఉందని భావిస్తున్నారు మహిళా పారిశ్రా మికవేత్తలు. ఈ సందర్భంగా వ్రా ఇంటర్నేషనల్ మార్కెట్స్ వైస్ ప్రెసిడెంట్ సెలీనా బీబర్ మాట్లాడారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ద్వారా చిన్న వ్యాపార స్కేప్ను పునర్నిర్మించడం కొనసాగుతుంది. తద్వారా భారతీయ మహిళల విశ్వాసం, వారి చిన్న వ్యాపారాల పట్ల సానుకూల దృక్పథంతో మేము మరింతగా ప్రేరణ పొందాము. దీనివల్ల గొడడ్డి ఆన్లైన్లో విజయవంతం కావడానికి సులభమైన డిజిటల్ సాధనాలు మరియు వనరులతో చిన్న వ్యాపారాలకు మద్దతు ఇస్తుంది అని అన్నారు.

## దక్షిణాదిన విస్తరించిన బ్రాండ్ వెల్కమ్‌హోటల్


ఐటిసి హోటల్స్ నార్నే హోటల్స్ మరియు రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్తో నిర్వహణ ఒప్పందంపై సంతకం చేసింది, దక్షిణ భారతదేశంలో వెల్కమ్హోటల్ బ్రాండ్ ఉనికిని మరింత విస్తరించింది. కర్నాటకలోని కొడగు జిల్లా (దీనిని పూర్వపు పేరు కూర్గ్ అని కూడా పిలుస్తారు)లోని మడికేరి హిల్ టౌన్ వద్ద ఉన్న 150 కీలక ప్రాజెక్టు సెట్ చేయబడింది, వెల్కమ్హోటల్ మడికేరి రెండు రెస్టారెంట్లు మరియు బార్లు, లాంజ్ మరియు 1,300 చదరపు మీటర్ల సమావేశ స్థలంతో అద్భుతమైన ఫుడ్ పానీయాల ఎంపికలను అందిస్తుంది.
ఈ ఆస్తి సెంట్రల్ మడికేరిలోని ప్రైమ్ రోడ్డులో ఉంది. పశ్చిమ కనుమల పర్వత శ్రేణులచే రూపొందించబడిన, మడికేరి రాజాస్ సీట్కు ప్రసిద్ధి చెందింది, ఇది 200 సంవత్సరాల పురాతన స్మారక చిహ్నం, ఇది అడవులు, వరి పొలాలు మరియు కొన్ని ఉత్తమ సూర్యోదయం మరియు సూర్యాస్తమయ వీక్షణలను అందిస్తుంది. 17వ శతాబ్దపు మడికేరి కోట ప్రవేశ ద్వారం వద్ద రెండు రాతి ఏనుగులతో మధ్యలో స్టేజ్ తీసుకుంటుంది. సమీపంలో హిందూ దేవత శివునికి అంకితం చేయబడిన ప్రసిద్ధ ఓంకారేశ్వరాలయం ఉంది. వాయువ్య దిశలో, మసాలా తోటలతో చుట్టుముట్టబడిన క్యాస్కేడింగ్ అబ్బే జలపాతం ఎక్కువగా సందర్శించే పర్యాటక ఆకర్షణ.
కొడగు జిల్లా పచ్చని లోయలు, విస్తారమైన కాఫీ తోటలు మరియు మసాలా మార్గాలకు ప్రసిద్ధి చెందింది. 12 సంవత్సరాలకు ఒకసారి అరుదైన నీలకురింజి పుష్పం వికసించే దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో ఇది కూడా ఒకటి. ఈ ప్రాంతం పర్యాటకులకు ఆధ్యాత్మిక ప్రదేశాలు, వన్యప్రాణులు, సాహసం మరియు విశ్రాంతి కార్యకలాపాలతో సహా అద్భుతమైన విభిన్న అనుభవాలను అందిస్తుంది. ఈ ప్రాంతం పర్యాటకుల సందర్శనలో గణనీయమైన పెరుగుదలను సాధించింది, వ్యవసాయ మరియు పరిపాలనా విభాగాల నుండి డిమాండ్తో నడిచే వ్యాపార విభాగంలో వృద్ధికి అనుబంధంగా ఉంది.
అనిల్ చద్దా, డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్-ఐటిసి హోటల్స్, ప్రాజెక్ట్ గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఐటిసి హోటల్స్కు మడికేరి ఒక ముఖ్యమైన మార్కెట్. ఇటీవలి సంవత్సరాలలో, ఈ ప్రాంతం ప్రజాదరణ పొందింది



మరియు మేము విశ్రాంతి ప్రయాణానికి సముచిత స్థలాన్ని చూశాము. వెల్కమ్హోటల్ మడికేరి మేము ఈ అందమైన నగరానికి ఐటిసి హోటల్ల తో ఆతిథ్యాన్ని అందిస్తున్నాము. మడికేరి గొప్ప కొడవ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది మరియు అనేకమంది అన్వేషించాలనుకునే వారసత్వ వంటకాలకు నిలయం. ఐటిసిహోటల్స్, వెల్కమ్హోటల్, ఫార్చ్యూన్ మరియు వెల్కమ్హెరిటేజ్తో సహా వివిధ బ్రాండ్ల క్రింద 11 హోటళ్లు మరియు 1,300 గదులు ఉన్నాయి. అని వివరించారు.

## నైవేదా నుంచి కొత్త ఆయిల్-ఇన్‌ఫ్యూజ్డ్ బాలడీ స్క్రబ్

నైవేదా బూస్ట్ మై గ్లో రేడియెన్స్ యాక్టివేటింగ్ షుగర్ స్క్రబ్ తో ప్రకాశవంతమైన స్వీయ సంరక్షణలో పాల్గొనండి.. ఆయుర్వేద పదార్థాలు మరియు 6 నూనెల మిశ్రమంతో రూపొందించబడిన ఈ అద్భుతమైన స్క్రబ్ మీ స్నాన దినచర్యను ఇంద్రియ అనుభవంగా మారుస్తుంది. ప్రకాశవంతమైన రంగును వెల్లడిస్తుంది. వర్జిన్ కోకోనట్ ఆయిల్, షుగర్, లకాడోంగ్ పసుపు మరియు కేసర్ యొక్క కషాయం మలినాలను సున్నితంగా తొలగిస్తుంది, మీ చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా మరియు ఎటువంటి జిడ్డు అవశేషాలు లేకుండా చేస్తుంది.
శతాబ్దాలుగా, ఆయుర్వేదం దాని వైద్యం మరియు పోషక లక్షణాల కోసం గౌరవించబడుతోంది. ఇది మొత్తం ఆరోగ్యం, లక్ష్య చర్మ సంరక్షణ లేదా జుట్టు సంరక్షణ కావచ్చు. ఆయుర్వేదం పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని గడపడానికి సహాయపడుతుంది. ఈ రోజు, ఈ సాంప్రదాయ వైద్యం విధానం కారణంగా, సహజ నూనెలు పునరుజ్జీవనాన్ని అనుభవించాయి, వాటి అసంఖ్యాక ప్రయోజనాలు తెరపైకి వచ్చాయి. దీన్ని బట్టి వెల్నెస్ రంగంలోకి అడుగుపెట్టిన ఆయుర్వేద బ్యూటీ అండ్ వెల్నెస్ బ్రాండ్ నైవేదాలో అడుగుపెట్టండి. భావప్రకాశ్ నిగంతు వంటి పురాతన ఆయుర్వేద గ్రంథాలలో మునిగిపోయిన నైతికతతో, ఈ బ్రాండ్ పురాతన సంప్రదాయాలు మరియు సౌందర్య ఆచారాల మధ్య సామరస్యపూర్వక సమతుల్యతను సాధించే ఉత్పత్తులను అందిస్తుంది.ఇది శుభ్రంగా, ప్రశాంతంగా మరియు మెరుగ్గా జీవించే సమయం! అన్ని నైవేదా ఉత్పత్తులు శాకాహారి, క్రూరత్వం లేనివి, పారాబెన్లు మరియు మినరల్ ఆయిల్లు లేనివి మరియు 100% పునర్వినియోగపరచదగినవి.




## ఐసిఐసిఐప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ సెటిల్మెంట్‌లో అగ్రగామి

ICICI PRUDENTIAL
LIFE INSURANCE
We cover you. At every step in life.

జీవిత బీమా అనేది ఆర్థిక ప్రణాళికలో ముఖ్యమైన భాగం, కుటుంబం మరియు/లేదా ఆధారపడిన వారికి ఆర్థిక భద్రతను అందిస్తుంది. పాలసీదారుడు అకాల మరణం చెందితే కుటుంబ ఆర్థిక శ్రేయస్సును నిర్ధారించడానికి కంపెనీ చేసిన వాగ్దానం ఇది. ప్రియమైన వ్యక్తిని కోల్పోవడం వల్ల కలిగే ఆర్థిక ఇబ్బందులను తగ్గించడానికి ఇది ఒక సాధనం.క్లెయిమ్ల పరిశ్రమకు సత్యం మరియు అందువల్ల వారు విశ్వసించే బ్రాండ్ నుండి పాలసీని కొనుగోలు చేయాలి. క్లెయిమ్ల సెటిల్మెంట్ రేషియో మరియు క్లెయిమ్ను సెటిల్ చేయడానికి తీసుకున్న సగటు సమయాన్ని మూల్యాంకనం చేయడం అనేది కస్టమర్-ఫ్రెండ్లీ లైఫ్ ఇన్సూరర్కి మంచి సూచికగా చెప్పవచ్చు. టర్న్ అరౌండ్ సమయం కూడా చాలా కీలకం, ఎందుకంటే లబ్ధిదారులు క్లెయిమ్ను త్వరగా స్వీకరించేలా చూస్తారు.అయితే, బాధ్యత పూర్తిగా బీమా కంపెనీపై ఉండదు. కొనుగోలు సమయంలో అన్ని మెటీరియల్ సమాచారాన్ని నిజాయితీగా బహిర్గతం చేసే బాధ్యతను కూడా కస్టమర్లు భుజానకెత్తుకుంటారు, ఇది నామినీలకు త్వరిత మరియు అవాంతరాలు లేని క్లెయిమ్ల అనుభవాన్ని నిర్ధారిస్తుంది.నిబంధనల ప్రకారం, జీవిత బీమా సంస్థలు త్రైమాసిక ప్రాతిపదికన వారి క్లెయిమ్ పరిష్కార నిష్పత్తులను ప్రకటిస్తాయి. వ్యక్తులందరూ జీవిత బీమాను కొనుగోలు చేసిన తర్వాత, ఏదైనా సంఘటన జరిగినప్పుడు వారిపై ఆధారపడినవారు ఆర్థికంగా సురక్షితంగా ఉండేలా చూసుకుంటారు. క్రింద ఉన్న చార్ట్ కొన్ని జీవిత బీమా కంపెనీల క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని చూపుతుంది.

## గ్లోబల్ మార్కెట్లలో కోహన్స్ లైఫ్ సైన్సెస్

హైదరాబాద్ : భారతదేశంలోని ఫార్మాస్యూటికల్ మరియు స్పెషాలిటీ కెమికల్స్ సెక్టార్లో ప్రముఖ ప్లేయర్ అయిన కోహన్స్ లైఫ్సైన్సెస్, దాని వ్యూహాత్మక విస్తరణ మరియు ఆవిష్కరణలకు నిబద్ధతతో ప్రపంచ మార్కెట్ను తాకేందుకు సిద్ధంగా ఉంది. అడ్వెంట్ మద్దతుతో, ప్రముఖ గ్లోబల్




ప్రైవేట్ ఈక్విటీ ప్లేయర్, కాంట్రాక్ట్ డెవలప్మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ ) మరియు యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రెడియంట్ స్పేస్లో కోహన్స్ ముందు వరుసలో నిలిచింది; బాగా వైవిధ్యభరితమైన కస్టమర్ మరియు ఉత్పత్తి మిశ్రమంతో. కోహన్స్ దేశంలో ఏడు అత్యాధునిక సౌకర్యాలను కలిగి ఉంది. ప్రస్తుతం సిడిఎంఓ మొత్తం కోహన్స్ అమ్మకాలలో 35% దోహదపడుతోంది, గత మూడు సంవత్సరాలలో 33% సిఏజిఆర్ వద్ద వృద్ధి చెందింది.
కంపెనీ ఇప్పుడు ప్రత్యేకించి యాంటీ బాడీ కంజుగేట్ పేలోడ్ స్పేస్లో సముచిత సిడిఎంఓ సామర్థ్యాలపై దృష్టి సారించింది. ఇది మాకు ప్రపంచవ్యాప్త గుర్తింపును సంపాదించిపెట్టింది మరియు సిడిఎంఓ విషయానికి వస్తే టాప్లైన్లో గణనీయమైన పెరుగుదలను సాధించింది. అని కోహన్స్ లైఫ్ సైన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద రాజు అన్నారు

## క్యాస్ట్రోల్ సిఆర్బి టర్బోమ్యాక్స్ ప్రగతి కీ పాఠశాల

హైదరాబాద్ : దేశవు ప్రధాన లూబ్రికెంట్ తయారీ సంస్థ అయిన క్యాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్, 'క్యాస్ట్రోల్ సిఆర్బి టర్బోమ్యాక్స్ ప్రగతి కీ పాఠశాల' పేరుతో భారతీయ ట్రక్ డ్రైవర్లకు సాధికారత కల్పించే తదుపరి ప్రయత్నాన్ని ప్రారంభించింది. ఆంత్రప్రెన్యూరియల్ ఆసక్తిని పెంచడంతో పాటుగా భారతదేశం అంతటా 10,000 మందికి పైగా ట్రక్కర్లకు నైపుణ్యాన్ని పెంపొందించడం దీని లక్ష్యం. అందులో భాగంగా ట్రక్ డ్రైవర్ల వృత్తి పరమైన సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టింది. రెండు రోజుల పాటు హైదరాబాద్ లో, 'క్యాస్ట్రోల్ సిఆర్బిటర్బోమ్యాక్స్ ప్రగతి కీ పాఠశాల' ఆన్ గ్రౌండ్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇంటరాక్టివ్ నాలెడ్జ్ సెషన్ల ద్వారా 350 మందికి పైగా డ్రైవర్ల నైపుణ్యాలను పెంపొందించింది. హైదరాబాద్లో జరిగిన ఆన్ సైట్ కార్యక్రమం నగరంలోని ట్రక్ డ్రైవర్ల కోసం అవగాహన మరియు వినోదాత్మక కార్యకలాపాలను కలిగి ఉంది. డ్రైవింగ్ భద్రత, ట్రక్ యాజమాన్యం, కొత్త సాంకేతికత మరియు వ్యాపార లాభదా యకత అనే నాలుగు కీలక అంశాలలో ట్రక్కర్లకు నైపుణ్యాన్ని పెంచడానికి నాలెడ్జ్ సెషన్లు నిర్వహించ బడ్డాయి- క్యాస్ట్రోల్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ట్రక్కింగ్ కమ్యూనిటీ ఎల్లప్పుడూ క్యాస్ట్రోల్ ఇండియాలో అంతర్భాగంగా ఉంది. పరివర్తనాత్మక కార్యక్రమాల ద్వారా వారి భద్రత, జీవనోపాధిని నిర్ధా రించడానికి మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఈ కార్యక్రమం ద్వారా డ్రైవర్లకు సాధికారత కల్పించాలని, చలాక్ సే మలాక్ అయ్యేలా వారికి స్ఫూర్తి నివ్వాలని మేం కోరుకుంటున్నాం. హైదరాబాద్ కు చెందిన డ్రైవర్ల నుంచి అమిత స్పందన రావడం మాకెంతో సంతోషం కలిగించింది. ట్రక్కింగ్ కమ్యూనిటీ కోసం భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించేందుకు ప్రోత్సహించింది అని అన్నారు.

## ల్యాబ్స్ కోసం అబాట్ జీఎల్పీ సిస్టమ్స్ ట్రాక్

హైదరాబాద్ - లేబొరేటరీల అధిక-వాల్యూమ్ అవసరాలకు తోడ్పడేందుకు ఆరోగ్య సంర క్షణ అంతర్జాతీయ అగ్రగామి అయిన అబాట్ తన వినూత్న ఆటోమేషన్ సొల్యూషన్స్ జీఎల్పీ సిస్టమ్స్ ట్రాక్ను ప్రారంభించినట్లు ప్రకటించారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం. పెరుగుతున్న దీర్ఘకాలిక వ్యాధి భారాన్ని ఈ జనాభా ఎదుర్కొంటోంది. ఫలితంగా, భారతీయ రోగనిర్ధారణ రంగం 2021 - 2026 మధ్య 11% - 12% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటుతో వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది. అబాట్ నిరూపిత అత్యాధునిక సాంకేతికతలు మరింత సౌలభ్యం అందించడంతో పాటుగా ఈ పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ల్యాబ్‌ల పనితీరు, సామర్థ్యాన్ని ఆప్టిమైజ్ చేయడంలో సహాయపడతాయి. గత కొన్ని సంవత్సరాలుగా, డయాగ్నస్టిక్ లేబొరేటరీల అవసరం పెరిగింది. నేడు, 70% వరకు వైద్యపరమైన నిర్ణయాలు ల్యాబ్ పరీక్ష ఫలితాలపై ఆధారపడి ఉంటాయి. అబాట్ జీఎల్పీ సిస్టమ్స్ ట్రాక్ ల్యాబ్ కార్యకలాపాలను ఆటోమేట్ చేయడం ద్వారా యాక్సెసిబిలిటీ, నాణ్యతను పెంచడంలో సహాయపడతాయి.



# అమల్లోకి సీఏఏ

**నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం**

డిల్లీ: లోక్సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టం–2019 () అమల్లోకి తీసుకువచ్చింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. సీఏఏ చట్టం 2019 డిసెంబరులో ఆమోదం పొందింది. దీనికి రాష్ట్రపతి సమ్మతి కూడా లభించింది. కానీ, పూర్తి నిబంధనలు రూపొందించకపోవడంతో ఈ చట్టం అమల్లోకి రాలేదు.
లోక్సభ ఎన్నికల ముందే దీన్ని అమల్లోకి తీసుకువస్తామని చెబుతోన్న కేంద్ర ప్రభుత్వం.. తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల కేంద్రహోం మంత్రి అమిత్ షా సైతం దీనిపై మాట్లాడారు. సిఏఏపై లోక్ సభ ఎన్నికలకు ముందే నోటిఫికేషన్ విడుదలవుతుందని పేర్కొన్నారు. ఇది కూడా కాంగ్రెస్ పార్టీ నేతల వాగ్దానమేనని షా తెలిపారు. దేశ విభజన తర్వాత పొరుగు దేశంలో వేధింపులకు గురవుతున్న వారికి పౌరసత్వం కల్పిస్తామని వాగ్దానం చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ తర్వాత దానిని నుంచి వెనక్కి తగ్గిందన్నారు. సీఏఏ పేరు చెప్పి ముస్లింలను భయపెడుతున్నారని, నిజానికి దీనివల్ల ఎవరి పౌరసత్వానికీ ఇబ్బంది ఉండదని తెలిపారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్గనిస్థాన్ లలో హింసకు గురై భారత్ కు వలసగా వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం ఇచ్చేందుకు తీసుకొచ్చిన చట్టం సీఏఏ అని అమిత్ షా వివరించారు. ఈ ప్రక్రియ అంతా ఆన్ లైన్ లోనే జరుగుతుంది. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధాని మోదీ.. దీనిపై కీలక ప్రకటన చేస్తారని సమాచారం.



## మహిళా శక్తి అభివృద్ధిలో
# కొత్త అధ్యాయం

- సాంకేతిక విప్లవాన్ని ముందుండి నడిపించేది మహిళలే
- ప్రభుత్వ పథకాల కింద రూ.8 లక్షల కోట్లకు పైగా నగదు బదిలీ
- ఇతరులకు సహాయం చేసే తత్వం మన మగువలది
- మూడోసారి అధికారంలోకి వస్తే దేశంలో మహిళల అభివృద్ధి షురూ
- సశక్త్ నారీ-వికసిత్ భారత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ

డిల్లీ: తాను మూడోసారి ప్రధానిగా గెలిస్తే దేశంలో మహిళల అభివఎద్ధికి కొత్త అధ్యాయాన్ని లిఖిస్తానని ప్రధాని మోడీ పేర్కొన్నారు. సోమవారం దిల్లీలో జరిగిన సశక్త నారీ–వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని స్త్రీలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏ సమాజం అయితే మహిళల అభివఎద్ధికి అవకాశాలు కల్పిస్తుందో ఆ సమాజం వఎద్ధి చెందుతుందని తాను నమ్ముతానని అన్నారు. తమ ప్రభుత్వం వనితల కోసం అమలుచేసిన కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉదహరించారు. కార్యక్రమంలో భాగంగా స్వయంసహాయక బఎందాలకు (ఎస్హెచ్జీ) బ్యాంకు రుణాలుగా దాదాపు రూ.8,000 కోట్లను మోదీ పంపిణీ చేశారు. రాబోయే లోక్సభ ఎన్నికల్లో అధికారాన్ని నిలువుకోగలమన్న విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ.8 లక్షల కోట్లకు పైగా నగదును మహిళలకు పంపిణీ చేశామని ప్రధాని మోదీ తెలిపారు. ఇప్పటివరకు కోటి మంది స్త్రీలు లఖపతి దీదీలుగా మారారని ఆయన చెప్పారు. మహిళలకు చిన్న సహాయం చేసినా వారు తిరిగి ఇతరులకు సహాయం చేస్తారనే విషయం తన అనుభవం ద్వారా తెలుసుకున్నానన్నారు. తమ కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించే రాజకీయ నాయకులు దీనిని ఎప్పటికీ అర్థం చేసుకోలేరని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాలు మహిళల అభివఎద్ధికి ప్రాధాన్యమిచ్చేవి కావని తమ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో పథకాలను చేపట్టిందని తెలిపారు. మహిళలు గౌరవంగా జీవించడానికి వారికి మరుగుదొడ్లు ఏర్పాటుచేయడం, శానిటరీ ప్యాడ్ల వాడకం గురించి అవగాహన కల్పించడం, వంట చెరుకు పొగ వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించడం వంటి మహిళల సమస్యల గురించి మాట్లాడిన మొదటి ప్రధాని తానే అని మోదీ పేర్కొన్నారు. ఇలా చేసినందుకు కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు నాడు తనను ఎగతాళి చేశాయని, అవమానించాయని గుర్తు చేసుకున్నారు.
అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా లబ్ధిదారులతో ఆయన మాట్లాడి వారి పని గురించి అడిగి తెలుసుకున్నారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ మద్దతుతో విజయం సాధించిన, స్వయం సహాయక బఎందాల అభ్యున్నతికి సహకరిస్తున్న లఖపతి దీదీలను మోదీ సత్కరించారు. ఈ సందర్భంగా, వ్యవసాయ సంబంధిత ప్రయోజనాల కోసం డ్రోన్లను ఆపరేట్ చేయడానికి ఎంపికైన 1,000 మంది నమో డ్రోన్ దీదీస్ మహిళలకు వాటిని అందజేశారు. భారత్లో సాంకేతిక విప్లవాన్ని మహిళలే ముందుండి నడిపిస్తారని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు ఆయన దిల్లీలో జరిగిన సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 21వ శతాబ్దంలో మహిళలు ఐటీ, స్పేస్, సైన్స్ రంగాల్లో ఎలా పేరు తెచ్చుకొంటున్నారో చూస్తున్నాం. ప్రపంచంలోనే కమర్షియల్ విమానాలను నడిపే మహిళా పైలట్ల సంఖ్య భారత్లోనే అత్యధికం. రానున్న రోజుల్లో దేశంలో డ్రోన్ సాంకేతికత మరింత విస్తరించనుంది. అసంఖ్యాక అవకాశాలు నమో డ్రోన్ దీదీలకు లభించనున్నాయి. గత పదేళ్లలో దేశంలోని స్వయం సహాయక బఎందాల విస్తరణ అనేది ఓ పరిశోధించదగిన అంశం. అవి మహిళా సాధికారతలో చరిత్ర సఎష్టించాయి అని ప్రధాని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరును మోదీ తప్పుపట్టారు. నేను మహిళల సాధికారతపై మాట్లాడిన ప్రతిసారీ కాంగ్రెస్ వంటి పార్టీలు అవహేళన చేస్తుంటాయి. మోదీ పథకాలు క్షేత్రస్థాయి అనుభవాలకు లభించిన ఫలితాలు అని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్పతి దీదీల విజయగాథలను వెల్లడించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బఎందాలకు రూ.2,000 కోట్లు మూలధన సహాయ నిధిని అందించారు. దీంతోపాటు ఈ బఎందాలకు రూ.8,000 కోట్లు విలువైన బ్యాంక్ రుణాలను అందించారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా 1,000 మంది మహిళలకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఇప్పటికే వీటి వినియోగంపై వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ పథకం కింద దాదాపు 15,000 స్వయం సహాయక బఎందాలకు చెందిన మహిళలకు వ్యవసాయంలో వీటి వాడకంపై శిక్షణ ఇవ్వాలన్నది దీని లక్ష్యం. పంట పర్యవేక్షణ, ఎరువుల పిచికారీ, విత్తనాలు వేయటం వంటివి నేర్పిస్తారు.

## ప్రొ.సాయిబాబాకు
# సుప్రీంలో ఊరట

**విడుదలపై స్టేకు నిరాకరణ**



ఢిల్లీ: దిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబాకు భారత సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. మావోయిస్టులతో సంబంధాల కేసులో అతన్ని నిర్దోషిగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చి న ఆదేశాలపై స్టే విధించాలని మహారాష్ట్ర చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలు పిటిషన్ను పరి శీలించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులు హేతుబద్ధంగా ఉన్నట్లు ప్రాథ మికంగా కనిపిస్తున్నాయని తెలిపింది. వీలైనంత తొందరగా ఈ పిటిష న్ను లిస్టింగ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తరవున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు చేసిన మౌఖిక విజ్ఞప్తిని సుప్రీం ధర్మాస నం తోసివుచ్చింది. తీర్పును వెనక్కి తీసుకోవడంలో ఎటువంటి తొంద రపాటు ఉండకూడదని, అది వేరేలా ఉంటే పరిగణనలోకి తీసుకునేవా ళ్లమని తెలిపింది. నిర్ణీత సమయంలోనే ఈ పిటిషన్ విచారణకు వస్తుందని స్పష్టం చేసింది. నిర్దోషిత్వం రుజువు చేసుకోవడానికి ఎంతో కష్టపడిన కేసు అని.. సాధారణంగా ఇటువంటి అప్పీల్ను ఈ న్యాయ స్థానం కొట్టివేసి ఉండాల్సిందని అభిప్రాయపడింది. ఇదిలాఉంటే, నిషే ధిత మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని 90 శాతం వైకల్యంతో వీల్ఛైర్కు పరిమితమైన సాయిబాబాను, మరో అయిదుగురిని మహా రాష్ట్ర పోలీసులు 2014లోనే అరెస్టు చేశారు.
2017లో గడ్చిరోలి సెషన్స్ కోర్టు నిందితులందరికీ జీవితఖైదు విధించింది. సెషన్స్ కోర్టు తీర్పును సవాలు చేస్తూ నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం 2022 అక్టోబరులోనే వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ.. వెంటనే జైలు నుంచి విడుదలకు ఆదేశించింది. ఈ తీర్పు వెలువడిన రోజే మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో నిందితుల విడుదలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. హైకోర్టు తీర్పును 2023 ఏప్రిల్లో పక్కనపెట్టింది. నిందితుల అప్పీళ్లపై మళ్లీ మొదట్నుంచీ విచారణ జరపాలని ఆదేశించడంతో మళ్లీ విచారణ చేపట్టిన బాంబే హైకోర్టు.. సాయిబాబా సహా మిగతా నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ మార్చి 5న తీర్పు వెలువరించింది. దీంతో ప్రొఫెసర్ సాయిబాబా విడుదలయ్యారు.

# ఎన్నికల బాండ్ల వివరాలు ఇవ్వాల్సిందే

- ఎస్బిఐకి సుప్రీం ఆదేశాలు
- అదనపు సమయం ఇవ్వలేమని స్పష్టీకరణ
- ఎస్బిఐ చేసిన అభ్యర్థనను తిరస్కరించిన ధర్మాసనం

డిల్లీ: ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడికి భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్బీఐ) అదనపు సమయం కోరడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతఎప్తి వ్యక్తం చేసింది. మార్చి 12 లోగా విరాళాల వివరాలు వెల్లడించాలని ఆదేశించింది. ఈ మేరకు బ్యాంకు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. అలాగే ఆ సమాచారాన్ని మార్చి 15 సాయంత్రం 5 గంటల్లోగా బహిర్గతపర్చాలని ఈసీకి స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్బీఐ దాఖలు చేసిన పిటిషన్పై అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది. రాజకీయ పార్టీలకు రహస్యంగా నిధులు అందించడానికి వీలు కల్పించే ఎన్నికల బాండ్ల పథకాన్ని గత నెల 15న సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. వాటి ద్వారా పార్టీలకు అందిన సొమ్ము, ఇచ్చిన దాతల వివరాలను ఈ నెల 6లోగా ఎన్నికల సంఘానికి అందించాలని నాడు ఎస్బీఐని ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో మరింత గడువు కావాలంటూ ఎస్బీఐ సుప్రీంను ఆశ్రయించింది. దాతలు, గ్రహీతల వివరాలను వేర్వేరుగా భద్రపర్చామని, వాటిని మ్యాచ్ చేసి వివరాలను ఇచ్చేందుకు మరింత సమయం కావాలని బ్యాంకు తరవు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు.
దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతఎత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్బీఐ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. గత నెల ఇచ్చిన తీర్పు ప్రకారం విరాళాల వివరాలు వెల్లడించాలని మేం ఆదేశించాం. మీరు ఇలా అదనపు సమయం కోరుతూ మా దగ్గరకు రావడం చాలా తీవ్రమైన విషయం. మా తీర్పు స్పష్టంగా ఉంది. ఏ దాత నుంచి ఏ గ్రహీత ఎంత తీసుకున్నారన్న వివరాలను మ్యాచ్ చేసి మేం చెప్పమనలేదు.



ఎన్ని బాండ్లను జారీ చేశారన్న వివరాలను ఉన్నది ఉన్నట్లుగా ఈసీకి ఇవ్వమని ఆదేశించాం. గత 26 రోజులుగా దీనిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఆ సమాచారమేదీ మీరు చెప్పలేదు. మార్చి 12 సాయంత్రం పనిగంటలు ముగిసేలోగా దాతల వివరాలను మీరు ఈసీకి అందజేయాల్సిందే అని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం ఆ వివరాలను బహిర్గతపర్చాలని ఈసీకి సూచించింది.

# రెండవ విడత దళిత బంధు నిధుల మాటేమిటి?

- వెంటనే విడుదల చేయండి
- గ్రౌండింగ్ అయిన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలి
- క్యాబినెట్ మీటింగ్లో స్పష్టమైన ప్రకటన చేయాలి
- గన్ పార్క్ వద్ద ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్, రాష్ట్ర కన్వీనర్ చిట్టిమల్ల సమ్మయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రెండవ విడత దళిత బంధు లబ్ధిదారులకు నిధులు వెంటనే వారి ఖాతాల్లో జమ చేసి న్యాయం చేయాలని హైదరాబాదులోని అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్క్ దగ్గర రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రెండవ విడత దళిత బంధు లబ్ధిదారులందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య గారు మాట్లాడుతూ... నూతన ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కావస్తున్న రెండో విడత దళిత బంధు పథకం ద్వారా గౌరవ జిల్లా కలెక్టర్లచే ఎన్నికైన లబ్ధిదారులకు ఇంతవరకు వారి అకౌంట్లో ఉన్న నిధులను లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేయలేదని నిరసిస్తూ ఈరోజు గన్ పార్క్ దగ్గర నిరసన మరియు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 12 వ తేదీన జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో జిల్లా కలెక్టర్ల అకౌంట్ లో ఉన్నటువంటి డబ్బులను రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి వారికి న్యాయం చేయాలని మొదటి విడతగా మూడు 3 లక్షల రూపాయలను తక్షణమే జమ చేయాలని, మిగతా వాటికి నిధులను మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వివిధ దశలలో శాంతియుత మార్గాల ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం గన్ పార్క్ వద్ద ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రేపటి క్యాబినెట్లో స్పష్టమైన ప్రకటన చేసి అలాగే దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఏ సంక్షేమ పథకానికైనా చట్టరూపం తీసుకువచ్చేలా నూతన ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. రేపటి క్యాబినెట్ మీటింగ్లో దళిత బంధుపై స్పష్టత ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ....లేనియెడల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే పార్లమెంటు ఎన్నికలే ఎజెండాగా దళిత బంధు లబ్ధిదారులందరూ కార్యాచరణను సిద్ధం చేసుకోవాల్సి వస్తుందని వారు తెలిపారు.. ప్రతి పార్లమెంటు నియోజకవర్గం వర్గానికి 100 మంది దళిత బంధు లబ్ధిదారులు నామినేషన్ వేస్తామని తెలిపారు. దయచేసి ఏదో ఒక రాజకీయ పార్టీకి లబ్ధిదారులను ఆపాదించకుండా అనాదికాలం నుండి వెనుకబాటుకు గురైన జాతిని పెద్ద మనసుతో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి లబ్ధిదారులు ప్రతి నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో నిలబడతామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు కోఆర్డినేటర్ మడికొండ రమేష్,కావేరి చిన్ని కృఎష్ణ,రాష్ట్ర నాయకులు బోనగిరి శ్రీనివాస్, బాలనర్సు,ఎలకంటి దేవయ్య దర్శనాల సంజీవ, ఏకు కార్తీక్,కోట ప్రమోద్,రాంబాబు, బియ్యం శ్రీను, జన్నారవు శ్రీనివాస్, ఆరెందుల కుమార్, తోగరు అశోక్, చంటి భద్రయ్య, జనగాం రవీందర్,కనకం రంజిత్, దేపాక శ్రీరామ్,గంగర్ల వెంకటేశ్వర్లు, వూసల నరసింహారావు సాంబశివరావు,రూపేష్, మధు, మాఊరి వెంకన్న, కావేరి సూరయ్య, వివిధ జిల్లాల దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ బరిలో
# ఈరవత్రి అనిల్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిజామాబాద్ లోక్ సభ బరిలో ఈరవత్రి అనిల్ కుమార్ అభ్యర్థిత్వం దాదావుగా ఖరారైందని తెలుస్తుంది. 34 ఏళ్లకే నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా ఎన్నికైన ఇరవత్రి అనిల్ కుమార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ విప్ గా సమర్థవంతంగా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం తనకు ఎమ్మెల్యేగా సీటు యువనప్పటికీ పార్టీ ఆదేశాల ప్రకారం వ్యవహరించారు. అన్ని వర్గాలతో మంచి సంబంధాలు, నిజామాబాద్ పరిధిలో 2 లక్షల నలభై వేల పద్మశాలీల ఓట్లు, కోరుట్ల యుద్ధభేరి ఎఫెక్ట్ తో కాంగ్రెస్ అధిష్టానం అనిల్ కుమార్ వైపు మొగ్గు చూపింది.


IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
0.S.N0.2309 OF 2023
Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ..Plaintiff
And
Sri Gainikadi Venkaiah, S/o G. Venkaiah, aged about 56 years, Occ; Contractor, Aadishakthi Construction, R/o Guru Raghvendra Colony, Chinna Mallareddy Village, Kamareddy Mandal& District-503111 ...Defendant
CLAIM: For recovery of Rs.2,33,604.21 Ps. (Rupees Two Lakh Thirty Three Thousand Six Hundred Four and Twenty One Paise only) with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to 19-03-2024 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- **(S.VIKRAMADITYA BABU)**
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500 036
Counsel for the Plaintiff


# మాతో గోక్కున్న వాడెవడూ బాగుపడలే

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ-బీఆర్ఎస్ కుట్రలు
- మేం గేట్లు తెరిస్తే కేసీఆర్ ఇంట్లో వాళ్లు తప్ప అంతా కాంగ్రెస్ జెండా కప్పుకుంటారు
- ఇందిరమ్మ రాజ్యాన్ని కాపాడుకునేందుకు సిద్ధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- మణుగూరు ప్రజా దీవెన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యంలో అభయహస్తం పథకాలు అమలు చేస్తుంటే పార్లమెంట్ ఎన్నికల్లో 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని, తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని గుర్తించినందునే బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నాయని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. మణుగూరు ప్రజా దీవెన సభలో ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం ప్రసంగించారు. లోక్సభ ఎన్నికలయ్యాక ఈ ప్రభుత్వం ఉండదని బీజేపీ నాయకుడు డాక్టర్ లక్ష్మణ్ రోజుకోసారి అంటున్నారని, ఆ పార్టీకి ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో ఎలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. అంటే బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై, కుట్ర చేసి ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆలోచన చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ను ఓడించేందుకు బీజేపీ,బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్రలు చేస్తున్నాయని, ఇందులో భాగంగానే బీజేపీ అభ్యర్థులను ప్రకటించిన 9 సీట్లలో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించలేదని, బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించిన నాలుగు సీట్లలో బీజేపీ అభ్యర్థులను ప్రకటించలేదని ఆయన ఆరోపించారు. పరస్పరం ప్రచారం చేసుకునేందుకే అలా చేస్తున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవితలకు ఖమ్మం, మహబూబాబాద్ టిక్కెట్లు ఎందుకు ప్రకటించలేదో తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్, హరీశ్రావు ఎమ్మెల్యేలుగా ఉన్న మెదక్ లోక్సభ స్థానానికి ఎందుకు అభ్యర్థిని ప్రకటించలేదని, అక్కడ అభ్యర్థి దొరకడం లేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ బిడ్డ కవిత గతంలో పోటీ చేసిన నిజామబాద్ నుంచి ఆమెను ఎందుకు అభ్యర్థిగా ప్రకటించడం లేదని, ఆమెకు టిక్కెట్ ఇవ్వరా, లేక అక్కడ ప్రజలు మరోసారి బండకేసి కొడతారని అనుమానమా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మొన్నటి వరకు మంత్రిగా ఉన్న తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు గతంలో సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారని, ఇప్పుడు ఆయనకు టిక్కెట్ ఇవ్వడం లేదా తెలియజేయాలన్నారు. కలిసి కనిపిస్తే తెలంగాణ ప్రజలు చెప్పుతో కొడతారనే భయంతో, చీకట్లో ఒప్పందం చేసుకొని అలాయ్ బలాయ్ చేసుకొని మోదీ, కేడీ కాంగ్రెస్ ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంతడ్డి విమర్శించారు.

**నైతికతతో కూడిన రాజకీయాలు చేయాలనుకుంటున్నాం**

బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్రలు చేస్తుండంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇందిరమ్మ రాజ్యాన్ని కాపాడుకునేందుకు మద్దతు ఇస్తామని తనతో చెబుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇన్నేళ్లు తాము బీఆర్ఎస్లో పార్టీలో ఉన్నా గతంలో ఒక్కరోజు ముఖ్యమంత్రిని కలవలేదని, ఆయన తమ మాట వినలేదని, ఆయన ఎట్ల ఉన్నడో తాము చూడలేదని వారు వాపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంత్రులు సచివాలయంలో ఉంటున్నారని, ముఖ్యమంత్రిని ఇంటి దగ్గర, సచివాయంలో పేదలు, కార్యకర్తలు, ఆడ బిడ్డలను కలుస్తున్నారని బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు చెబుతున్నారన్నారు. ముఖ్యమంత్రి అధికారులను కలుస్తూ సమీక్షలు చేస్తూ అభివృఎద్ధి చేస్తున్నందున, అయిదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడే బాధ్యత తమదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనను కలిసి చెబుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.
ఒక వేళ తాను గేట్లు తెరిస్తే కేసీఆర్, ఆయన కొడుకు, అల్లుడు తప్పితే బీఆర్ఎస్ నేతలంతా కాంగ్రెస్ జెండా కప్పుకొనిఇందిరమ్మ రాజ్యానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడతారని ముఖ్యమంత్రి అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు తమకు మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి తెలిపారు. తాము మర్యాదపూర్వకంగా, నైతికతతో కూడిన రాజకీయాలు చేయాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని మోదీ, కేడీ కలిసి కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. తమకు లోతు, ఎత్తులు తెలుసని, ఏం చేయాలో తెలుసని వ్యాఖ్యానించారు. తాము అల్లాటప్పాగా రాలేదని, నల్లమల్ల నుంచి తొక్కుకుంటూ వచ్చి ప్రగతి భవన్ బద్దలుకొట్టి కేసీఆర్ను బజారుకు ఈడ్చి ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. తమతో గోక్కోవద్దు.. గోక్కొన్నవాడెవడూ బాగుపడలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారను.

**బీఆర్ఎస్ బిల్లా రంగా సమితి**

ఇందిరమ్మ ఇల్లు వద్దు... అవి డబ్బా ఇల్లు అంటూ కేసీఆర్ భాష, యాసలతో మోసగించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. సూర్యుడి తూర్పున ఉదయించి... ప్రపంచానికి ఎలా వెలుగు ఇస్తాడో.. అలానే తెలంగాణకు ఖమ్మం జిల్లా భద్రాచలం, మణుగూరు తూర్పునే ఉంటుందని, అందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని భద్రాచలంలో శ్రీరామచంద్రస్వామి ఆశీర్వాదంతో ప్రారంభించామన్నారు. ఈ దేశంలో మాట తప్పని, మడమ తిప్పని నాయకురాలు సోనియా గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2004లో కరీంనగర్ సభలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి దానిని సోనియా గాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఖమ్మం జిల్లా గడ్డపైనే తెలంగాణ ఉద్యమం మొదలు**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాల్వంచలో ఒక ఉద్యోగం కోసం 1969 తెలంగాణ ఉద్యమం వురుడు పోసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఈ గడ్డ మీద నుంచి మొదలైన ఉద్యమం స్ఫూర్తితో 60 ఏళ్ల ఆకాంక్ష నెరవేరి తెలంగాణ ఏర్పడిందని, తాను ఈ రోజు తెలంగాణ ముఖ్యమంత్రిగా మాట్లాడడానికి ఖమ్మం జిల్లా ప్రారంభించిన పోరాటమే కారణమన్నారు. ఖమ్మం గడ్డ మీద గాలి, ఈ నేల నీరు నింపిన ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందన్నారు. సాధించిన తెలంగాణలో రాష్ట్రంలో కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రి అయి దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇళ్లు, గిరిజనులకు పోడు భూములకు పట్టాలు, గిరిజనులు, మైనారిటీలకు 12 శాతం చొప్పున రిజర్వేషన్లు, ఇంటికో ఉద్యోగం ఇస్తామంటూ రకరకాల హామీలు ఇచ్చి తెలంగాణ సమాజాన్ని మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.

## సీఎం రేవంత్ ప్రారంభించిన
# ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర వాటానే ఎక్కువ

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమ**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ లో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం వెచ్చించే సొమ్ము లో సింహ భాగం కేంద్ర సహకారం తో వచ్చే నిధులేనని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుదమ్ర అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కేంద్ర నిధులు, హెచ్ యు డి సి ఓ ద్వారా కేంద్ర సహకారంతో వచ్చే రుణం తోనే రాష్ట్రం లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. భారత దేశంలోని ప్రతి పేద కుటుంబా నికి సొంత ఇల్లు ఉండాలనే ఉద్దేశంతోనే 9 ఏండ్ల క్రితం ప్రధాని మోడీ ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం ప్రారంభించారు. 9 ఏండ్ల లో మోడీ దేశ వ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు కట్టించి పేదల కల నెరవేర్చారని, తెలంగాణ లో కూడా అందరికీ సొంత ఇండ్లు ఉండాలనే ఉద్దేశంతో మొదటి సంవత్సరమే 2,50000 ఇండ్లకు 5894 కోట్ల రూపాయలు కేటాయిస్తే అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్షంతో ఆ పథకం పూర్తి స్థాయిలో అమలు కాకుండా పోయిందన్నారు. కేంద్రంలో తిరిగి బిజెపి ప్రభుత్వమే వస్తుందన్న నమ్మకంతో మొన్నటి శాసనసభ ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వం పంచిన 70,000 ఇండ్లకు గాను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం లో చేర్చేందుకు లిస్ట్ పంపింది.



# కలవపూడి శివకు వైసీపీ గ్రీన్ సిగ్నల్

పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) వైసిపి లో చేరేదుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రజల్లో ఆదరణ ఉన్న కలవపూడి శివకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించినట్లు సమాచారం. అంతేగాక కలవపూడి శివ వైసిపి లోకి వెళ్తే వైసీపీ ఉండే టికెట్ ఆయనకే ఖరారు చేస్తారని తెలుస్తోంది. స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు దగ్గరైన కలవపూడి శివకు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వడంతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల్లో విశేష ఆదరణ చూడకున్న కలవపూడి శివకు గత ఎన్నికల్లో ఎంపీ సీట్ ఇచ్చి పరాజయం పాలైన తర్వాత కలవపూడి శివకు టికెట్ ప్రకటించలేదు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కరోనా కష్టకాలంలో కార్యకర్తలకు అండదండగా సేవలందించారు. అయితే త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ ఉండి నియోజకవర్గం నుండి సీటు ఆశించారు. అయితే అధిష్ఠానం రామరాజును అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. దీంతో తీవ్ర నిరాశాన్ని స్నూఎహలకు లోనైనా కలవపూడి శివ తన అనుచర వర్గంతో సమావేశమయ్యారు. టికెట్ కేటాయించే ముందు కనీసం అధిష్ఠానం తనతో చర్చలు జరపకుండా తనను అవమానపరిచిందని మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆయనకు కార్యకర్తలు పార్టీ శ్రేణులు రోజురోజుకు మద్దతు ప్రకటిస్తున్నారు. తమలో ఎంతోమందికి రాజకీయ ఓ నామాలు నేర్పారని, అనేక పదవుల్లో తమను కూర్చోబెట్టారని సమాజంలో తమకంటూ ఒక స్థానాన్ని గౌరవాన్ని కల్పించారని, ఆపదలో ఉన్న ఎంతోమందిని ఆదుకున్నారని తెలిస్తే పలుకుతారని పేర్కొన్నారు.

# 24 వేలకు టీచర్ పోస్టులు పెంచాలి

**● కమిషనర్ కార్యాలయం ముట్టడి ● టెట్ వేయాలని డిమాండ్ చేసిన ఆర్ కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: టేట్ వేయాలని టీచర్ పోస్టులు 24వేలకు పెంచాలని విద్యాశాఖ కమిషనర్ కార్యలయం ముట్టడించారు. డీఎస్సీ తో పాటు టెట్ నిర్వహించాలని మరియు 24వేలకు టీచర్ల పోస్టులు పెంచాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృాఎష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు హైదరాబాద్ విద్యాశాఖ కమిషనర్ కార్యలయం ముట్టడించి ఆందోళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ భారీ ఎత్తు ముట్టడి కార్యక్రమానికి రాష్ట్ర బి.సి యువజన సంఘం అధ్యక్షులు, నిరుద్యోగ జాక్ చైర్మన్ శ్రీ నీలం వెంకటేష్ అధ్యక్షతన వహించిన ఈ ధర్నాలో డీఎస్సీ తో పాటు టెట్ ర్వహించడం సాంప్రదాయం, గతంలో మన రాష్ట్రం ప్రతిసారి డీఎస్సీ తో పాటు టెట్ నిర్వహించారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, ఛత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్ లలో డీఎస్సీ తోపాటు టెట్ వేశారు. టెట్ పాస్ కాకుండా టీచర్ పోస్టు రాయడానికి అర్హత రాదు. టెట్ వేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు ఏమిటి అని ప్రశ్నించారు. నిరుద్యోగులను ఉద్దేశించి ఆర్ కృాఎష్ణయ్య ప్రసంగిస్తూ టెట్ డీఎస్సీ నోటిఫికేషన్ ఒకేసారి వేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు ఏమిటి అని ప్రశ్నించారు. టెట్ పాస్ కాకపోతే డీఎస్సీ కి అర్హత లేదు. టెట్ నిర్వహించి ఆరు నెలలు గడిచింది. గత టెట్ పరీక్షలో కేవలం 10 శాతం మంది మాత్రమే పాసయ్యారు. 90 శాతం మంది ఫెయిలయ్యారు. బిఈడి, డి ఈ డి పాసైన వారు 7 లక్షల మంది ఉన్నారు. కానీ వారిలో టెట్ పాస్ అయిన వారు కేవలం 3 లక్షల మంది మాత్రమే ఉన్నారు. టెట్ రాయటానికి 4 లక్షల మంది ఉన్నారు. గత నోటిఫికేషన్ తర్వాత రెండు బ్యాచ్ ల బిఈడి, డిఈడి పాసయ్యారు. అలాగే 90 శాతం మంది ఫెయిల్ అయినవారు ఉన్నారు. లేకలేక డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తున్నారు. గత నోటిఫికేషన్ లో తక్కువ పోస్టులు యున్న కారణంగా చాలామందికి టెట్ రాయలేదు. గత టెట్ లో సిలబస్ మారినందున టెట్ లో అర్హత సాధించలేదు. చాలామంది టీచర్స్ కు ప్రమోషన్ పొందడం లేదు ఇప్పుడు టెట్ రాసి పాస్ అయితే ప్రమోషన్ అర్హత పొందుతారు. టెట్ వేయడం వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. బీ ఈ డి, డి ఈ డి పాసైన నిరుద్యోగులు టెట్ వెయ్యనందుకు తీవ్ర ఆగ్రహం అసంతృాప్తితో ఉన్నారు. ఒక అవకాశం కోల్పోతామని నిరుద్యోగులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. డీఎస్సీ, టెట్ ఒకేసారి వేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది ఏమీలేదు. కావున వెంటనే టెట్ నోటిఫికేషన్ వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

స్కూల్ అసిస్టెంట్ పోస్టులు చాలా తక్కువగా యున్నది. బీ,ఈడీ చేసిన వాళ్ళు 4లక్షలకు పైగా యున్నారు. కాని పోస్టులు చాలా తక్కువ 2200 మాత్రమే స్కూల్ అసిస్టెంట్ పోస్టులు యున్నవి. 75శాతం ప్రమోషన్ల ద్వారా ఇవ్వరాదని దీనిని 25 శాతంకు తగ్గించాలని, మిగతా డైరెక్ట్ రికట్మెంట్ కోటా కింద భర్తీ చేయాలని కోరారు. ఎందుకంటే బి,ఈడి వారికి ఎస్ జి టి ఒస్తులకు అర్హత లేకుండా చేశారు. బీ,ఈడీ వారికి మిగిలినవి స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు తప్ప మిగతా పోస్టులకు అర్హత లేదు. బీ,ఈడీ చేసిన వారికి చాలా అన్యాయం జరుగుతుందన్నారు. 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించాం. ఇది సరికాదు. ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని డీఎస్సీ టీచర్ పోస్టులు 24వేలకు పెంచి భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. స్కూల్ అసిస్టెంట్ టీచర్ పోస్టుల భర్తీలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం లోపం భూయిష్టంగా ఉంది. డైరెక్ట్ రికట్మెంట్ కోటాను 30% నుండి 70% కు పెంచాలి. పక్క రాష్ట్రమైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లో 70 శాతం డైరెక్ట్ రికట్మెంట్ కోట ఉంది. గతంలో కూడా ఎక్కువగా ఉంది. ఇప్పుడే తగ్గించి ఉన్నారు. పైగా బీ,ఈడీ వారికి ఎస్ జి టి పోస్టులకు అర్హత లేదు. కేవలం స్కూల్ అసిస్టెంట్స్ పోస్టులు మాత్రమే అర్హత యుంది. నిరుద్యోగులకు అన్యాయం జరగకుండా ఈ కోటాను 70% కు వునరుద్దించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ప్రస్తుతం 11 వేల టీచర్ పోస్టుల భర్తీకే డీఎస్సీ ప్రకటించారు. కానీ 24వేలకు పైగా టీచరు పోస్టులు ఉన్నాయి. టీచర్ పోస్టులు సంఖ్య కూడా తక్కువగా వేశారు. సంఖ్య విషయంలో అధికారులు ఆధారపడకుండా నిరుద్యోగుల సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు జరపాలని కోరారు. ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని ఖాళీలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద యెత్తున నిరుద్యోగులతో పాటు నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, జాతీయ బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు జి. అనంతయ్య, బీసీ విద్యార్థిసేన అధ్యక్షులు వేముల రామకృాఎష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేతలు ఉదయ్ నేత, మట్ట జయంతి గౌడ్, కోతులారం కృాఎష్ణ, నిరుద్యోగ జేఏసీ నేతలు చందు, సందేశ్, శివ, హరిణి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను మరోసారి సీఎంను చేద్దాం



కాకినాడ.... : వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎం కుర్చీలో కూర్చొబెడదామంటూ ప్రజలకు ముద్రగడ పద్మనాభం బహిరంగ లేఖ రాశారు. జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు అన్న ఆయన... వైసీపీ అధినేత ఆహ్వానం మేరకు తాను ఆ పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. ఆయన లేఖలో ఇంకా ఏం రాశారంటే... ఈ మధ్య జరిగిన రాజకీయ పరిణామాలు మీ అందరికి తెలుసు అని అనుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి పిలువు మేరకు వై.యస్.ఆర్.సి.పిలోకి వెళ్ళాలని నిర్ణయం తీసుకున్నాను. మీ ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నారు. మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టడానికి కృాఎషి చేస్తాను. ఎటువంటి కోరికలు లేకుండా వారి విజయానికి పని చేయాలని నిర్ణయించాను.జగన్ ద్వారా పేదవారికి మరెన్నో సంక్షేమ పథకాలతోపాటు, అభివృాఎద్ధిని చేయించాలని ఆశతో ఉన్నాను. మీ బిడ్డను అయిన నేను ఎప్పుడూ తప్పు చేయలేదు. చేయను కూడా. 14న వై.యస్.ఆర్.సి.పిలోకి చేరనున్నారు. ఉదయం 8 గంటలకు కిర్లంపూడి నుంచి తాడేపల్లికి వెళ్లి అక్కడ జగన్ సమక్షంలో పార్టీలో చేరుతాను. ఈ ప్రయాణంలో మీరు కూడా పాలుపంచుకోవడానికి రావాలని ప్రార్థిస్తున్నాను. మీ కావలసిన ఆహారం, ఇతర అవసరాలు మీ వాహనంలోనే తెచ్చుకోవాలని కోరుతున్నాను అంటూ ముగించారు.

అమరావతి వెళ్లే రూట్ మ్యాప్‌ను కూడా లెటర్‌లో పొందుపరిచారు. కిర్లంపూడిలో బయల్దేరి ప్రత్తిపాడు, జగ్గంపేట, లాలా చెరువు, వేమగిరి, రావులపాలెం, తణుకు, తాడేపల్లిగూడెం, ఏలూరు మీదుగా విజయవాడ అక్కడి నుంచి తాడేపల్లి చేరుకుంటారు.

# ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వండి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కుర్మ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ను కోరిన తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ కురుమ. ఉమ్మడి మెదక్ జిల్లా లో గొల్ల కురుమ ల సామాజిక, రాజకీయ చైతన్యం కోసం డోల్ దెబ్బ బహిరంగ సభలు నిర్వహించి, గొర్రెల పెంపకం దారుల సంఘాలను స్థాపించుటకు తాను ఎనలేని కృాఎషి చేశానని, మండల్ కమిషన్ బీసీ రిజర్వేషన్ లకోసం ఢిల్లీ స్థాయిలో ఉద్యమం చేశాను. తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు కోసం 2001 నుండి పార్టీ బలోపేతం కోసం కృాఎషి చేస్తూ, తెలంగాణ భావజాల వ్యాప్తికోసం అహర్నిశలు శ్రమిస్తు, ఎన్నో లాఠీ దెబ్బలు,ఎన్నో కేసులు అనుబించిన సందర్భంగా, జిల్లాలో మంచి బిసి నేతగా గుర్తింపు ఉండడంతో కుర్మ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశంని తన నివాసంలో కలిసి మెదక్ ఎంపీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతూ వినతి పత్రం ఇచ్చి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఎగ్గే మల్లేశం గారు సానుకూలంగా స్పందించి బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ కు జిల్లా మాజీ మంత్రి హరీష్ రావు గార్ల కు మెదక్ సీటు కేటాయించాలని కోరుతానని కురుమ సంఘం సంపూర్ణ మద్దతు గా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. వారు సానుకూలంగా స్పందించి మద్దతు ఇచ్చినందుకు వారికి హృాఎదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు వుప్ప నాగేష్, గంగా నర్సరీ ఎం డి ఐ సి మోహన్,జి హెచ్ ఎం సి కురుమ సంఘం కార్యదర్శి బండ జుగిందర్, కామారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు భూమన్న, ధనసిరి ప్రకాష్, కిష్టన్న పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన అఖండ జ్యోతి యాత్ర



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహాశివరాత్రి వురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి 30వ అఖండ జ్యోతి యాత్ర ఘనంగా ముగిసింది. శుక్రవారం ఉదయం 10 గంటలకు బర్కత్ వుర చౌరస్తాలోని యాదగిరి భవన్ నుండి అఖండ జ్యోతి పాదయాత్ర బయలుదేరిన అఖండ జ్యోతి యాత్రకు భక్తుల నుండి అపూర్వ స్వాగతం లభించింది. అడుగడుగున నీరాజనాలు పడుతూ అఖండ జ్యోతిని దర్శనం చేసుకుంటున్నారు. శివరాత్రి సందర్భంగా చార్మినార్ చౌరస్తా, ముషీరాబాద్, గాంధీ హాస్పిటల్, చిలకలుగూడ చౌరస్తా, మెట్టుగూడ, తార్నాక, హబ్సిగూడ, సుప్రభాత హోటల్ చౌరస్తా వద్ద స్థానిక ప్రజల స్వాగతం స్వీకరించి రాత్రి 9 గంటల వరకు హై స్కూల్ వద్ద చేరుకొని విడిది చేశారు. శనివారం ఉదయం ఏడు గంటలకు ఉప్పల్లో బయలుదేరి ఆర్టీసీ వర్క్ షాప్ వద్ద 11 30 నిమిషాలకు వీరాంజనేయ స్వామి దేవాలయం, మేడిపల్లి, నారపల్లి చేరుకుంది. విశ్రాంతి అనంతరం మూడు 30 గంటలకు తిరిగి బయలుదేరి అన్నోజిగూడ ప్రాంతంలో రాత్రి 7 గంటల ఘట్కేసర్ చేరుకొని గ్రామస్తుల స్వాగతం స్వీకరించి ఎనిమిది గంటల ప్రాంతంలో ఘట్కేసర్ లోని ఎదులాబాద్ రోడ్డు మంకాలమ్మ గుడి వద్ద చేరుకొని విడిది చేశారు. ఆదివారం ఉదయం ఏడు గంటల ఘట్కేసర్ లో బయలుదేరి బీబీనగర్ రైల్వే క్రాసింగ్ పగిడిపల్లికి చేరుకుంటుంది శ్రీ రామాలయం వద్ద స్థానిక యువకుల భజన బృాఎందం వారి సాంస్కృాఎతి కార్యక్రమాలు భజన అనంతరం నల్గొండ క్రాస్ రోడ్డు వద్దకు భువనగిరి భక్త బృాఎందం వారి స్వాగతాన్ని స్వీకరిస్తారు. వురవీధుల్లో ఊరేగింపు సాగిన అనంతరం వివేరా హోటల్ వద్ద విడిది చేస్తుంది సోమవారం ఉదయం ఏడు గంటలకు భువనగిరిలో బయలుదేరి మధ్యాహ్నం 11:30 నిమిషములకు రాయగిరి బస్టాండ్ వద్ద చేరుకుని విశ్రాంతి అనంతరం రెండు గంటలకు తిరిగి బయలుదేరి స్టేషన్ వద్ద 15 నిమిషాలు బయోటిక్ ఇండస్ట్రీ వారి స్వాగతాన్ని స్వీకరించి సాయంత్రం 5:30 నిమిషాలకు యాదగిరిగుట్ట చేరుకొని అఖండ జ్యోతిని దేవాలయ అధికారులకు అప్పగించిన అనంతరం వైష్ణవ సమాఖ్య కార్యాలయం వద్ద వేదగోష కార్యక్రమం నిర్వహిస్తారని ఆలయ కమిటీ ప్రముఖులు తెలిపారు. కార్యక్రమంలో అఖండ జ్యోతి యాత్ర కమిటీ చైర్మన్ గా సద్ది వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఎంపల్లి బుచ్చిరెడ్డి, అధ్యక్షులుగా మక్కపాటి చంద్రశేఖర రావు, ఉపాధ్యక్షులుగా దుగ్యాల పవన్ కుమార్, గౌరవ సలహాదారులుగా దిడ్డి బాలాజీ, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ లు గా కాసుల సత్యనారాయణ గౌడ్, మారం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండు ముత్తయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా బీ రాకేష్ కుమార్, కోశాధికారిగా గణపతి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పడాల శ్రీకాంత్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# టీడీపీలో చేరుతున్నాం

**● ముహూర్తం చంద్రబాబు డిసైడ్ చేస్తారు ● గౌరవం లేని చోట ఉండలేం ● వైసిపి ఎంపీ మాగుంట ప్రకటన**



ఒంగోలు ... టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సమక్షంలో త్వరలో టిడిపిలో చేరనున్నట్టు ఒంగోలు ఎంపి మాగుంట ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఒంగోలులో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట రాఘవరెడ్డి లతో టిడిపి నేతలు భేటీ అయ్యారు. ఎంపీ మాగుంటను ఆయన నివాసంలో టిడిపి మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ముత్తుముల అశోక్ రెడ్డి, బిఎన్ విజయకుమార్, కందుల నారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంటు పరిధిలోని టిడిపి అసెంబ్లీ అభ్యర్థులు కలిశారు. ఇటీవల వైసిపికి ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి రాజీనామా చేశారు. తన కొడుకు మాగుంట రాఘవరెడ్డికి వైసిపి టికెట్ లేదని వైసిపి అధిష్ఠానం తేల్చి చెప్పడంతో మాగుంట కుటుంబం వైసిపి పార్టీని వీడింది. అనంతరం టిడిపిలో చేరే విషయంపై ఇప్పటికే టిడిపి అధినేత చంద్రబాబుతో మాట్లాడుకున్న మాగుంట త్వరలోనే ఆ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట రాఘవరెడ్డిలను ఆయన నివాసంలో టిడిపి మాజీ ఎమ్మెల్యేలు, ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని టిడిపి అభ్యర్థులు కలిశారు. ఒంగోలు టిడిపి పార్లమెంటు టికెట్ ఆశిస్తున్న మాగుంట రాఘవరెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి.. త్వరలో టిడిపి పార్టీలో తాను, తన కుమారుడు రాఘవరెడ్డి చేరుతున్నట్టు ప్రకటించారు. ఎప్పుడు, ఎక్కడ అనేది టిడిపి అధినేత చంద్రబాబు నిర్ణయిస్తారని మాగుంట తెలిపారు. తనకు రాజకీయంగా రిటైర్మెంట్ వయసు వచ్చిందని, తన కొడుకు మాగుంట రాఘవరెడ్డికి ఒంగోలు పార్లమెంటు టికెట్ కోసం చంద్రబాబును అభ్యర్థించానని అన్నారు. బిజెపి, టిడిపి, జనసేన కూటమితో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. పెద్దన్న మోడీ, చంద్రబాబు, సోదరుడు పవన్ కళ్యాణ్, యువనేత లోకేష్ ఆధ్వర్యంలో అందరం కలిసి పనిచేసి కూటమి విజయానికి కృాఎషి చేస్తామని మాగుంట తెలిపారు.

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి గత నెల ఫిబ్రవరి 28న వైసిపి పార్టీకి రాజీనామా చేశారు. పార్టీలో గౌరవం లేకపోవడం వల్ల పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ఒంగోలులో ప్రకటించారు. పార్టీకి రాజీనామా చేయడం బాధాకరంగా ఉందన్నారు. తనకు ఈగోలు, అహం లేవని ఉన్నది కేవలం ఆత్మగౌరవం మాత్రమేనని, దాన్ని కాపాడుకునేందుకు వైసిపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఎంపి మాగుంట తెలిపారు. ఎంపి పదవీకాలం ముగిసిపోయినందున ఆ పదవికి రాజీనామా చేయడం లాంఛనమే అన్నారు. ఏ పార్టీలో చేరతామన్నది తరువాత చెబుతామని అప్పట్లో తెలిపిన మాగుంట మార్చి 11న టిడిపిలో చేరుతున్నట్టు క్లారిటీ ఇచ్చారు.

ఒంగోలులో 1991 నుంచి 33 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నామని రాజీనామా చేసే ముందు ఫిబ్రవరి 28న ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి భావోద్వేగంతో మాట్లాడారు. తమ కుటుంబ సభ్యులు 8 సార్లు పార్లమెంటుకు, రెండుసార్లు అసెంబ్లీకి, ఒకసారి ఎమ్మెల్సీగా పోటీ చేశారన్నారు. మాగుంట అంటే ఒక బ్రాండ్ అని అభిమానులు చెబుతారన్నారు. మాకు ఈగో లేదు, అహం లేదు, ఆత్మగౌరవం మాత్రమే ఉందన్నారు. గౌరవం కోసమే రాజకీయాలు చేస్తున్నామని, ఆ గౌరవం నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నామన్నారు. తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని రానున్న ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ నుంచి పోటీ చేయించాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుత రాజకీయాలు చాలా బాధాకరంగా ఉన్నాయని, తన ఆత్మగౌరానికి సంబంధించిన విషయం కాబట్టి రాజీనామా చేయక తప్పడం లేదన్నారు. కొన్ని అనివార్య కారణాలతో వైసీపీని వీడుతున్నామని తెలిపిన మాగుంట ఈరోజు టిడిపి నేతలతో భేటీ అనంతరం తాను, తన కొడుకు రాఘవరెడ్డి టిడిపిలో చేరుతున్నట్టు ప్రకటించారు. తన కొడుకు మాగుంట రాఘవరెడ్డికి టిడిపి ఒంగోలు పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశామని ఎంపి మాగుంట తెలిపారు. మరోవైపు పార్టీలకు అతీతంగా అందరితో కలిసిమెలిసి పనిచేసుకునే మంచి వ్యక్తి మాగుంట శ్రీనివాసులురెడ్డి టిడిపిలో చేరుతున్నందున ఆనందంగా ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు.

# నెలవంక దర్శనం

**శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్‌మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని, పెద్ద ఎత్తున పేదలకు జకాత్, ఫిత్రా పేరుతో దానధర్మాలు చేస్తారని గుర్తు చేశారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయన్నారు. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుందని గుర్తుచేశారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు.


# రెండవ విడత దళిత బంధు

# నిధుల మాటేమిటి?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రెండవ విడత దళిత బంధు లబ్ధిదారులకు నిధులు వెంటనే వారి ఖాతాల్లో జమ చేసి న్యాయం చేయాలని హైదరాబాదులోని అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్క్ దగ్గర రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రెండవ విడత దళిత బంధు లబ్ధిదారులందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్ రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య గారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కావస్తున్న రెండో విడత దళిత బంధు పథకం ద్వారా గౌరవ జిల్లా కలెక్టర్లచే ఎన్నికైన లబ్ధిదారులకు ఇంతవరకు వారి అకౌంట్లో ఉన్న నిధులను లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేయలేదని నిరసిస్తూ ఈరోజు గన్ పార్క్ దగ్గర నిరసన మరియు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 12 వ తేదీన జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో జిల్లా కలెక్టర్ల అకౌంట్ లో ఉన్నటువంటి డబ్బులను రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి వారికి న్యాయం చేయాలని మొదటి విడతగా మూడు 3 లక్షల రూపాయలను తక్షణమే జమ చేయాలని, మిగతా వాటికి నిధులను మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రేపటి క్యాబినెట్లో స్పష్టమైన ప్రకటన చేసి అలాగే దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఏ సంక్షేమ పథకానికైనా చట్టరూపం తీసుకువచ్చేలా నూతన ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. రేపటి క్యాబినెట్ మీటింగ్లో దళిత బంధుపై స్పష్టత ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ....లేనియెడల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే పార్లమెంటు ఎన్నికలే ఎజెండాగా దళిత బంధు లబ్ధిదారులందరూ కార్యాచరణను సిద్ధం చేసుకోవాల్సి వస్తుందని వారు తెలిపారు.. ప్రతి పార్లమెంటు నియోజకవర్గం వర్గానికి 100 మంది దళిత బంధు లబ్ధిదారులు నామినేషన్ వేస్తామని తెలిపారు.దయచేసి ఏదో ఒక రాజకీయ పార్టీకి లబ్ధిదారులను ఆపాదించకుండా అనాదికాలం నుండి వెనుకబాటుకు గురైన జాతిని పెద్ద మనసుతో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి లబ్ధిదారులు ప్రతి నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో నిలబడతామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు కోఆర్డినేటర్ మడికొండ రమేష్,కావేరి చిన్ని కృాఎష్ణ,రాష్ట్ర నాయకులు బోనగిరి శ్రీనివాస్, బాలనర్సు,ఎలకంటి దేవయ్య దర్శనాల సంజీవ, ఏకు కార్తీక్,కోట ప్రమోద్,రాంబాబు, బియ్యం శ్రీను, జన్నారపు శ్రీనివాస్, ఆరెందుల కుమార్, తోగరు అశోక్, చంటి భద్రయ్య, జనగాం రవీందర్,కనకం రంజిత్, దేపాక శ్రీరామ్,గంగర్ల వెంకటేశ్వర్లు, పూసల నరసింహారావు సాంబశివరావు,రూపేష్, మధు, మాఊరి వెంకన్న, కావేరి సూరయ్య, వివిధ జిల్లాల దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దర్శనాలపై టీటీడీ కీలక నిర్ణయం

**● నిబంధనలు పాటించనివారిపై తీవ్ర విమర్శలు ● టీటీడీ మాజీ బోర్డు సభ్యులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు ● వారితో పాటు ఇతరులకూ దర్శనాలు కల్పిస్తున్నారని ఆందోళనలు ● ఇకపై ఇలాంటి దర్శనాలు ఉండవన్న ట్రస్టు బోర్డు**



తిరుమల: తిరుమల శ్రీవారిని నిత్యం వేల మంది దర్శించుకుంటారు. సెలవులు, ప్రత్యేక పర్వదినాల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో సాధారణ భక్తులు దర్శనం కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. సులభంగా దర్శనం అయ్యేందుకు టీటీడీ ఇప్పటికే అనేక చర్యలు చేపట్టింది. సంస్కరణలు తీసుకొచ్చింది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది.

టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుల తీరుపై కొంతకాలంగా విమర్శలు వ్యక్తమవుతున్నారు. వారు నిబంధనలు పాటించడంలేదనే ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని స్వయంగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కూడా బయటపెట్టారు. ఇకపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు మాజీ సభ్యులకు దర్శనం విషయంలో వెసులుబాటు ఉంది. వారు తల్లిదండ్రులు, భార్య, పిల్లలతో కలిసి శ్రీవారి దర్శనం చేసుకునే అవకాశం కల్పించారు. ఏడాదిలో పరిమితంగా కొన్నిసార్లు దర్శనభాగ్యం వారికి కల్పించారు. అయితే ఈ అవకాశాన్ని కొంతమంది టీటీడీ మాజీ బోర్డు సభ్యులు దుర్వినియోగం చేస్తున్నారని విమర్శలు వ్యక్తమయ్యాయి. నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు కుటుంబ సభ్యులను కాకుండా ఇతరులను దర్శనానికి తీసుకొస్తున్నారని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్వయంగా వెల్లడించారు. ఇలా రావడంపై అభ్యంతరం తెలిపారు. ఇకపై ఇలాంటి పనులు చేయవద్దని వారికి సూచించారు. కుటుంబ సభ్యులను కాకుండా ఇతరులను టీటీడీ దర్శనానికి తీసుకొస్తే వారిని అనుమతించబోమని తేల్చి చెప్పారు. సుదూరప్రాంతాల నుంచి వచ్చే పేషెంట్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు 479 మంది నర్సు ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. దీనిపై పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల అవుతుందన్నారు. టీటీడీ పరిధిలోని పాఠశాల, కళాశాలల్లో ఎలాంటి సిఫార్సు లేకుండా హాస్టల్ వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన నూతన భవనాల నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలిపించాలని ఆదేశించారు. యాత్రికుల వసతి దృాఎష్ట్యా వసతి సముదాయాల్లో లిఫ్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.




# కనిపించిన నెలవంక

## నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

**ఇస్లాంలో రంజాన్ నెలకు అత్యంత ప్రాధాన్యత, మహత్యముంది. ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. ఇస్లామిక్ కేలండర్‌లో రంజాన్ అనేది 9వ నెల. ఈ నెలలోనే ముస్లింలు ఉపవాసాలు ఎందుకుంటారు, ఆ ప్రత్యేకత ఏంటనే వివరాలుద ఇప్పుడు పరిశీలిద్దాం. త్రికరణ శుద్ధితో, స్వచ్ఛమైన మనస్సుతో 30 రోజులు ఉపవాసాలు కచ్చితంగా ఆచరిస్తారు. రంజాన్ మొదటి ఉపవాసం సౌదీ అరేబియాలో మొదటి ఉపవాసం తర్వాత ఒక రోజు ప్రారంభమవుతుంది. చంద్రుని దర్శనం అయిన మరుసటి రోజు నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతుంది. అంటే మార్చి 11 సాయంత్రం నుంచి తరావీహ్ నిర్వహించబడుతుంది. మార్చి 12 న మొదటి రోజాను ఆచరిస్తారు. ఈ మాసంలో ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాసాన్ని విరమించడానికి, ఉపవాసం ప్రారంభించే ముందు సెహ్రీ, ఇఫ్తార్ నిర్వహిస్తారు. ముస్లింలు ఈ నెల అంతా ఉపవాసం ఉంటారు. ఇందులో సూర్యోదయానికి ముందు సెహ్రీని, సాయంత్రం ఇఫ్తార్ తింటారు. సెహ్రీ సమయంలో పొరపాటున కూడా ఈ పదార్థాలు తినవద్దని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం.**

సౌదీ అరేబియాలో ఈరోజు అంటే మార్చి 10న రంజాన్ చంద్రుడు కనిపించాడు. కనుక ఇక్కడ మొదటి రోజాను మార్చి 11న ఆచరిస్తారు. భారతదేశం, పాకిస్తాన్లలో, సౌదీ అరేబియా చంద్రుని తర్వాత ఒక రోజు రంజాన్ చంద్రుడు కనిపిస్తాడు.. అందుకే ఈ దేశాలలో సౌదీ అరేబియా తర్వాత ఒక రోజు రంజాన్ ఉపవాసం ప్రారంభమవుతుంది. అంటే భారతదేశంలో మొదటి రోజా మార్చి 12 మంగళవారం నాడు జరుపుకుంటారు. రేపు రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ముస్లింల పవిత్ర మాసం రంజాన్ రేపటి నుంచి ప్రారంభం కానుంది. సాధారణంగా రంజాన్ చంద్రుడు సౌదీ అరేబియాలో మొదటగా కనిపిస్తాడు. ఒక రోజు తర్వాత భారతదేశంలోని కొన్ని ప్రాంతాలతో పాటు కొన్ని పాశ్చాత్య దేశాలలో ఒక రోజు తర్వాత కనిపిస్తుంది. భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్ సహా ఇతర దేశాలలో చంద్రుడు ఒకే రోజున కనిపిస్తాడు. అయితే భారత దేశంలో రంజాన్ చంద్రుడు ఈ రోజు సాయంత్రం కనిపిస్తాడని.. దీంతో మార్చి 12 నుంచి రంజాన్ మొదటి ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. సాధారణంగా సౌదీ అరేబియాలో చంద్రుడు కనిపించిన ఒక రోజు తర్వాత భారత్‌లో చంద్రుడు కనిపిస్తాడు. అందువల్ల, భారతదేశం, పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్‌లలో తరచుగా రంజాన్ మొదటి ఉపవాసం సౌదీ అరేబియాలో మొదటి ఉపవాసం తర్వాత ఒక రోజు ప్రారంభమవుతుంది.



### దేశంలో వివిధ నగరాల్లో సహర్ నుంచి ఇఫ్తార్ సమయాలు

హైదరాబాద్: సహర్ ఉ. 05:16 బీ ఇఫ్తార్: సా 06:26
ముంబై: సహర్ ఉ 05:38 ఇఫ్తార్: సా 06:48
ఢిల్లీ: సహర్ ఉ. 05:18 బీ ఇఫ్తార్: సా 06:27
పూణె: సహర్ ఉ 05:34 బీ ఇఫ్తార్: సా 06:44
చెన్నై: సహర్ ఉ 05:08 బీ ఇఫ్తార్: సా 06:20
బెంగళూరు: సహర్ ఉ 05:19 బీ ఇఫ్తార్: సా 06:31

### నెల పాటు ఉపవాస దీక్ష

ముస్లింల పవిత్ర గ్రంధమైన ఖురాన్ అవతరించింది రంజాన్ నెలలోనే. సమస్త మానవాళికి మార్గనిర్దేశంగా ఖురాన్ గ్రంధాన్ని అందించినందుకు కృతజ్ఞతతో ముస్లింలు నెలరోజులు విధిగా ఉపవాసాలు ఆచరిస్తారు. ఉదయం సూర్యోదయానికి ముందు నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకూ ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. ఈ సమయంలో పచ్చి మంచి నీళ్లు కూడా తాగకుండా నిష్టగా ఉంటారు. ఆశలకు, కోర్కెలకు కళ్లెం వేస్తారు. ఆత్మను పరిశుభ్రం చేసుకుంటారు. మంచి పనులు, దానాలతో పుణ్యం సంపాదించుకునేందుకు పోటీ పడతారని చెప్పవచ్చు. రంజాన్ నెలలో ఓ వైపు ఉపవాసాలు, మరోవైపు ఖురాన్ పఠనంతో మనస్సు, శరీరం,



ఆత్మ అన్నీ పరిశుద్ధమౌతాయి. అల్లాహ్‌కు మరింత చేరువయ్యేందుకు రంజాన్ అత్యుత్తమ మార్గమని నమ్ముతారు.

### ఉపవాసాలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి

ఇస్లాంలో ఉపవాసాలు రెండవ శకంలో ప్రారంభమైనట్టు తెలుస్తోంది. దీని గురించి ఖురాన్‌లోని రెండవ సూరా అల్ బఖ్రాలో ప్రస్తావన ఉంది. మీ కంటే ముందు తరంపై ఉపవాసాలు ఎలా విధిగా అమలు చేయబడినవో అదే విధంగా మీపై విధిగావించబడిందని సూరహ్ అల్ బఖ్రాలో ఉంది. మొహమ్మద్ ప్రవక్త మక్కా నుంచి మదీనాకు హిజ్రత్ చేసిన ఏడాది తరువాత ముస్లింలపై ఈ ఉపవాసాలు విధిగావించబడ్డాయి. సూర్యోదయానికి ముందు సహరీతో ప్రారంభించి సూర్యాస్తమయం వేళ ఇఫ్తార్‌తో ముగించేది ఉపవాసం. నిత్యం ఆచరించే ఐదు పూట్ల నమాజుతో పాటు రాత్రి వేళ తరావీ నమాజ్ ప్రత్యేకంగా ఉంటుంది. ఈ నమాజ్ ద్వారా 30 రోజులు ఖురాన్ పఠనం ఉంటుంది. ఇస్లామిక్ కేలండర్ ప్రకారం నెలకు 29 లేదా 30 రోజులుంటాయి. ఇస్లామిక్ కేలండర్ చంద్రమానం ప్రకారం ఉంటుంది. షాబాన్ నెల 29వ రోజు చంద్రదర్శనమైతే 30వ రేజు నుంచి రంజాన్ ప్రారంభమౌతుంది. చంద్ర దర్శనం కాకుంటే షాబాన్ 30 రోజులు పూర్తయ్యాక రంజాన్ ఉపవాసాలు ప్రారంభిస్తారు. అదే విధంగా రంజాన్ నెల 29వ రోజు చంద్రదర్శనంతో ఉపవాసాల దీక్ష ముగించి 30వ రోజు ఈదుల్ ఫిత్ర్ పండుగ జరుపుకుంటారు. చంద్రదర్శనం కాకుంటే 30 రోజుల రంజాన్ ఉపవాసాలు పూర్తి చేసి మరుసటి రోజు ఈదుల్ ఫిత్ర్ పండుగ చేసుకుంటారు.

### నమాజ్ చేసే సమయం

రంజాన్ ఉపవాసం చేస్తూనే రోజులో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ రోజులో ఐదు సార్లు నమాజ్ చేస్తారు. రాత్రి 8.30 గంటల నుంచి రాత్రి 10గంటల మధ్య సమయంలో అంటే సహర్ నుంచి ఇఫ్తార్ సమయం వరకూ రోజులో ఐదు సార్లు నమాజు చేస్తారు. తరావీహ్ నమాజులో రెండు సార్లు ఖురాన్ చదువుతారు. ఈ నెల రోజుల్లో సఫిల్ చదివితే ఫరజ్ చదివినంత పుణ్యమని ఇస్లాం గ్రంధాల్లో ఉంది. రంజాన్ మాసం ముగిసిన తరువాత, ముస్లింలు ఈద్–ఉల్–ఫితర్ జరుపుకుంటారు.

### రంజాన్‌లో ఇవి తాగొద్దు తినొద్దు



**తృణధాన్యాల అల్పాహారం :** సెహ్రీ సమయంలో మీరు తృణధాన్యాల అల్పాహారం తినకుండా ఉండాలి. శరీరానికి కావాల్సిన దానికంటే చాలా ఎక్కువ షుగర్ ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తంలో చక్కెర వేగంగా పెరుగుతుంది. ఇది మంచిది కాదు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**వేయించిన ఆహారం :** చికెన్ ఫ్రై, సమోసా, పకోడాలు లేదా చిప్స్ మీకు రుచికరంగా అనిపించవచ్చు, కానీ అవి ఉపవాస సమయంలో మీకు సమస్యగా మారవచ్చు. దీని వల్ల కడుపు ఉబ్బరం, అజీర్తి, ఎసిడిటీ వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితిలో సెహ్రీ సమయంలో వీటిని కూడా తినడం మానుకోండి.

**చక్కెర పానీయాలు :** సెహ్రీ సమయంలో మీరు శీతల పానీయాలు, సోడా వంటి ప్రమాదకరమైన పానీయాలను తీసుకోకూడదు. అవి అధిక చక్కెరను కలిగి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. అంతేకాకుండా, వీటిని తాగడం ద్వారా రోజంతా ఆకలి, ఇతర కోరికలను ఎదుర్కోవలసి ఉంటుంది.

**అధిక కొవ్వు కలిగిన ఆహారం :** సెహ్రీ సమయంలో పిజ్జా, బర్గర్, చీజ్ మొదలైన కొవ్వు పదార్థాలు కూడా తినకూడదు. ఇది అజీర్ణానికి కారణమవుతుంది. జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది కాబట్టి, మీరు రోజంతా అసౌకర్యంగా ఉండవచ్చు. ఉపవాస సమయంలో భగవంతుడిని ఆరాధించడంలో కూడా ఇది ఆటంకంగా మారుతుంది.


**స్పైసీ ఫుడ్ :** మీరు స్పైసీ ఫుడ్‌ను ఎంతగా ఇష్టపడినా, సెహ్రీ సమయంలో అలాంటి ఆహారాన్ని తినడం వల్ల మీ కడుపు, ఛాతీలో మంట వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల లైట్ ఫుడ్‌ను తీసుకోవడం మంచిది.

**కాఫీలను తీసుకోవద్దు.. :** సెహ్రీ సమయంలో మీరు కెఫీన్ ఉన్న వస్తువులను కూడా తీసుకోకూడదు. ఇది శరీరంలో నిర్జలీకరణానికి కారణమవుతుంది. మీరు రోజంతా దాహంతో బాధపడవచ్చు. మీరు టీ లేదా కాఫీని ఎక్కువగా తీసుకుంటే అవి మీ శరీరం నుంచి నీటిని పీల్చుకుంటాయి.



### సౌదీ అరేబియాలో రంజాన్ ప్రారంభమవుతుంది

సౌదీ అరేబియాలో ఈరోజు అంటే మార్చి 10న రంజాన్ చంద్రుడు కనిపించాడు. కనుక ఇక్కడ మొదటి రోజాను మార్చి 11న ఆచరిస్తారు. భారతదేశం, పాకిస్తాన్లలో, సౌదీ అరేబియా చంద్రుని తర్వాత ఒక రోజు రంజాన్ చంద్రుడు కనిపిస్తాడు.. అందుకే ఈ దేశాలలో సౌదీ అరేబియా తర్వాత ఒక రోజు రంజాన్ ఉపవాసం ప్రారంభమవుతుంది. అంటే భారతదేశంలో మొదటి రోజా మార్చి 12 మంగళవారం నాడు జరుపుకుంటారు. దీంతో నేడు రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి.



### రంజాన్ ఎందుకు ప్రత్యేకం?

ఇస్లాం మతంలో రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఈ నెల మొత్తం, ముస్లిం మతస్థులు రోజా అంటే ఉపవాసం ఉంటారు . ఎక్కువ సమయం అల్లాను ఆరాధించడంలో గడుపుతారు. ముస్లింలు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ నెల చివరిలో ఈద్–ఉల్–ఫితర్ జరుపుకుంటారు, దీనిని ఈద్ అని కూడా పిలుస్తారు. ముస్లిం విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసం చాలా పవిత్రంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఈ నెలలో ప్రవక్త మహమ్మద్ సాహిబ్ 610వ సంవత్సరంలో లైలతుల్–ఖద్ర్ సందర్భంగా ఇస్లాం పవిత్ర గ్రంథం ఖురాన్ షరీఫ్‌ను అందుకున్నారు.

### రంజాన్ నెలలో చేసే దానం

రంజాన్ ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల. ఈ మాసం 720 గంటలు అంటే నాలుగు వారాలు, రెండు రోజులు ఉంటుంది. ఈ సమయంలో ముస్లింలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉంటారు. దీనిని దయ, ఆశీర్వాదాల నెల అని పిలుస్తారు. ఈ నెలలో ఎక్కువ సమయం ఆరాధనకు వెచ్చిస్తారు. ఈ నెలలో ఎక్కువగా దానం చేయడం వలన పుణ్యం అని నమ్మకం. ఏదేమైనప్పటికీ ఉపవాసం, తేదీ ప్రతి సంవత్సరం మారుతూ ఉంటుంది. ఎందుకంటే ఇస్లామిక్ క్యాలెండర్ చంద్రుని వీక్షణపై ఆధారపడి ఉంటుంది. కనుక రంజాన్ ప్రారంభం, ముగింపు నెల వంక వీక్షణపై ఆధారపడి ఉంటుంది.




# టెస్ట్ క్రికెట్ ఆటగాడికి గొప్ప సంతృప్తినిస్తుంది

**టెస్ట్ క్రికెట్‌పై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసిన రాహుల్ ద్రావిడ్**

టెస్ట్ ఫార్మాట్ క్రికెట్కు ఆదరణ పెంచడంపై బీసీసీఐ దృష్టిసారించిన వేళ టీమిండియా ప్రధాన కోచ్ రాహుల్ ద్రావిడ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. టెస్ట్ క్రికెట్ ఒక్కోసారి కష్టంగా అనిపిస్తుంది కానీ ఆటగాడికి గొప్ప సంతృప్తినిస్తుందని అన్నాడు. ఇంగ్లండ్పై ఇండియా 4-1 తేడాతో టెస్ట్ సిరీస్ను గెలిచిన అనంతరం డ్రెస్సింగ్ రూమ్లో యువ క్రికెటర్లకు పలు సూచనలు ఇచ్చే సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశాడు. ఇలాంటి సిరీస్లు గెలివాలి. కానీ చాలా సంక్లిష్టమైనది. టెస్ట్ క్రికెట్ ఆడడం కొన్నిసార్లు కష్టం అనిపిస్తుంది.

నైపుణ్యాలపరంగా, శారీరకంగా, మానసికంగా కష్టంతో కూడుకున్నది. మీరంతా చూస్తూనే ఉన్నారు. కానీ సిరీస్ ముగింపులో గొప్ప సంతృప్తి కలుగుతుంది. తొలి మ్యాచ్ ఓడిపోయి ఆ తర్వాత 4 మ్యాచ్లను గెలిచిన ఇలాంటి సిరీస్ను ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఇది అసాధారణమైన విజయంగా నేను భావిస్తున్నాను అని ద్రావిడ్ అన్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా బీసీసీఐ షేర్ చేసింది. ఇతరుల గెలువులలో కూడా సాయపడాల్సి ఉంటుందని యువ క్రికెటర్లకు రాహుల్ ద్రావిడ్ సూచించాడు.

జాతీయ జట్టుకు ఆడుతున్నప్పుడు ఒకరినొకరు విజయవంతం చేయాల్సిన అవసరం ఉంటుందన్నాడు. బ్యాట్స్మెన్ లేదా బౌలర్ అయినా ఇతరుల విజయంతో వ్యక్తిగత విజయాలు ముడిపడి ఉంటాయని తెలుసుకోవాలని సూచించాడు. ఒకరి విజయానికి మరొకరు సహకరిస్తూ ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని రాహుల్ ద్రావిడ్ అన్నాడు.



# ఒలింపిక్స్ నుంచి బజ్‌రంగ్ ఔట్

## స్టార్ రెజ్లర్లకు బిగ్ షాక్..

టోక్యో ఒలింపిక్స్ పతక విజేతలు బజ్రంగ్ పునియా, రవి దహియాలకు బిగ్ షాక్ తగిలింది. సెలక్షన్ ట్రయల్స్లో అనూహ్యంగా ఓటమిపాలై పారిస్ ఒలింపిక్స్ అర్హత రేసు నుంచి ఈ స్టార్ రెజ్లర్లు నిష్క్రమించారు. ఆసియా, ప్రపంచ ఒలింపిక్ క్వాలిఫయర్స్లో పోటీపడే అవకాశం కోసం సెలక్షన్ ట్రయల్స్ను ఆదివారం నిర్వహించారు. రౌండ్ రాబిన్ పద్ధతిలో సాగిన ఈ పోటీలో 65 కిలోల విభాగంలో బజ్రంగ్, 57 కేజీలో విభాగంలో రవి దహియా పరాజయాన్ని చవిచూశారు. భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్భూషణ్ సింగ్కు వ్యతిరేకంగా రెజ్లర్ల చేసిన నిరసనలో బజ్రంగ్ పునియా కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. అయితే ఐవోఏ అడ్హక్ ప్యానెల్ నిర్వహించిన ఈ ట్రయిల్స్ కోసం బజ్రంగ్ రష్యాలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడు. కానీ సెమీఫైనల్లో రోహిత్ కుమార్ చేతిలో 1-9తో చిత్తుగా ఓడిపోయాడు. అంతకుముందు తొలి రౌండ్లో రవీందర్పై స్వల్ప తేడాతో విజయం సాధించి బయటపడ్డాడు. ఓటమి అనంతరం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) నుంచి అర్ధంతరంగా వెళ్లిపోయాడు. డోపింగ్ టెస్టు కోసం నాడా అధికారులకు శాంపిల్స్ కూడా ఇవ్వలేదు. అంతకుముందు సస్పెండ్ అయిన డబ్ల్యూఎఫ్ఐకు ట్రయిల్స్ నిర్వహించే అధికారం లేదని బజ్రంగ్ ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. న్యాయస్థానంలో సానుకూల ఫలితాన్ని రాబట్టుకుని కూడా బజ్రంగ్ ఓటమిపాలవ్వడం గమనార్హం. మరోవైపు రవి దహియా ప్రారంభ రౌండ్లోనే అమన్ షెహ్రావత్ చేతిలో ఓటమిపాలయ్యాడు. ఆ తర్వాత బౌట్లో కూడా ఉదిత్ చేతిలో పరాజయాన్ని చవిచూశాడు. దీంతో రేసు నుంచి దహియా నిష్క్రమించాడు.కాగా, ఈ ట్రయల్స్ విజేతలకు వచ్చేనెలలో బిషెక్లో జరిగే ఆసియా క్వాలిఫయర్స్, ఇస్తాంబుల్ వేదికగా మేలో జరిగే వరల్డ్ ఒలింపిక్స్ క్వాలిఫయర్స్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఆసియా క్వాలిఫయర్స్కు ఎంపికైన భారత జట్టు: అమన్ షెహ్రావత్ (57 కేజీ), సుజీత్ కల్కల్ (65 కేజీ), జైదీప్ (75 కేజీ), దీపక్ పునియా (86 కేజీ), దీపక్ నెహ్రా (97 కేజీ), సుమిత్ మాలిక్ (125 కేజీ).

## ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్

# సాత్విక్-చిరాగ్‌దే

భారత స్టార్ షట్లర్లు సాత్విక్ సాయి రాజు, చిరాగ్ శెట్టి మరోసారి సంచలన ప్రదర్శన చేశారు. మరి కొన్ని నెలల్లో ఒలింపిక్స్ జరిగే పారిస్ గడ్డపై తమ రాకెట్లతో దూసుకెళ్లారు. ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో మెన్స్ డబుల్స్ విభాగంలో విజేతగా నిలిచారు. ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ నెగ్గడం ఈ జోడీకి ఇది రెండోసారి కావడం విశేషం. ఆదివారం చైనీస్ తైపీ జంట లీ జి హుయ్- యాంగ్ పొ సువాన్తో జరిగిన ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోడీ 21-11, 21-17తో వరుస గేమ్స్లో గెలిచి ఈ ఘనత సాధించారు. తుదిపోరును మన బ్యాడ్మింటన్ స్టార్లు కేవలం 37 నిమిషాల్లోనే పూర్తిచేశారు. తొలి గేమ్లో 15 నిమిషాల్లోనే ప్రత్యర్థిని చిత్తుగా ఓడించారు. తొలుత 4-4తో స్కోరుగా సమంగా ఉండటంతో హోరాహోరీ పోరుగా సాగుతుందనుకుంటే వన్సైడ్గా మారింది.

సాత్విక్-చిరాగ్ అద్భుత ఆటతో ప్రత్యర్థిని బెంబేలెత్తించారు. రెండో గేమ్లో చైనీస్ తైపీ జంట అంత ఈజీగా ఓటమిని అంగీకరించలేదు. ప్రపంచ నంబర్ వన్ అయిన మన జోడీపై పైచేయి సాధించడానికి తీవ్రంగా ప్రయత్నించారు.

కానీ సాత్విక్, చిరాగ్ స్మాష్లు, క్రాస్ కోర్టు షాట్లతో రెండో సారి ఫ్రెంచ్ ఓపెన్ను కైవసం చేసుకున్నారు. సాత్విక్-చిరాగ్ జోడీ 2022లోనూ ఫ్రెంచ్ ఓపెన్ను గెలిచిన సంగతి తెలిసిందే. 2019లో రన్నరప్గా నిలిచారు. ఓవరాల్గా సాత్విక్-చిరాగ్ జోడీకి ఇది రెండో సూపర్ 750 టైటిల్. అలాగే సూపర్ 300 లేదా ఆపై స్థాయి హోదా ఉన్న ఏడో వరల్డ్ టూర్ టైటిల్. ఇక ఈ ఫ్రెంచ్ ఓపెన్లో పురుషుల సింగిల్స్ ఫైనల్లో చైనా షట్లర్ షి యుకీ విజేతగా నిలిచాడు. థాయ్లాండ్ స్టార్ కున్లావుట్పై 22-20, 21-19 తేడాతో గెలిచాడు. మహిళల సింగిల్స్లో దక్షిణ కొరియా షట్లర్ అన్ సె యంగ్ ఛాంపియన్గా నిలిచింది.



# పంత్‌కు గ్రీన్ సిగ్నల్



టీమిండియా వికెట్ కీపర్, ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషభ్ పంత్ రీఎంట్రీకి ముహూర్తం ఫిక్స్ అయింది. పంత్ తన పూర్తి ఫిట్నెస్ నిరూపించుకున్నాడు. ఐపీఎల్లో పంత్ ఆడేందుకు జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మార్చి 23న పంజాబ్ కింగ్స్తో జరగనున్న మ్యాచ్లో పంత్ పునరాగమనం చేయనున్నాడు. 2022 డిసెంబర్ నుంచి క్రికెట్కు పంత్ దూరమైన సంగతి తెలిసిందే. రోడ్డు ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. కొన్ని నెలలు నడవడానికే కష్టపడిన పంత్ నెమ్మదిగా అడుగులు వేశాడు. క్రమంగా పరుగులు పెట్టాడు. కఠోరంగా శ్రమించి మునపటిలా పూర్తి ఫిట్నెస్ అందుకున్నాడు. అయితే కెప్టెన్సీ, వికెట్ కీపింగ్ బాధ్యతలు పంత్కు అప్పగించడంపై తుది నిర్ణయాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం తీసుకోనుంది. ఇప్పుడే కోలుకున్న పంత్పై పనిభారం మోపకూడదని భావిస్తే గ్లవ్స్ బాధ్యతలను అతనికి అప్పగించరు. కానీ కెప్టెన్గా పంత్ను కొనసాగించే అవకాశం ఉంది. ఢిల్లీ సారథి బాధ్యతలు పంత్యే నిర్వహిస్తాడని గతంలో ఢిల్లీ మెంటార్ సౌరవ్ గంగూలీ పేర్కొన్న విషయం తెలిసిందే. గత సీజన్లో పంత్ గైర్హాజరీలో ఢిల్లీ క్యాపిటల్స్ను డేవిడ్ వార్నర్ నడిపించాడు. ఐపీఎల్ 2023లో ఢిల్లీ పేలవ ప్రదర్శన చేసింది. పాయింట్ల పట్టికలో అట్టడుగన నుంచి రెండో స్థానంలో నిలిచింది. 14 మ్యాచ్లో ఢిల్లీ అయిదు మ్యాచ్లు మాత్రమే సాధించింది. మరి పంత్ రీఎంట్రీతో ఢిల్లీ పరిస్థితి మారుతుందేమో చూడాలి. కప్ ముద్దాడాలనే కల 2024 సీజన్లో అయినా నెరవేరుతుందేమో చూడాలి.



# రోహిత్ ముంబైని విడిచి చెన్నైకి ఆడాలి

మరో 11 రోజుల్లో ఐపీఎల్ 17వ సీజన్ మొదలుకానుంది. మార్చి 22న ప్రారంభ మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. అయితే సీజన్ ప్రారంభంకాక ముందే ఈ సారీ ఐపీఎల్ హీట్ మొదలైంది. గత సీజన్తో పోలిస్తే ఈ సారి ముగ్గురు కెప్టెన్లు కేవలం ప్లేయర్లుగా జట్టులో కొనసాగనున్నారు. గత సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ను నడిపించిన ఎయిడెన్ మార్క్రమ్ ఈ సారి కేవలం ఆటగాడిగా బరిలోకి దిగుతున్నాడు. మార్క్రమ్కు బదులుగా ఎస్ఆర్హెచ్ జట్టు బాధ్యతలను ప్యాట్ కమిన్స్ అందుకున్నాడు. అలాగే డేవిడ్ వార్నర్ స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్కు రిషభ్ పంత్ కెప్టెన్సీ నిర్వహించనున్నాడు. పంత్ గైర్హాజరీలో వార్నర్ జట్టుకు నాయకత్వం వహించిన విషయం తెలిసిందే. ఇక ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు విషయం క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్గా మారిన సంగతి తెలిసిందే. అయిదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యకు జట్టు పగ్గాలు ముంబై ఫ్రాంచైజీ అందించింది. అయితే ఐపీఎల్ 2025 సీజన్ ముందు మెగా వేలం జరగనుంది. ఈ నేపథ్యంలో ముగ్గురు నుంచి నలుగురు ఆటగాళ్లను మాత్రమే ఫ్రాంచైజీలు అంటిపెట్టుకునే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ముంబై ఇండియన్స్ జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్య, సూర్యకుమార్ యాదవ్ను జట్టులో కొనసాగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. 36 ఏళ్ల రోహిత్ను ముంబై వదిలేసే ఛాన్స్ ఉంది. అయితే ఐపీఎల్-2025 సీజన్ ముందు ముంబై ఇండియన్స్ను రోహిత్ శర్మ విడిచి, చెన్నై సూపర్ కింగ్స్కు వెళ్లాలని టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు పేర్కొన్నాడు. ధోనీ తర్వాత సీఎస్కే కెప్టెన్సీ బాధ్యతలు రోహిత్ అందుకోవాలని రాయుడు సూచించాడు. "మరో అయిదు నుంచి ఆరేళ్ల పాటు రోహిత్ శర్మ ఐపీఎల్ ఆడగలడు. రోహిత్ కెప్టెన్గా ఉండాలని భావిస్తే ప్రపంచమంతా అతనికి స్వాగతం పలుకుతుంది. సారథిగా ఉండాలనుకుంటే రోహిత్ సులభంగా కెప్టెన్ అవుతాడు. అయితే 2025లో సీఎస్కేకు రోహిత్ ఆడాలని కోరుకుంటున్నా. ధోనీ వీడ్కోలు పలికిన తర్వాత రోహిత్ జట్టును నడిపించవచ్చు" అని రాయుడు పేర్కొన్నాడు.

## నాలుగు తప్పిదాలే వల్లే

# ఇంగ్లండ్ పతనం

భారత్తో జరిగిన టెస్ట్ సిరీస్లో ఇంగ్లండ్ దారుణంగా విఫలమైంది. బజ్బాల్ అంటూ దూకుడుగా ఆడి మూల్యం చెల్లించుకుంది. హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్ట్లో సంచలన విజయాన్ని అందుకున్న ఆ జట్టు.. ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్లో దారుణంగా విఫలమైంది. ముఖ్యంగా బ్యాటింగ్ వైఫల్యం ఆ జట్టు పతనాన్ని శాసించింది. రెండున్నర నెలల పాటు సాగిన ఈ సుదీర్ఘ పర్యటనలో ఇంగ్లండ్ నాలుగు తప్పిదాలను చేసింది. ఈ తప్పిదాలు చేయకుండా ఉంటే చారిత్రాత్మక విజయాన్ని అందుకునేది. 1.బుమ్రా సెన్సేషనల్ బౌలింగ్: స్పిన్కు అనుకూలించే పిచ్లపై టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా నిప్పులు చెరగడం ఇంగ్లండ్ పతనాన్ని శాసించింది. రివర్స్ స్వింగ్తో ఇంగ్లండ్ బ్యాటర్లను ఓ ఆట ఆడుకున్న అతను.. జో రూట్కు చుక్కలు చూపించాడు. బుమ్రా రివర్స్ స్వింగ్ను ఎదుర్కొనే వ్యూహాలను ఇంగ్లండ్ రచించలేకపోయింది. బజ్బాల్ పేరిట దూకుడుగా ఆడే ప్రయత్నంలో పేలవ షాట్లతో వికెట్లు సమర్పించుకుంది. బుమ్రా బౌలింగ్ను తెలివిగా ఎదుర్కొని ఉంటే ఫలితం మరోలా ఉండేది. 2. కీలక క్యాచ్ నేలపాలు చేయడం: రాజ్కోట్ టెస్ట్లో రోహిత్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్ను జోరూట్ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో చెలరేగిన రోహిత్(131) సెంచరీతో భారత ఇన్నింగ్స్ను చక్కదిద్దాడు. 33 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న జట్టును జడేజాతో కలిసి ఆదుకున్నాడు. రోహిత్ ఇచ్చిన క్యాచ్ పట్టి ఉంటే భారత్ మరింత ఒత్తిడికి గురయ్యేది. అప్పుడు ఇంగ్లండ్ విజయానికి అవకాశం ఉండేది. 3. జోరూట్ నిర్లక్ష్యపు షాట్స్: ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్ నిర్లక్ష్యపు బ్యాటింగ్ కూడా ఆ జట్టు పతనాన్ని శాసించింది. బజ్బాల్ అప్రోచ్తో తన సహజ శైలికి భిన్నంగా దూకుడుగా ఆడే ప్రయత్నంలో అతను పలుమార్లు ఔటయ్యాడు.



## కోహ్లి రాణించడం

# ఆర్‌సిబికి కీలకం



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో విరాట్ కోహ్లి అడుగుపెట్టి సరిగ్గా ఇవాళతో 16 ఏళ్లు పూర్తయ్యాయి. అన్ని సీజన్లు ఒకే ఫ్రాంచైజీ ఆడిన ఏకైక ఆటగాడు కోహ్లి మాత్రమే. 237 మ్యాచ్లో 7263 పరుగులు చేశాడు. 130 స్ట్రైక్రేటుతో పరుగుల వరద పారించాడు. అయితే వ్యక్తిగత కారణాలతో గత రెండు నెలలుగా కోహ్లి ఆటకు దూరమయ్యాడు. ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభ మ్యాచ్తో తిరిగి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. చెపాక్ వేదికగా మార్చి 22న చెన్నై సూపర్ కింగ్స్తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. అయితే చెపాక్ స్టేడియంలో ఇప్పటివరకు కోహ్లి ప్రదర్శన ఆకట్టుకనేలా లేదని టీమిండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు. చెన్నైలో సిక్సర్లు సాధించడం గ్లెన్ మాక్స్వెల్కు కూడా కష్టమేనని అన్నాడు. టెన్నిస్ బాల్లా బౌన్స్ అయ్యే ఈ పిచ్ బ్యాటింగ్ చేయడం అంత సులువు కాదు. ముఖ్యంగా ఓపెనర్లుకు క్లిష్టంగా ఉంటుంది. అంతేగాక రవీంద్ర జడేజా స్టంప్ టు స్టంప్ బౌలింగ్ చేస్తాడు. బంతిని టర్న్ చేస్తుంటాడు. ఇది బ్యాటర్లకు కష్టంగా ఉంటుంది" "20 ఓవర్లు పాటు బ్యాటింగ్ చేయాలనే ఆలోచనతో కోహ్లి బ్యాటింగ్కు వస్తే అతడు మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడగలడు. ఎందుకంటే చెపాక్లో రెండు వందల స్కోరు ఎక్కువగా సాధ్యం కాదు. 2016 సీజన్ తరహాలో కోహ్లి రాణించడం చాలా కీలకం. ఎందుకంటే కోహ్లి పరుగులు సాధిస్తేనే ఆర్సీబీ ముందుకు వెళ్తుంది. విరాట్ కోహ్లి, మాక్స్వెల్, గ్రీన్, రజత్ పటిదార్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. అయితే ప్రతిఒక్కరూ 2016 సీజన్లో చెలరేగినట్లుగా కోహ్లి ఆడాలని కోరుకుంటాడు" అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు.

## వాంఖడే స్టేడియానికి

# 50 ఏళ్లు..

**సచిన్ ఎమోషనల్ ట్వీట్**



దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని వాంఖడే స్టేడియాన్ని నిర్మించి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఆసక్తికర ట్వీట్ చేశాడు. నాకు పదేళ్లు ఉన్నప్పుడు మొదటిసారి వాంఖడే స్టేడియాన్ని చూశా. కానీ, ఐదేళ్ల తర్వాత ఇదే స్టేడియంలో ముంబై తరఫున అరంగేట్రం చేస్తానని అనుకోలేదు. 15 ఏళ్లప్పుడు ఇదే స్టేడియంలో మొదటిసారి గుజరాత్పై ఆడా. 2011లో నా దేశం కోసం వరల్డ్ కప్ను గెలవడం నా కెరీర్లో మరిచిపోలేని క్షణాలు. ఇదే మైదానంలో నాకెంతో ఇష్టమైన ఆటకు వీడ్కోలు పలికా.. అందుకే, వాంఖడే నాకు మరో ఇల్లు లాంటిది అని సచిన్ తన ట్వీట్లో పేర్కొన్నాడు.



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ సమర్పణలో మార్చి 8నప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అద్భుతంగా అలరించి, విమర్శకుల ప్రశంసలని అందులోని ఘన విజయాన్ని సాధించింది. గామి ప్రస్తుతం అద్భుతమైన కలెక్షన్స్ తో అన్ని చోట్లా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతున్న నేపథ్యంలో నిర్మాత కార్తీక్ శబరీష్ విలేకరుల సమావేశంలో పాల్గొని చిత్ర విశేషాలని పంచుకున్నారు. మా లాంటి కొత్త వారికి సినిమా చేసిన తర్వాత అది విడుదల చేయడమే పెద్ద విజయం. లాంటింది 'గామి'కి అన్ని చోట్లా నుంచి అద్భుతమైన ప్రశంసలు దక్కడం చాలా బలాన్ని ఇచ్చింది.

## గామి మంచి చిత్రాలు చేయగలమనే నమ్మకాన్ని ఇచ్చింది

సినిమా విజయం సాధించడంతో ప్రశంసలు దక్కడం మరిన్ని మంచి చిత్రాలు చేయగలమనే నమ్మకాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. నేను తమాడ మీడియంలో షో ప్రొడ్యుసర్గా షార్ట్ ఫిలిమ్స్ కి పని చేసేవాడిని. అక్కడ చాలా మంది ఎన్ఆర్ఐ లు తమ పేరు చూసుకోవాలనే ఇష్టంతో షార్ట్ ఫిల్మ్ ని నిర్మించే వారు. ఇలాంటి వారందరిని ఒక్క చోటికి చేర్చి ఒక సినిమా తీస్తే బావుటుందనే ఆలోచన వచ్చింది. మను అలా చేసిన చిత్రమే మను. గామి చిత్రానికి క రా డ అ దే స్ఫూర్తి. అంత కువుందు దర్శకుడు విద్యాధర్ తో షార్ట్ ఫిలిమ్స్ చేశా. తనతో మంచి అనుబంధం వుండేది. కలసి 'గామి' సినిమా చేయాలని నిర్ణయించుకోవడంతో ఈ జర్నీ మొదలైయింది.

## షరతులు వర్తిసాయి లిరికల్ సాంగ్



చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి. కుమారస్వామి (అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్త జల్లు నిర్మించారు. షరతులు వర్తిస్తాయి సినిమా ఈ నెల 15న థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇవాళ ఈ సినిమా నుంచి 'తురుమై వచ్చేయ్..' లిరికల్ సాంగ్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ - షరతులు వర్తిస్తాయి సినిమా పోస్టర్స్, సాంగ్స్ చూపించారు. కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. కరీంనగర్ నేపథ్యంగా సినిమా చేయడం సంతోషకరం. తెలంగాణ నేపథ్యంగా మరిన్ని సినిమాలు రావాలని ఆశిస్తున్నా. ఈ సినిమాలోని తురమై వచ్చేయ్ పాట రిలీజ్ చేశాను. ఈ పాట వినగానే నచ్చేలా ఉంది. షరతులు వర్తిస్తాయి సినిమా హిట్ కావాలని కోరుకుంటున్నా. మూవీ టీమ్ కు ఆల్ ది బెస్ట్. అన్నారు. హీరో చైతన్య రావ్ మాట్లాడుతూ - మా షరతులు వర్తిస్తాయి సినిమా నుంచి తురుమై వచ్చేయ్ లిరికల్ సాంగ్ ను కేటీఆర్ గారి చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఈ పాటకు సినిమాలో మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. సమస్యను ఎదిరించే క్రమంలో హీరో ఎలాంటి తెగువ చూపించాడు అనేది ఈ పాటలో ఇన్స్పైరింగ్ గా తెరకెక్కించారు. అన్నారు.

## జయం ఫస్ట్లుక్ లాంచ్



స్రవంతి సినిమా పతాకంపై కంటూరు రవికుమార్ చౌదరి నిర్మాతగా, జి. కిరణ్కుమార్ దర్శకత్వంలో సత్య మేరుగు'దీపిక జంటగా రూపొందిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ జయం. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ పోస్టర్లాంచ్ ఈవెంట్ను నిర్వహించింది. ఫిల్మ్ ఛాంబర్లో జరిగిన ఈ కార్యక్రమానికి నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, పీవుల్స్ మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీధర్, నిర్మాత త ు ఎ ు ్మ ల ఎ ల్లి రామసత్యనారాయణలు ముఖ్య అతిథిలుగా హాజరై ఫస్టుక్ పోస్టర్ను ఆవిష్కరించారు.

చిత్ర నిర్మాత రవికుమార్ చౌదరి మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులకు థ్యాంక్స్. దర్శకుడు ఈ కథ చెప్పినప్పుడు ఆ జయం లాగే ఈ జయం కూడా అంతే సక్సెస్ అవుతుంది అనిపించింది. మంచి విజన్ ఉన్న దర్శకుడు కిరణ్కుమార్. నేను ఇప్పటికే 4 సినిమాలను నిర్మించాను. వాటి ద్వారా 10 మంది హీరోలను పరిచయం చేశాను. ఈ సినిమా అందరికీ పేరు తెచ్చిపెడుతుందనే నమ్మకం ఉంది అన్నారు.

## ఐకాన్స్టార్కు వైజాగ్లో గ్రాండ్ వెల్కమ్

పుష్ప చిత్రం ప్రపంచ వ్యాప్తంగా సాధించిన బ్లాక్బస్టర్ విజయంతో పాటు ఆ చిత్రంలో ఐకాన్స్టార్ నట విశ్వరూపంకు ఫిదా అవ్వని వారు లేరు. ఈ చిత్రంతో ఆయనకు లభించిన పావులారిటీతో ప్రపంచంలో ఏ మూలాన వెళ్లిన అల్లు అర్జున్ ఫ్యాన్స్ తారసపడ తారు అనడంలో అతిశయోక్తి లేదు. అందుకే ఐకాన్స్టార్ ఎక్కడికి వెళ్లిన ఆయనకు అభిమానుల చేత గ్రాండ్ వెలకమ్ లభిస్తుంది. తాజాగా ఆయన నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ షూటింగ్ ఏకధాటిగా జరుగుతుంది. బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ అసోసియేట్తో మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తుంది. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. కాగా ఈ చిత్రం తాజా షెడ్యూల్ ఈ రోజు నుంచి వైజాగ్లో ప్రారంభమైంది. అత్యంత కీలకంగా భావించే ఈ షెడ్యూల్లో కోసం వైజాగ్ వెళ్లిన ఐకాన్స్టార్కు అల్లుఅర్జున్కు అక్కడి అభిమానులు, గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఎయిర్ పోర్టు నుంచి అభిమానులు బైక్ ర్యాలిగా బయలుదేరి తమ అభిమాన హీరో కనివినీ ఎరుగని వెల్కమ్ చెప్పారు. దారి పొడవున పూలవర్షం కురిపించారు. అభిమానులు ఆప్యాయతను చూసి ఐకాన్స్టార్ ఫిదా అయిపోయారు.



## జరిగిన చరిత్రను తెరపైకి తీసుకు రావాలనే ప్రయత్నం చేశాను

బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మించిన చిత్రం రజాకార్. మార్చి 15న ఈ చిత్రాన్ని దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంతో పాటు మరాఠీ, హిందీ భాషల్లోనూ సినిమాను విడుదల చేయనున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన విశేషాలను దర్శకుడు యాటా సత్యనారాయణ మీడియాతో పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే.. చరిత్ర ఆధారంగా ఈ చిత్రాన్ని తీశాను. మన జీవిత చరిత్రను ఉన్నది ఉన్నట్టుగా తీశాం. అలాంటి సినిమాకు, అలాంటి చరిత్రకు రేటింగ్ ఇవ్వడం కరెక్ట్ కాదనిపించింది. అందుకే రేటింగ్స్ ఇవ్వొద్దు అన్నాను. సినిమా నచ్చలేదని, దర్శకుడు బాగా చేయలేదని విమర్శించే హక్కు అందరికీ ఉంటుంది. చిన్నతనం నుంచీ నాకు సినిమాలంటే పిచ్చి. పైగా మన చరిత్రను చెప్పాలని కోరిక ఉండేది. నాకు ఈ నిర్మాతతో పదేళ్ల నుంచి పరిచయం ఉంది. కానీ ఆయనకు సినిమాల్లోకి రావాలనే కోరిక లేదు. కానీ కొన్నేళ్లకు ఓ మంచి సినిమా తీయాలని, చరిత్రలో నిలిచిపోవాలనే సినిమా తీయాలని అన్నారు. రజాకార్ సినిమా చేద్దామని అన్నాను. ఆయన కూడా ఓకే అన్నారు. బడ్జెట్ సెట్ అవ్వదేమో అనుకున్నా. కానీ ఆయనే పట్టుబట్టి తీద్దామని అన్నారు. అలా రజాకార్ మొదలైంది. మా నిర్మాత ఓ రాజకీయ నాయకుడు కాబట్టి కొందరు కాంట్ర వర్సీ చేస్తున్నా రేమో. కానీ నేను ఓ క్రియేటర్గా అలా ఆలోచించడం లేదు. చరిత్రను చూపిం చాను. మన చరిత్ర చెప్పాలనుకున్నాను.. తెరపైకి తీసుకొచ్చాను. రేపు సినిమా చూశాక అది కాంట్రవర్సీ కాదని అందరికీ అర్థం అవుతుంది.



## ఎఫ్ ఎన్ సి సి లో శంకర్ జైకిషన్ మ్యూజికల్ నైట్



ఇటీవలే హైదరాబాద్ ఫిలిం నగర్ లోని ఎఫ్ ఎన్ సి సి క్లబ్ లో ఆల్ ఇండియన్ బ్రిడ్జి 12వ టోర్నమెంట్ సందర్భంగా శంకర్ జైకిషన్ మధుర గీతాలను తలుచుకుంటూ ఒక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎఫ్ ఎన్ సి సి ప్రెసిడెంట్ జి. ఆదిశేషగిరి రావు గారు, వైస్ ప్రెసిడెంట్ తుమ్మల రంగారావు, సెక్రటరీ ముళ్ళపూడి మోహన్ , జాయింట్ సెక్రెటరీ వి. వి. ఎస్. ఎస్. పెద్దిరాజు, ట్రెజరర్ బి.రాజశేఖర్ రెడ్డి, మెంబర్స్ కాజా సూర్యనారాయణగారు, బాలరాజు, ఏడిద సతీష్ (రాజా) గారు, వర్రపసాద రావు గారు, సామా ఇంద్రపాల్ రెడ్డి గారు, ఫార్మర్ ప్రెసిడెంట్ డాక్టర్ కే. ఎల్. నారాయణ గారు, డైరెక్టర్ బి. గోపాల్, కల్చరల్ కమిటీ చైర్మన్ తమ్మిరెడ్డి భరద్వాజ్ గారు, శంకర్ జైకిషన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ఆర్గనైజర్ లక్ష్మి గారు, లక్ష్మి నారాయణ గారు, గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా శంకర్ జైకిషన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ఆర్గనైజర్ లక్ష్మి గారు మాట్లాడుతూ : ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్ వారికి ఇంత అందమైన వేదిక ఇచ్చి ఈ కార్యక్రమం జరగడానికి సాయం చేసినందుకు ధన్యవాదాలు. శంకర్ జైకిషన్ అభిమాన సంగం 2014 లో స్థాపించడం జరిగింది. కారణం నేటి సినిమా పాటలలో మెలోడీ పాటలు తగ్గిపోయాయి.

## మన్మథుడు అన్షు



అన్షు అంబానీ.. మన్మథుడు సినిమాలో మహేశ్వరి పాత్రలో నటించి ఒక్కసారిగా మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. సరిగ్గా 20 ఏళ్ల క్రితం రిలీజైన ఈ సినిమా ద్వారా సిల్వర్ స్క్రీన్ కు హీరోయిన్ గా పరిచయమైంది. తొలి సినిమాలోనే స్టార్ హీరో నాగార్జునతో నటించే ఛాన్స్ కొట్టేసింది. తన బ్యూటీనెస్, యాక్టింగ్, లుక్స్ తో తెలుగు సినీ ప్రేక్షకులను కట్టి పడేసింది. లంగాఓణీలో ఈ అమ్మడి అందాన్ని ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేరు. ఆ తర్వాత ప్రభాస్ తో రాఘవేంద్ర మూవీ చేసింది. కానీ ఆ సినిమా అంతగా మెప్పించలేకపోయింది. అయితే టాలీవుడ్ లో అన్షు చేసింది రెండే రెండు సినిమాలు.. కానీ క్రేజ్ మాత్రం ఓ రేంజ్ లో కొట్టేసింది. చివరగా అన్షు నటించిన సినిమా జై. ఈ కోలీవుడ్ మూవీ తర్వాత అన్షు.. ఒక్క సినిమా కూడా చేయలేదు. మూవీల కోసం లండన్ నుంచి ఇండియా వచ్చిన అన్షు.. మళ్లీ అక్కడికే వెళ్లిపోయి మ్యారేజ్ చేసుకుని సెటిల్ అయిపోయింది. వచ్చే ఏడాది కూడా రెండు కెరీర్ పీక్స్ లో ఉన్న సమయంలో లండన్ కు చెందిన సచిన్ సగ్గర్ ను పెళ్లి చేసుకుంది. అయితే ఆమె ఓ ఫ్యాషన్ డిజైనర్ కావడంతో మ్యారేజ్ అయిన తర్వాత లండన్లో గార్మెంట్స్ బిజినెస్ స్టార్ట్ చేసింది. ఇక సినిమాలకు దూరమైనా.. సోషల్ మీడియా మాత్రం యాక్టివ్గా ఉంటోంది. సింగిల్ తోపాటు ఫ్యామిలీ పిక్స్ షేర్ చేస్తుంటోంది. ఇటీవల మన్మధుడు వీడియోను రీక్రియేట్ చేసి షేర్ చేసింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు 20 ఏళ్ల తర్వాత కూడా అన్షు అంతే అందంగా ఉం దంటూ రీషేర్ చేశారు. వైట్ కలర్ ఫ్లోరల్ శారీ, స్లీవ్ లెస్ బ్లౌజ్లో దిగిన పిక్స్ ను తాజాగా షేర్ చేసింది అన్షు. డీసెంట్ శారీలో అందాలు ఆరబోసింది. నడుము వొంపులతో మైమరచి పోయేలా చేస్తోంది. అందానికి ఇమేజ్గా కనిపిస్తోంది.

## ఫ్యామిలీ స్టార్ సెకండ్ సింగిల్ లిరికల్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న క్రేజీ ఫిల్మ్ ఫ్యామిలీ స్టార్. ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. హోల్ సమ్ ఎంటర్ టైనర్ గా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు.



ఈ సినిమా ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇవాళ ఈ సినిమా సెకండ్ సింగిల్ అనౌన్స్ మెంట్ చేశారు. ఫ్యామిలీ స్టార్ సెకండ్ సింగిల్ 'కళ్యాణి వచ్చా వచ్చా..' లిరికల్ సాంగ్ ను రేపు విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ పాట వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ పై చిత్రీకరించిన బ్యూటిఫుల్ డ్యూయెట్ గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన టైటిల్ గ్లింప్స్, పోస్టర్స్, నందనందనా లిరికల్ సాంగ్ కు ఆడియెన్స్ నుంచి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్గా తెరకెక్కిన ఫ్యామిలీ స్టార్ సినిమా థియేటర్స్ లో ఎంజాయ్ చేసేందుకు అన్ని వర్గాల ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు.

## ఆర్పీ పట్నాయక్ సంపూర్ణ భగవద్గీత తాత్పర్యంను అద్భుతంగా రికార్డ్ చేశారు

నేటి తరంతో పాటు అందరికీ అర్థమయ్యేలా సంపూర్ణ భగవద్గీత తాత్పర్యం చాలా అద్భుతంగా రికార్డ్ చేసిన ఆర్పీ పట్నాయక్ గారి ధన్యవాదాలు. ఇది చాలా గొప్ప కార్యం. శాశ్వతంగా నిలబడిపోతుంది' అన్నారు హీరో విశ్వక్ సేన్.



ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ రికార్డ్ చేసిన సంపూర్ణ భగవద్గీత తాత్పర్యంలోని విశ్వరూప దర్శనం అధ్యాయం లాంచ్ చేశారు విశ్వక్ సేన్. హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఈ వేడుకలో భాగం కావడం గౌరవంగా వుంది. ఇలాంటి వేదికలో పాల్గోవాలంటే రాసి పెట్టి వుండాలి. భగవద్గీత విశ్వరూప దర్శనం అధ్యాయం లాంచ్ చేయడం నా అదృష్టం. కేవలం పాడ్ కాస్ట్ లా వినొచ్చేమో అనుకున్నాను, కానీ విజువల్ కూడా చాలా కేర్ తీసుకొని అద్భుతంగా చేశారు. నేటి యువతతో పాటు అందరికీ అర్థమయ్యేలా సంపూర్ణ భగవద్గీత తాత్పర్యంను చాలా చక్కగా రికార్డ్ చేసిన ఆర్పీ పట్నాయక్ గారి ధన్యవాదాలు. ఇది చాలా గొప్ప కార్యం. ఇది శాశ్వతంగా నిలబడిపోతుంది' అన్నారు.

## ఫ్రెష్ ఫీల్ లంబసింగి ట్రైలర్

వేసవిలో సిమ్లా, ఊటీ, కశ్మీర్ వంటి హిల్ స్టేషన్స్కు టూర్ వేయాలని చాలా మంది అనుకుంటారు! ఎందుకంటే అక్కడ చల్లగా ఉంటుంది కాబట్టి! ఆంధ్రాలోనూ అటువంటి హిల్ స్టేషన్ ఒకటి ఉంది. ఆంధ్రా కశ్మీర్గా పాపులర్ అయ్యింది. అదే లంబసింగి. ఇప్పుడు ఆ ఊరి లో జరిగిన ఒక ప్రేమ కథ




సినిమాగా రూపొందుతోంది.లంబసింగి చిత్రంతో ప్రముఖ దర్శకుడు కళ్యాణ్ కృష్ణ కురసాల చిత్ర నిర్మాణంలోకి అడుగుపెట్టారు. నవీన్ గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఆయన సమర్పకులు. భరత్ రాజ్ ను కథానాయకుడిగా పరిచయం చేస్తూ బిగ్ బాస్ ఫేమ్ దివి కథానాయికగా కాన్సెప్ట్ ఫిల్మ్స్ పతాకంపై ఆనంద్.టి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ఎ ప్యూర్ లవ్ స్టోరీ... అనేది ఉపశీర్షిక. ఈ సందర్భంగా ప్రముఖ దర్శకులు హరీష్ శంకర్ మాట్లాడుతూ... కళ్యాణ్ కృష్ణ సినిమా చేస్తున్నాడు అంటే నా సొంత సినిమాల అనిపించింది. ట్రైలర్ బాగుంది, అందమైన లొకేషన్స్ లో సినిమాను చిత్రీకరించిన విధానం బాగుంది. దర్శకుడు నవీన్ గాంధీ ఒక అందమైన ప్రేమకథను లంబసింగి సినిమా ద్వారా చెప్పబోతున్నారు. దివి కి అలాగే భరత్ రాజ్ కు ఈ మూవీ మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరుకుంటున్నాను. మార్చి 15న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న లంబసింగి సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్న అన్నారు.

## గంగా ప్రొడక్షన్1 శివం భజే

యువ నటుడు అశ్విన్ బాబు హీరోగా మహే శ్వర్ రెడ్డి మూలి నిర్మాణంలో తెరకెక్కుతున్న చిత్ర టైటిల్ ప్రకటించారు. గంగా ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నంబర్1గా అప్సర్ దర్శకత్వంలో తెరకె క్కుతున్న ఈ చిత్రానికి 'శివం భజే' అని టైటిల్ పెట్టడం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్శించింది. బాలీవుడ్ నటుడు అర్బాజ్ ఖాన్ ముఖ్య పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో దిగంగనా సూర్యవంశీ కథానాయికగా నటిస్తుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "అశ్విన్ హీరోగా ఒక వైవిధ్యమైన కథతో మా సంస్థ గంగా ఎంటర్టైన్మెంట్స్ మొదటి నిర్మాణంగా 'శివం భజే' తెరకెక్కుతుంది. కొత్త కథ, కథనాలతో రూపొందుతున్న న్యూ ఏజ్ సినిమా ఇది. కామెడీ, డ్రామా, యాక్షన్ థ్రిల్స్ తో ఆద్యంతం ఉత్కంఠ భరితంగా ఉంటుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, PLOT NO. 31, AARAJALA BAVI, INDUSTRIAL AREA, HYDERABAD ROAD, NALGONDA - 508 001, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, PLOT NO. 31, AARAJALA BAVI, INDUSTRIAL AREA, HYDERABAD ROAD, NALGONDA - 508 001, A.P., EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/27320.